




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com




విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.



visit us @ http://epaper.suryaa.com
సోమవారం | 22 జనవరి 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 88
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం శుద్ధ ద్వాదశి రా.8.48, మృగశిర తె.5.51 వ్యర్థం ఉ.11.09 నుండి 12.47 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు, దుర్ముహూర్తం మ.12.32 నుంచి 1.16 వరకు తిరిగి మ.2.45 నుంచి 3.29 వరకు


2 లో

## నేడే అయోధ్యలో బాల రాముని
# ప్రాణ ప్రతిష్ఠ

● నిష్ఠతో పాల్గొననున్న ప్రధాని మోడీ ● ఇప్పటికే రామాలయకాలం నాటి ఆలయాల సందర్శన ● రామ సేతు నిర్మాణం పరిశీలించిన ప్రధాని ● ధనుష్కోడి కోదండరామస్వామి ఆలయంలో మోడీ పూజలు ● నేడు రామ్ లల్లాకు పట్టాభిషేక మహోత్సవం ● భారీగా తరలి వస్తున్న భక్త గణం

అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ఠా కార్యక్రమానికి ముందు ప్రధాని నరేంద్ర మోడీ తమిళనాడులో పర్యటిస్తున్నారు. ఆదివారం, జనవరి 21 ధనుష్కోడిలోని కోదండరామస్వామి ఆలయాన్ని ప్రధాని సందర్శించి పూజలు చేశారు. ఈ ఆలయం శ్రీ కోదండరామ స్వామికి అంకితం అయిన ఆలయ. కోదండరామ అంటే విల్లు ఉన్న రాముడు. ప్రధాని ముందుగా ఉదయం 10:15 గంటలకు ధనుష్కోడి సమీపంలోని అరిచల్ మునై చేరుకున్నారు. ఇక్కడ రామసేతు నిర్మించారని నమ్ముతారు. ధనుష్కోడి లోనే విభీషణుడు శ్రీరాముడిని మొదటిసారి కలుసుకున్నాడని.. అతని నుండి ఆశ్రయం పొందాడని చెబుతారు. శ్రీరాముడు విభీషణుడికి పట్టాభిషేకం చేసిన ప్రదేశం ఇదేనని కొన్ని పురాణాలు చెబుతున్నాయి. రామాయణ కాలానికి సంబంధించిన ఆలయాలను ప్రధాని సందర్శిస్తున్నారు. జనవరి 22న అయోధ్యలో జరగనున్న రామ్ లల్లాకు పట్టాభిషేక మహోత్సవానికి ముందు ప్రధాని మోడీ రామాయణ కాలానికి సంబంధించిన ఆలయాలను సందర్శిస్తున్నారు. తమిళనాడులోని తిరుచిరాపల్లిలోని శ్రీరంగంలోని శ్రీ రంగనాథస్వామి ఆలయాన్ని ఒకరోజు ముందుగానే సందర్శించారు.

## అక్రమాలపై ఈసీ
# ఉక్కుపాదం

● ఓటర్ల నమోదు లో భారీగా అవకతవకలు ● దొంగ ఓట్ల చేరికపై పరస్పరం ఫిర్యాదులు ● వైసీపీపై ఈసీ చర్యలు తీసుకుంటుందా?



2 లో

ఎన్నికల అధికారులు ఏదైనా ఒక పార్టీకో..ఎవరైనా ఒక అభ్యర్థికో అనుకూలంగా వ్యవహరిస్తే సహించేది లేదు. అలాంటి వారిపై తీవ్రమైన చర్యలుంటాయి.. ఇవే ఎన్నికల ముందు కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషన్ పదే పదే చెప్పే మాటలు. అయితే ఏపీలో అధికార వైసీపీ ఎన్నికలకు ముందే బోగస్ ఓట్ల విషయంలో దారుణాలకు పాల్పడుతుంటే ఇంతవరకూ చడీ చప్పుడు లేదు. తిరుపతి ఉప ఎన్నికల్లో జరిగిన భారీ మోసాలను ఎన్నికల కమిషనే బయటపెట్టింది. అంతేకాదు ఎన్నికల కమిషనర్ లాగిన్‌ను అధికార వైసీపీ నేతకు చేరింది. నాటి తిరుపతి మున్సిపల్ కమిషనర్ గిరిషా ఈ లాగిన్ ఇవ్వడంతో ఉప ఎన్నికల్లో భారీగానే డూప్లికేట్ ఓట్లు వచ్చిపడ్డాయి. వాస్తవానికి తిరుపతి సిట్టింగ్ ఎంపీ సీటును దక్కించుకోవడానికి నానా యాగీ చేసి చివరాకరికి ఈసీతో మొట్టికాయలు వేయించుకున్న పరిస్థితి.


2 లో

## బీజేపీతోనే రామరాజ్యం సాధ్యం

● దేశమంతా రామమయంగా మారింది ● బాలరాముడు విగ్రహ ప్రాణ ప్రతిష్ఠను వీక్షించడానికి సెలవు ఇవ్వని రాష్ట్ర ప్రభుత్వం ● నకిలీ ఎపిక్ కార్డులతో 30 వేల ఓట్లను తస్కరించిన వైసీపీ ● బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి

## రాష్ట్రంలో టీడీపీ-వైసీపీ
# దొందూ దొందే

● రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారు ● ఏపీపై రూ.10 లక్షల కోట్ల అప్పుల భారం ● ఒక్కసారైనా ప్రత్యేక హోదా కోసం ఉద్యమం చేశారా? ● ఏపీలో కాంగ్రెస్‌కు పునర్ వైభవం తీసుకువస్తా ● దళితులపై పెరిగిన దాడులు ● ఏపీ కాంగ్రెస్ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన షర్మిల



వివరాలు లోపలి పేజీల్లో

రాష్ట్ర ప్రయోజనాలను సీఎం జగన్ మోహన్ రెడ్డి తాకట్టు పెట్టారని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై. ఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కోసం ఎంతోమంది త్యాగం చేశారని, వేలాది మంది ఇక్కడకు తరలి వచ్చారన్నారు. వారందరికీ వైఎస్ బిడ్డగా తాను తల వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. షర్మిల ప్రసంగం సమయంలో సీఎం...సీఎం అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఏపీసీసీ చీఫ్‌గా షర్మిల ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఏపీసీసీ తీర్మానాన్ని గిడుగు రుద్రరాజు చదివి వినిపించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ ఏపీపై రూ.10 లక్షల కోట్ల అప్పుల భారం ఉందన్నారు. రాజధాని కట్టడానికి కూడా డబ్బుల్లేవని, ఏపీలో ఉద్యోగుల జీతాలకు కూడా డబ్బులు లేని పరిస్థితి ఉందని చెప్పారు. ఏపీలో ఎక్కడ చూసినా దోచుకోవడం, దాచుకోవడం మాత్రమేనని అన్నారు. ఏపీలో మైనింగ్, ఇసుక మాఫియా రెచ్చిపోతుందన్నారు.ఏపీలో దళితులపై దాడులు విపరీతంగా పెరిగాయని చెప్పారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాలేదన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా తేవడం పాలకులకు చేతకాలేదన్నారు. ప్రత్యేక హోదా వచ్చి ఉంటే వేలాదిగా ఉద్యోగాలు వచ్చేవని చెప్పారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న జగన్ ప్రత్యేక హోదా కోసం మూకుమ్మడి రాజీనామా చేస్తామన్నారని, కానీ జగన్ అధికారంలోకి వచ్చాక ఒక్కసారైనా ప్రత్యేక హోదా కోసం ఉద్యమం చేశారా? అని ప్రశ్నించారు.

## ప్రణాళికలు
# బహుముఖం


3 లో

● రాష్ట్ర రాజధానికి ఆధునిక హంగులు ● ప్రపంచ దృష్టిని ఆకర్షించే డిజైన్లు, నమూనాలు ● వనరుల కల్పనపై ప్రత్యేక దృష్టి ● దుబాయ్‌లో 70 సంస్థలతో సీఎం సంప్రదింపులు ● ప్రపంచంలోనే అత్యుత్తమమైన బెంచ్ మార్క్ నెలకొల్పుతాం : సీఎం రేవంత్ రెడ్డి


సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్


## కార్ సర్వీసింగ్‌కు వెళ్లింది

● రెట్టింపు వేగంతో దూసుకొస్తుంది ● కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతోంది ● ఈ ఎన్నికల్లో సత్తా చాటాలి ● మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్


6 లో

కారు కేవలం సర్వీసింగ్కు వెళ్లిందని.. మళ్లీ రెట్టింపు వేగంతో దూసుకొస్తుందని కేటీఆర్ అన్నారు. మల్కాజిగిరి పార్ల మెంట్ నియోజకవర్గ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ వాళ్లు తప్పుడు కేసులు పెడుతున్నారని.. కార్యకర్తలు అధైర్యపడొద్దన్నారు. పార్టీ కార్యకర్తలకు లీగల్ సెల్ అండగా ఉంటుందన్నారు. మోదీకి, రేవంత్ రెడ్డికి భయపడే పార్టీ బీఆర్ఎస్ కాదన్నారు. ఎట్టి పనికైనా మట్టి పనికైనా తెలంగాణ ఏకైక గొంతుక బీఆర్ఎస్ అన్నారు. పార్లమెంటులో తెలంగాణ సమస్య ల మీద పోరాడిన చరిత్ర బీఆర్ఎస్దేనన్నారు.

## త్వరలో పవన్ కళ్యాణ్
# క్షేత్ర స్థాయి పర్యటనలు

● రోజుకి మూడు సభల నిర్వహణకు ప్రణాళిక ● కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరిని పార్టీ గుండెల్లో పెట్టుకుంటుంది ● 2024 ఎన్నికల కార్యక్రమాల నిర్వహణ జోనల్ కమిటీల సభ్యులతో జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్


7 లో

2024 సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా మనమంతా కలిసి పని చేయాలి. నెలాఖరు నుంచి పవన్ కళ్యాణ్ క్షేత్రస్థాయి పర్యటనలు మొదలవుతాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలతోపాటు, దాదాపుగా అన్ని అసెంబ్లీ స్థానాలు కవర్ చేసేలా, అయ్యేలా బహిరంగ సభలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించాం.

# చంద్రబాబు గిరిజన ద్రోహి : ఎమ్మెల్సీ కుంభా రవిబాబు

గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : టీడీపీ అధినేత చంద్రబాబు గిరిజన ద్రోహి అని ఎమ్మెల్సీ కుంభా రవిబాబు అన్నారు. చంద్రబాబు ఏనాడూ గిరిజనుల గురించి ఆలోచన చేయలేదన్నారు. గిరిజనుల పేరెత్తే అర్హత చంద్రబాబుకు లేదన్నారు. కుంభా రవిబాబు ఆదివారం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు అసత్య ప్రచారానికి బ్రాండ్ అంబాసిడర్. చెప్పిందే చెప్పి అదే నిజమని నమ్మించాలని చూస్తున్నాడు. గిరిజన ఎమ్మెల్యేపై చంద్రబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి. చంద్రబాబు ఏనాడూ గిరిజనుల గురించి ఆలోచన చేయలేదు. చంద్రబాబు గిరిజన ద్రోహి. 14 ఏళ్లు సీఎంగా బాబు గిరిజనుల కోసం ఏం చేశాడు?. గిరిజన కార్పొరేషన్ వేయాలన్న ఆలోచన కూడా ఆయనకు రాలేదన్నారు. చంద్రబాబు..గిరిజన శాఖకు మంత్రిని ఎందుకు పెట్టలేకపోయావ్?. గిరిజనులకు బుద్ధి లేదంటావా. గిరిజనుల పేరెత్తే అర్హత కూడా చంద్రబాబుకు లేదు. గిరిజనులకు సెంటు భూమి కూడా ఇవ్వలేదు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే గిరిజనులకు మేలు చేశారు. దేశంలో ఎవరూ చేయలేనంత సంక్షేమం గిరిజనులకు సీఎం జగన్ వల్లే అందింది. మూడు లక్షల 26 వేల ఎకరాల పోడు భూములకు పట్టాలిచ్చారు. చంద్రబాబు ఒక్క ఎకరమైనా పోడు భూమి పట్టా ఇవ్వగలిగారా ?. అని ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే సీఎం జగన్ ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేశారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్లను సక్రమంగా అమలు చేశారు. ట్రైబల్ యూనివర్శిటీ, మెడికల్ కాలేజీ ఏర్పాటు ఎవరికీ రాని ఆలోచన. గిరిజనుల జీవితాలు మెరుగవ్వాలని ఆలోచన చేసిన వ్యక్తి సీఎం జగన్.



# నేడే అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ఠ

**● నిష్ఠతో పాల్గొననున్న ప్రధాని మోదీ ● ఇప్పటికే రామాలయకాలం నాటి ఆలయాల సందర్శన ● రామ సేతు నిర్మాణం పరిశీలించిన ప్రధాని ● ధనుష్కోడి కోదండరామస్వామి ఆలయంలో మోడీ పూజలు ● నేడు రామ్ లల్లాకు పట్టాభిషేక మహోత్సవం ● భారీగా తరలి వస్తున్న భక్త గణం**



న్యూఢిల్లీ ...అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ఠా కార్యక్రమానికి ముందు ప్రధాని నరేంద్ర మోడీ తమిళనాడులో పర్యటిస్తున్నారు. ఆదివారం, జనవరి 21 ధనుష్కోడిలోని కోదండరామస్వామి ఆలయాన్ని ప్రధాని సందర్శించి పూజలు చేశారు. ఈ ఆలయం శ్రీ కోదండరామ స్వామికి అంకితం అయిన ఆలయ. కోదండరామ అంటే విల్లు ఉన్న రాముడు. ప్రధాని ముందుగా ఉదయం 10:15 గంటలకు ధనుష్కోడి సమీపంలోని అరిచల్ మునై చేరుకున్నారు. ఇక్కడ రామసేతు నిర్మించారని నమ్ముతారు. ధనుష్కోడి లోనే విభీషణుడు శ్రీరాముడిని మొదటిసారి కలుసుకున్నాడని.. అతని నుండి ఆశ్రయం పొందాడని చెబుతారు. శ్రీరాముడు విభీషణుడికి పట్టాభిషేకం చేసిన ప్రదేశం ఇదేనని కొన్ని పురాణాలు చెబుతున్నాయి. రామాయణ కాలానికి సంబంధించిన



ఆలయాలను ప్రధాని సందర్శిస్తున్నారు.జనవరి 22న అయోధ్యలో జరగనున్న రామ్ లల్లాకు పట్టాభిషేక మహోత్సవానికి ముందు ప్రధాని మోడీ రామాయణ కాలానికి సంబంధించిన ఆలయాలను సందర్శిస్తున్నారు. తమిళనాడులోని తిరుచిరాపల్లిలోని శ్రీరంగంలోని శ్రీ రంగనాథస్వామి ఆలయాన్ని ఒకరోజు ముందుగానే సందర్శించారు.

ప్రధాని మోడీ ఇక్కడి నుంచి ఢిల్లీకి వెళ్లి ఆ తర్వాత జనవరి 22న ఉదయం 10.30 గంటలకు అయోధ్యలోని మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగుతారు. ఉదయం 11 గంటలకు రామాలయానికి చేరుకుంటారు. ఇక్కడ ఆయన 3 గంటల పాటు ఉంటారు.

జనవరి 22న అయోధ్యలో జరగనున్న రామ్ లల్లాకు పట్టాభిషేక మహోత్సవానికి ముందు ప్రధాని మోడీ రామాయణ కాలానికి సంబంధించిన ఆలయాలను సందర్శిస్తున్నారు. తమిళనాడులోని తిరుచిరాపల్లిలోని శ్రీరంగంలోని శ్రీ రంగనాథస్వామి ఆలయాన్ని ఒకరోజు ముందుగానే సందర్శించారు. కాగా, ప్రాణప్రతిష్ఠ కోసం ప్రధాని 11 రోజుల పాటు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. అనుష్ఠాన్ సమయంలో వివిధ ఆచారాలను ప్రధాని ఆచరిస్తున్నారు. ప్రత్యేక ఆచారం జనవరి 12న ప్రారంభమైంది. ఇందుకోసం ప్రధాని నేలపైనే నిద్రిస్తూ.. కేవలం కొబ్బరి నీళ్లనే తీసుకుంటున్నారు

**ప్రధాని మోదీ షెడ్యూల్**

ప్రధాని మోదీ సోమవారం ఉదయం 10.25 గంటలకు అయోధ్యలోని కొత్త మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి హెలిప్యాడ్ ద్వారా ఉదయం 10.55 గంటలకు రామయ్య ఆలయానికి చేరుకుంటారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆలయాన్ని సందర్శిస్తారు. ఇక మధ్యాహ్నం 12.05 గంటలకు ప్రాణప్రతిష్ఠ పూజ కార్యక్రమంలో ప్రధాని పాల్గొంటారు. ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం మధ్యాహ్నం 12.55 గంటల వరకు కొనసాగనుంది. రామ మందిర ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం 1.00 గంటలకు ప్రధాని మోడీ బహిరంగ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటల వరకు భక్తులతో మమేకమయ్యే బహిరంగ కార్యక్రమంలోనే ఉంటారు. ఇక మధ్యాహ్నం 2.10 గంటలకు కుబేర్ తిలా ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. దాంతో ప్రధాని షెడ్యూల్ పూర్తవుతుంది.

**వ్యాపారాలన్నీ కళకళ**

జనవరి 22న జరగనున్న ప్రాణ ప్రతిష్ఠ ఉత్సవానికి దాదావు 15 రోజుల ముందు నుంచే పలు వ్యాపారాలు కళకళలాడుతున్నాయి. కోట్ల రూపాయల బిజినెస్ జరుగుతోంది. అయోధ్య వేడుక దేశవ్యాప్తంగా బిజినెస్‌ని ఒక్కసారిగా పెంచేసింది. రాముడి ప్రతిమలకు డిమాండ్ పెరిగింది. చాలా మంది బంగారంతో తయారు చేసిన రాముడి విగ్రహాలను కొనుగోలు చేస్తున్నారు. ఇంట్లోనూ వేడుకలు నిర్వహించేందుకు పూజసామగ్రి పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు. కొన్ని చోట్ల కాలనీల్లో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు అన్ని చోట్లా చిరు వ్యాపారుల నుంచి బడా వ్యాపారుల వరకూ లబ్ధి పొందుతున్నారు.

# అక్రమాలపై ఈసీ ఉక్కుపాదం

**● ఓటర్ల నమోదు లో భారీగా అవకతవకలు ● దొంగ ఓట్ల చేరికపై పరస్పరం ఫిర్యాదులు ● వైసీపీపై ఈసీ చర్యలు తీసుకుంటుందా?**




అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఎన్నికల అధికారులు ఏదైనా ఒక పార్టీకో..ఎవరైనా ఒక అభ్యర్థికో అనుకూలంగా వ్యవహరిస్తే సహించేది లేదు. అలాంటి వారిపై తీవ్రమైన చర్యలుంటాయి.. ఇవే ఎన్నికల ముందు కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషన్ పదే పదే చెప్పే మాటలు. అయితే ఏపీలో అధికార వైసీపీ ఎన్నికలకు ముందే బోగస్ ఓట్ల విషయంలో దారుణాలకు పాల్పడుతుంటే ఇంతవరకూ చడీ చప్పుడు లేదు. తిరుపతి ఉప ఎన్నికల్లో జరిగిన భారీ మోసాలను ఎన్నికల కమిషనే బయటపెట్టింది. అంతేకాదు ఎన్నికల కమిషనర్ లాగిన్‌ను అధికార వైసీపీ నేతకు చేరింది. నాటి తిరుపతి మున్సిపల్ కమిషనర్ గిరిషా ఈ లాగిన్ ఇవ్వడంతో ఉప ఎన్నికల్లో భారీగానే డూప్లికేట్ ఓట్లు వచ్చిపడ్డాయి. వాస్తవానికి తిరుపతి సిట్టింగ్ ఎంపీ సీటును దక్కించుకోవడానికి నానా యాగీ చేసి చివరాకరికి ఈసీతో మొట్టికాయలు వేయించుకున్న పరిస్థితి. వాస్తవానికి 2023 మొదటి నుంచీ ఓటరు జాబితాలను అధికార పార్టీ గల్లంతు చేస్తూనే ఉందన్నది జగమెరిగిన సత్యమే. ప్రతిసారీ ఈసీ దెబ్బలు పడినా ఓటరు నమోదు ప్రక్రియలో అక్రమ చౌరబాట్లను మాత్రం మానుకోలేదు.

**వైసీపీకి గట్టిగానే దెబ్బ :** కేంద్ర ఎన్నికల కమిషన్ చెప్పిన లెక్కల ప్రకారం ఏపీలో మొత్తం ఓటర్లు 4.07 కోట్ల మంది ఉండగా ఇందులో పురుషులు 1.99 కోట్లు, మహిళలు 2.07 కోట్లు, ట్రాన్స్‌జెండర్లు 3,486 వేలు, దివ్యాంగ ఓటర్లు 4.76 లక్షలు, వయో వృద్ధులు 80 ఏళ్లు పైబడిన వారు 5.8 లక్షల మంది, యుక్త వయసు వచ్చిన వారు 7.88 లక్షల మంది ఉన్నారు. ఇక ఒక్కో పోలింగ్ కేంద్రం పరిధిలో 870 నుంచి 1500 మంది ఉన్నారని కేంద్ర ఎన్నికల సంఘం సభ్యులే అధికారికంగా ప్రకటించారు. మరోవైపు ఓట్లు యాడింగ్ కోసం 17,76,850 మంది ఓటర్లు దరఖాస్తు చేసుకున్నట్లుగా సమాచారం అందుతోంది. తిరుపతి ఎన్నికలతో బయటపడిన అక్రమాలపై ఎన్నికల కమిషన్ ఎలాంటి చర్యలు తీసుకుంటుందా? అనేది చూడాల్సి ఉంది. అందుకే రాష్ట్ర, కేంద్ర ఎన్నికల కమిషన్‌కు వచ్చిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలిస్తే తప్ప కొలిక్కి అవకాశం లేదని టీడీపీ నేతలు చెబుతున్న పరిస్థితి. త్వరలోనే ఎన్నికల కమిషన్ నుంచి వైసీపీకి గట్టిగానే దెబ్బ పడనుందనే టాక్ నడుస్తోంది. ఎన్నికలు సమీపిస్తుండటంతో ఎన్నికల కమిషన్ ఎంతవరకూ ఇలాంటి అక్రమాలపై ఉక్కుపాదం మోపుతుందనే విషయం తెలియాల్సి ఉంది.

**ఇదీ అసలు కథ :** బోగస్ ఓట్లు ఏపీలో ప్రస్తుతం నడుస్తున్న హాట్ టాపిక్. ఓటర్లు మార్పులు, చేర్పులు. కొత్తగా ఓటుకోసం దరఖాస్తు చేసుకునే విషయాల్లో భారీగానే అవకతవకలు జరిగాయన్నది వైసీపీపై టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు చేస్తున్న ప్రధాన ఆరోపణ. ఇప్పటి వరకూ కొత్తగా ఓటు కోసం ఫామ్-6ను 17 లక్షలకు పైచిలుకు మంది దరఖాస్తు చేసుకున్నారు. మరోవైపు నియోజకవర్గాలు మారిన వారు, కొత్తగా యాడ్ అయిన వారు లెక్కలేనన్ని మంది ఉన్నారు. ఓటర్ల విషయంలో తమకు అనుకూలంగా ఉంటేనే సరే, లేకుంటే ఓట్ల జాబితాలో పేరు కనిపించట్లేదని లక్షలాది మంది కుయ్యో మొర్రో అని మొత్తుకుంటున్నారు. తమకు అనుకూలంగా ఉంటే చాలు వేలాది ఓట్లను కొత్తగా చేర్చిన నియోజకవర్గాలు కోకొల్లలు ఉన్నాయన్నది ప్రధాన ఆరోపణ. కొన్ని నియోజకవర్గాల్లో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకూ వందల సంఖ్యలో పోలింగ్ బూత్‌లను కూడా పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కొన్ని చోట్ల మాత్రం ఓటర్లు పెరిగినా బూత్‌ల సంఖ్య పెంచడానికి మాత్రం సాహసించలేదు. ఆయా నియోజకవర్గాల్లో ప్రభుత్వానికి వ్యతిరేకత, వైసీపీకి ప్రతికూలంగా వాతవరణం ఉండటమే కారణమే ఆరోపణలు వస్తున్నాయి. ఇదే విషయాన్ని స్థానికంగా ఉన్న సామాన్య ప్రజలు, ప్రతిపక్ష పార్టీల నేతలు రాష్ట్ర, కేంద్ర ఎన్నికల అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకున్న పాపాన పోలేదు.

**దొంగ ఓట్ల చేరికపై పరస్పరం ఫిర్యాదులు :** ఇలా ఏపీలో 15 లక్షల వరకూ నకిలీ ఓట్లు నమోదు కావడం, వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలు దొంగ ఓట్ల చేరికపై ఎన్నికల సంఘానికి పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నాయి. దొంగ ఓట్ల వ్యవహారంపై ఫిర్యాదులు రోజురోజుకూ ఎక్కువ కావడంతో ఎన్నికల సంఘం స్పందించి.. ప్రాథమికంగా 5.64 లక్షల దొంగ ఓట్లను గుర్తించి తొలగించింది. రాజకీయ పార్టీలు ఆరోపించిన 15 లక్షల ఓట్లలో 5.64 లక్షల ఓట్లు తొలగించారు. మిగిలిన ఓట్లు సక్రమమైనవేనని ఎన్నికల సంఘం అభిప్రాయపడింది. నిబంధనలకు విరుద్ధంగా నమోదైన ప్రత్యర్థుల ఓట్లను తొలగించాలని కోరుతూ ఫామ్ 7లు భారీగానే దాఖలవుతున్నాయి. కాకినాడ, ఒంగోలు, గుంటూరు వెస్ట్, చంద్రగిరి, బనగానపల్లెలో కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలోనే ఉరవకొండలో ఇద్దరు ఈఆర్వోలు, ప్రొద్దుటూరులో ఒక ఈఆర్వో, పర్చూరులో ఒక ఈఆర్వో, ఒక సీఐ, ముగ్గురు ఎస్సైలను ఈసీ సస్పెండ్ చేశారు. మరో 50 మంది బీఆర్వోలను కూడా ఈసీ సస్పెండ్ చేసింది. వాస్తవానికి ఓటర్లు పెరిగి కొద్దీ ఆయా మండల్లాల్లో కచ్చితంగా బూత్‌ల సంఖ్య పెంచాలన్నది ప్రతిపాదన. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మాత్రం భిన్నంగా వ్యవహరిస్తోంది. అనుకూలంగా ఉన్న చోట్ల మాత్రమే ఓటర్ల సంఖ్య, బూత్‌ల సంఖ్యను పెంచడం చేస్తూ వస్తోందని టీడీపీ నేతలు ఆరోపిస్తూనే ఉన్నారు. ఇక అక్రమంగా ఓట్లను చేర్చారని బోగస్ ఓట్లు తొలగించాలని చంద్రగిరి మొదలుకుని రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ, జనసేన నేతలు ధర్నాలు, నిరసనలు, ర్యాలీలు చేసిన సందర్భాలు చాలానే ఉన్నాయి. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆఖరికి ఆత్మహత్యాయత్నం కూడా చేశారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా 46,165 పోలింగ్ బూత్‌లు ఉండగా 4 కోట్లా 1 లక్షా 50వేల మంది ఓటు హక్కు వినియోగించు కోనున్నారు.

# రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారు

**● ఏపీపై రూ.10 లక్షల కోట్ల అప్పుల భారం ● ఒక్కసారైనా ప్రత్యేక హోదా కోసం ఉద్యమం చేశారా ? ● ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్ర ప్రయోజనాలను సీఎం జగన్ మోహన్ రెడ్డి తాకట్టు పెట్టారని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై. ఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కోసం ఎంతోమంది త్యాగం చేశారని, వేలాది మంది ఇక్కడకు తరలి వచ్చారన్నారు. వారందరికీ వైఎస్ బిడ్డగా తాను తల వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. షర్మిల ప్రసంగం సమయంలో సీఎం...సీఎం అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఏపీసీసీ చీఫ్‌గా షర్మిల ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఏపీసీసీ తీర్మానాన్ని గిడుగు రుద్రరాజు చదివి వినిపించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ ఏపీపై రూ.10 లక్షల కోట్ల అప్పుల భారం ఉందన్నారు. రాజధాని కట్టడానికి కూడా డబ్బుల్లేవని, ఏపీలో ఉద్యోగుల జీతాలకు కూడా డబ్బులు లేని పరిస్థితి ఉందని చెప్పారు. ఏపీలో ఎక్కడ చూసినా దోచుకోవడం, దాచుకోవడం మాత్రమేనని అన్నారు. ఏపీలో మైనింగ్, ఇసుక మాఫియా రెచ్చిపోతుందన్నారు.ఏపీలో దళితులపై దాడులు విపరీతంగా పెరిగాయని చెప్పారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాలేదన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా తేవడం పాలకులకు చేతకాలేదన్నారు. ప్రత్యేక హోదా వచ్చి ఉంటే వేలాదిగా ఉద్యోగాలు వచ్చేవని చెప్పారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న జగన్ ప్రత్యేక హోదా కోసం మూకుమ్మడి రాజీనామా చేస్తామన్నారని, కానీ జగన్ అధికారంలోకి వచ్చాక ఒక్కసారైనా ప్రత్యేక హోదా కోసం ఉద్యమం చేశారా? అని ప్రశ్నించారు.

**ఆ పాపం జగన్‌దే :** రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాలేదంటే ఆ పాపం జగన్ దేనని షర్మిల మండిపడ్డారు. జగన్ 3 రాజధానులు అని ఒక్కటీ కూడా కట్టలేదని వివరించారు.రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ని చేశారని దుయ్యబట్టారు. జగన్ నాలుగున్నరేళ్లలో రూ.6.5లక్షల కోట్ల అప్పులు చేశారని, ఏపీకి పదేళ్లలో పట్టుమని పది పరిశ్రమలైనా వచ్చాయా? అని నిలదీశారు. ఏపీ అప్పులు రూ.10 లక్షల కోట్లు అంటున్నారని, ఇంత అప్పు చేసినా ఏపీలో అభివృద్ధి భూతద్దంలో చూసినా కనిపించడం లేదన్నారు. ఏపీకి రాజధాని నిర్మాణం లేదు. కనీసం ఒక్క మెట్రో కూడా నిర్మాణం చేయలేదని మండిపడ్డారు. ఈ పదేళ్లల్లో పది పెద్ద పరిశ్రమలు అయినా కనీసం వచ్చాయా? అని ప్రశ్నించారు. పాలకులు ప్రత్యేక హోదా తేవడంలో విఫలమయ్యారన్నారు. ఐదేళ్లు హోదా అని కాంగ్రెస్ అంటే బీజేపీ పదేళ్లు ఇస్తాం మంటున్నారు. జగన్ సీఎం అయ్యాక ఒక్కసారైనా హోదా కోసం నిజమైన ఉద్యమం చేశారా? అని నిలదీశారు. నేడు హోదా కాదు. కనీసం స్పెషల్ ప్యాకేజీ కూడా లేదని షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలవరం విషయంలో జగన్ ప్రజలను మోసం చేశారని షర్మిల ఆరోపించారు.

**ఏపీపై బీజేపీ కపట ప్రేమ :** బీజేపీ ఏపీపై కపట ప్రేమ చూపించడమే తప్ప చేసిందేమీ లేదని షర్మిల మండిపడ్డారు. లక్షల మందికి ఉద్యోగాలు అన్న బీజేపీ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందని ప్రశ్నించారు. నేడు అప్పు లేని రైతు ఎవరైనా ఉన్నారా చూపించాలని నిలదీశారు. రైతుల ఆత్మహత్యలపై ఎవ్వరూ పట్టించుకోవడం లేదన్నారు. విదేశాలలో ఉన్న నల్లధనం మొత్తం తీసుకువస్తామని మోడీ చెప్పలేదా. ఎంత తెచ్చారు. పేదల చేతుల్లో ఎంత పెట్టారని ప్రశ్నించారు. ఇంత మోసం చేసిన బీజేపీని ఎలా నమ్మాలని నిలదీశారు. దోచుకోవడం, దాచుకోవడం మాత్రమే వీరు చేసిందన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా వస్తే పన్ను రాయతీలు, ఇతర సౌకర్యాలు వస్తాయని చెప్పారు. పరిశ్రమలు వస్తే బిడ్డలకు ఉద్యోగాలు కూడా వచ్చేవని తెలిపారు. పదేళ్లల్లో ప్రత్యేక హోదా రాకపోవడం కాదు. పాలకులు తేలేకపోయారని షర్మిల ధ్వజమెత్తారు.

**ఏపీలో నియంత పాలన నడుస్తోంది :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై వైఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని చూసి జగన్ సర్కార్ భయపడుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు తీసుకుంటున్న సమయంలో కాన్వాయ్ ఆపడంపై షర్మిల మండిపడ్డారు. ఎనికేపాడు వద్ద వైఎస్ షర్మిల కాన్వాయ్‌ను పోలీసులు ఆపారు. అక్కడి నుంచి వాహనాలను మళ్లించారు. వెహికిల్స్ డైవర్ట్ చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు రోడ్డు మీద బైఠాయించారు. సీఎం జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వెనక ఉన్న వాహనాలు వచ్చేవరకు ముందుకు వెళ్లమని షర్మిల తేల్చిచెప్పారు. అక్కడ వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు షర్మిల వద్దకొచ్చి మాట్లాడారు. కాంగ్రెస్ శ్రేణుల ఆందోళనతో పోలీసులు దిగొచ్చారు. షర్మిల కాన్వాయ్‌కు అనుమతి ఇచ్చారు.

# షర్మిల రాకతో వైసీపీ ప్రభుత్వానికి భయం పట్టుకుంది



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రాకతో జగన్ ప్రభుత్వానికి భయం పట్టుకుందని కాంగ్రెస్ సీనియర్ నేత రఘువీరారెడ్డి అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ షర్మిల వస్తుంటే దారి పొడవునా ఆటంకాలు కలిగించారని మండిపడ్డారు. ఏపీలో తప్పకుండా కాంగ్రెస్‌కు పూర్వవైభవం రావడం ఖాయమన్నారు. షర్మిల జిల్లాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసి అందరినీ కలుస్తారని తెలిపారు. కాంగ్రెస్ తరవున వైఎస్సార్ అభిమానులకు, పార్టీ శ్రేణులకు భరోసా ఇస్తారని.. ఆమె వెంట కలిసి నడుస్తారన్నారు. ఏపీసీసీ కోసం గిడుగు రుద్రరాజు చేసిన త్యాగం మరువలేనిదని చెప్పారు. షర్మిల, కాంగ్రెస్ కోసం రుద్రరాజు తన పదవిని వదిలేశారన్నారు. బీజేపీతో చంద్రబాబు, జగన్, పవన్ కళ్యాణ్‌లు లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని, ముగ్గురూ మోడీ , బీజేపీకి కట్టు బానిసలు అని ఎద్దేవా చేశారు. వాళ్లకు ఓటు వేస్తే బీజేపీకి ఓటు వేసినట్లేనని చెప్పారు. ఏపీకి ఈ ముగ్గురూ ద్రోహులుగా నిలబడ్డారని, అలాంటి వారిని తరిమి కొట్టాలని హెచ్చరించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఎర్రకోటపై ప్రధాని హోదాలో జాతీయ పతాకం ఎగుర వేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ తొలి సంతకం ఏపీకి ప్రత్యేక హోదాపైనే చేస్తారని, అదే కాంగ్రెస్‌కు, రాహుల్ గాంధీకి గుండె చప్పుడు అని రఘువీరారెడ్డి తెలిపారు.

# జనసేనలో చేరుతున్నా



అనకాపల్లి, సూర్య బ్యూరో ప్రతినిధి : జనసేనలో చేరుతున్నట్లు సీనియర్ నేత, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ప్రకటించారు. అనకాపల్లిలో నిర్వహించిన అభిమానుల ఆత్మీయ సమావేశంలో ఈ విషయాన్ని ఆయన వెల్లడించారు. పవన్ కల్యాణ్‌కు రాష్ట్ర అభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళిక ఉందన్నారు. రాజీలేని పోరాటం చేసే వ్యక్తి ఆయనని, రాష్ట్రంలో అరాచకపాలన అంతమొందించాల్సి ఉందని చెప్పారు. ఇటీవల పవన్ కల్యాణ్‌తో హైదరాబాద్‌లో కొణతాల రామకృష్ణ భేటీ అయ్యారు. వివిధ అంశాలపై వారిద్దరూ ప్రత్యేకంగా సమాలోచనలు చేశారు. 2014లో వైసీపీకి రాజీనామా చేసిన కొణతాల ఇంతవరకు ఏ పార్టీలోనూ అధికారికంగా చేరలేదు. తాజాగా జనసేనలో చేరికపై ఆయన స్పష్టత ఇచ్చారు. చెప్పినట్టుగానే కొణతాల ఆదివారం తనవారితో భేటీ అయి సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను జనసేన పార్టీతో కలిసి నడవాలని నిర్ణయించుకున్నట్టు స్పష్టం చేశారు. ఏపీలో అరాచక పాలనకు ముగింపు పలకాల్సిన అవసరం ఉందని, పవన్ కల్యాణ్ ఈ దిశగా రాజీలేని పోరాటం చేస్తాడని తాను నమ్ముతున్నానని తెలిపారు. పవన్ కు ఏపీ అభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళిక ఉందని అన్నారు.

# చంద్రబాబును సీఎంను చేయాలన్నదే షర్మిల లక్ష్యం



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : టీడీపీ అధినేత చంద్రబాబును ఎలా సీఎంను చేయాలన్నదే షర్మిల లక్ష్యంగా కనిపిస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఏపీలో ఉనికి లేని పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి, వైఎస్సార్ కుటుంబానికి అన్యాయం చేసిందన్నారు. సజ్జల ఆదివారం మీడియాతో మాట్లాడుతూ షర్మిల వాడిన భాష, యాస సరికాదు. వైఎస్సార్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిబద్ధతతో పనిచేస్తున్నారన్నారు. వైఎస్సార్ వారసుడిగా సీఎం జగన్ ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని, వైఎస్సార్ మరణానంతరం ఆయన కుటుంబ సభ్యులను కాంగ్రెస్ ఇబ్బందులకు గురి చేసిందన్నారు. సీఎం వైఎస్ జగన్‌పై పెట్టినవి అక్రమ కేసులని గులాం నబీ ఆజాదే చెప్పారు. వైఎస్సార్ పేరును ఎఫ్ఐఆర్‌లో చేర్చింది కాంగ్రెస్సే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ గురించి షర్మిలకు ఏం తెలుసు?. షర్మిల తెలంగాణ నుంచి ఏపీకి హఠాత్తుగా ఎందుకొచ్చారు. ఆ పార్టీ తరవున షర్మిల ఇక్కడకు వచ్చి ఏం చేస్తారు?. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ షర్మిలను ఎందుకు గుర్తించలేదు?. తెలంగాణలో పోటీ చేస్తానన్న షర్మిల ఎందుకు వెనకడుగు వేశారు?. ఏపీలో ఎవరికి ఆయుధంలా ఉపయోగపడాలని వచ్చారో అందరికీ తెలుసు. ఇదంతా చంద్రబాబు ఎత్తుగడే. అందుకే ఆ వర్గం మీడియా షర్మిలను భుజానికి ఎత్తుకుంది. చంద్రబాబు కుట్రలో చివరి అస్త్రంగా షర్మిలను ప్రయోగించారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగైంది. టీడీపీ వెంటిలేటర్‌పై ఉంది. గత ఎన్నికల్లో నోటా కంటే తక్కువ ఓట్లు కాంగ్రెస్‌కు వచ్చాయి. చంద్రబాబుతో కుమ్మక్కై ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఏపీకి అన్యాయం చేసింది. ప్రత్యేక హోదా కోసం వైఎస్సార్‌సీపీ పోరాటం కొనసాగుతూనే ఉంది. ప్రత్యేక హోదాను ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చర్చలో పెట్టలేదు. దీనిపై షర్మిల కచ్చితంగా వివరణ ఇవ్వాల్సిందే. చంద్రబాబు తన హయాంలో ప్రజలకు ఏం చేశారో చెప్పలేకపోతున్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో వైఎస్ జగన్ రాజీ పడరు. కేంద్రంతో సఖ్యతగా ఉండి సీఎం జగన్ రాష్ట్రానికి మేలు చేస్తున్నారు. చివరగా వైఎస్సార్ తనయురాలిగా, వైఎస్ జగన్ చెల్లెలిగా షర్మిలను అభిమానిస్తామని చెప్పుకొచ్చారు.

# బీజేపీ ద్వారానే రామరాజ్యం సాధ్యం



నంద్యాల, సూర్య బ్యూరో ప్రతినిధి : రామరాజ్యం బీజేపీ ద్వారానే సాధ్యమని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. నంద్యాలలో శక్తి కేంద్రాలు, పోలింగ్ బూత్ కమిటీల సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పురంధేశ్వరి మీడియాతో మాట్లాడుతూ దేశమంతా రామమయంగా మారిందని, బాలరాముడు విగ్రహ ప్రాణ ప్రతిష్ఠను వీక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం 22వ తేదీన సెలవు ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. తిరుపతిలో నకిలీ ఎపిక్ కార్డులతో 30 వేల ఓట్లను వైసీపీ తస్కరించిన విషయంపై బీజేపీ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం ద్వారా అధికారులపై చర్యలు తీసుకున్నారని గుర్తుచేశారు. ఏపీలో వైసీపీ ఫేక్ ఎపిక్ కార్డులు తయారు చేసిన ఆరోపణలపై రాష్ట్ర వ్యాప్తంగా దర్యాప్తు చేయాలని పురంధేశ్వరి కోరారు.

**రాయలసీమకు తీవ్ర అన్యాయం :** రాయలసీమకు జగన్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని, ఒక్క పరిశ్రమ కూడా తీసుకు రాలేదని మండిపడ్డారు. వైసీపీ మాటల ప్రభుత్వమే తప్ప చేతల ప్రభుత్వం కాదని ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అంకితమై కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందని, రాయలసీమలో బీజేపీ చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేసిందన్నారు. ఓట్లు సీట్లతో సంబంధం లేకుండా కేంద్రం నంద్యాలలో పలు అభివృద్ధి పనులు చేసిందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం నంద్యాల జిల్లాలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని పురంధేశ్వరి ధ్వజమెత్తారు.



# సీఎం రేవంత్‌కు దావోస్‌లో విజ్ఞప్తులు

- ప్రభుత్వ పరిపాలన తీరుపై హర్షం వ్యక్తం
- కాంగ్రెస్ ప్రభుత్వంలో యాదవులకు అవకాశం కల్పించాలి
- యాదవ సంఘం ప్రతినిధి ఆబోతు మధు యాదవ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులే దిశగా దావోస్ లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యు ఈ ఎఫ్) నిర్వహించిన ఫోరంలో పాల్గొని ప్రపంచ దేశాలను ఆకర్షించేవిధంగా కృఎషి చేసి లండన్ విచ్చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతర రాష్ట్ర ప్రభుత్వం యాదవ-కురుమ సోదరుల కోసము గొర్రెల పంపిణి పథకము వెంటనె ప్రారంభించాలి, అలాగే మంత్రి వర్గములో యాదవులకు స్థాన కలిపించాలని కోరారు.గత ప్రభుత్వం ప్రారంబించిన గొర్రెల పంపిణి పథకము ప్రభుత్వము వెంటనే కొనసాగించాలి గత ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలో సుమారుగా 80, 000 మంది యాదవ సోదరులు ఒక్కరు 43750 /- రూ ప్రభుత్వానికి డిడి ల రూపములో రాష్ట్ర వ్యాప్తముగా యాదవ -కురుమ సోదరులు చెల్లించినారు. ఎన్నికలలో భాగంగా ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని అర్హులైన యాదవ కురుమ సోదరులందరికి గొర్రెల యూనిట్లని పంపిణి చేయాలని ముఖ్యమంత్రికి సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాము . అలాగే హైదరాబాద్ పట్టణం లోని నివసిస్తున్న యాదవ సోదరులకి గేదెలు కానీ ఆవులు పథకం ప్రభుత్వం ప్రవేశ పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ, కార్పొరేషన్ చైర్మన్ పదవులను ఇవ్వాలని కోరడంతో సీఎం రేవంత్ సానుకూలంగా స్పందించి పరిశీలిస్తామనీ హామీ ఇచ్చినట్టు తెలిసింది. ఈ కార్యక్రమంలో ఎం బి బాలసుబ్రమణ్య తేజ యాదవ్ ,వరుణ్‌యాదవ్,వర్షయాదవ్,మహేష్ అఖిల్ యాదవ్ లు పాల్గొన్నారు.

# ప్రణాళికలు బహుముఖం

- రాష్ట్ర రాజధానికి ఆధునిక హంగులు
- ప్రపంచ దృష్టిని ఆకర్షించే డిజైన్లు, నమూనాలు
- వనరుల కల్పన పై ప్రత్యేక దృష్టి
- దుబాయ్‌లో 70 సంస్థలతో సీఎం సంప్రదింపులు
- ప్రపంచంలోనే అత్యుత్తమమైన బెంచ్ మార్క్

నెల కొల్పుతాం : సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని బహుముఖ రీతిలో అభివృాఎద్ధి చేయడానికి తీవ్రస్థాయిలో కసరత్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అనూహ్యంగా దావోస్ లో జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సును సద్వినియోగం చేసుకున్నారు. కోట్లాది రూపాయల పెట్టుబడులను ఆకర్షించడంలో విజయం సాధించారు . ఈ క్రమంలోనే లండన్ నుంచి బయల్దేరిన ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదివారం దుబాయ్లో బిజీ బిజీగా గడిపారు. ప్రపంచ స్థాయి సిటీ ప్లానర్లు, డిజైనర్లు, మెగా మాస్టర్ ప్లాన్ డెవలపర్లు, ఆర్కిటెక్ట్ లతో సీఎం వరుసగా భేటీ అయ్యారు. హైదరాబాద్ సిటీలో మూసీ రివర్ ఫ్రంట్ డిజైన్లు, అభివృద్ధిపైనే కీలక సమావేశాల్లో పాల్గొన్నారు. 56 కిలోమీటర్ల పొడవునా మూసీ రివర్ ఫ్రంట్, గ్రీన్ అర్బన్ పార్క్ లు, షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్మాణాలకు సంబందించిన డిజైన్లు, అభివృాఎద్ధి నమూనాలు, వాటికి అవసరమైన పెట్టుబడులపై వివిధ సంస్థలతో ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. దుబాయ్ లో దాదావు 70 సంస్థలతో ఆయన సంప్రదింపులు జరిపారు. ప్రపంచంలో పేరొందిన కంపెనీలు, డిజైన్, ప్లానింగ్, ఆర్కిటెక్చర్ సంస్థల ప్రతినిధులు, కన్సల్టెన్సీ నిపుణులతో సమావేశమయ్యారు. దాదావు అన్ని సంస్థలు తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యానికి, హైదరాబాద్ లో మూసీ రివర్ డెవలప్మెంట్ ప్రాజెక్టుపై ఆసక్తి ప్రదర్శించాయి. తదుపరి సంప్రదింపులకు త్వరలోనే రాష్ట్రానికి వచ్చేందుకు అంగీకరించాయి.

**నేటి వనరులు కీలక: సీఎం**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ చారిత్రాత్మక నగరాలన్నీనీటి వనరుల చుట్టే అభివృాఎద్ధి చెందాయి. నదులు, సరస్సులు వాటికి సహజత్వాన్ని తెచ్చిపెట్టాయి. మూసీ పునరుద్ధరణతో హైదరాబాద్ సిటీ ప్రపంచంలోనే అద్భుతమైన నగరంగా మారుతుంది అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న మూసీ రివర్ ప్రాజెక్టుకు అపురూపమైన డిజైన్లు, నమూనా లు రూపొందించాలని కోరారు. ఇతర సిటీలు, రాష్ట్రాలతో తాము పోటీ పడటం లేదని, ప్రపంచంలోనే అత్యుత్తమమైన బెంచ్మార్క్ నెల కొల్పేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి నేతృత్వంలోని రాష్ట్ర ప్రతినిధి బృాఎందం అర్ధరాత్రి వరకు ఈ సంప్రదింపులు కొనసాగించనుంది. సోమవారం ఉదయం ఎనిమిది గంటలకు సీఎం హైదరాబాద్ కు చేరుకుంటారు. సీఎంతో పాటు సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ వి.శేషాద్రి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవెలప్ మెంట్ అథారిటీ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్, సీఎం స్పెషల్ సెక్రెటరీ బి.అజిత్ రెడ్డి, హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్, మూసీ రివర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ అమ్రాపాలితో పాటు అధికారులు ఈ సమావేశాల్లో పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 7న చలో ఢిల్లీ

**తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యం**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అబ్బగోని అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7 నుండి 9 వరకు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ కులగణన కోసం ధర్నా చేపట్టినట్లు అబ్బగోని అశోక్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా అబ్బగోని అశోక్ గౌడ్ మాట్లాడుతూ జరగబోయే అత్యధిక శాతం ఉన్నటువంటి భారతదేశంలో బీసీ కులాల కు ఇంతవరకు వారి దమాష ప్రకారము బిసి జనగణన ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వాలు మారిన కులగన జరిపించకపోవడం సిగ్గుచేటని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఇప్పుడు ఉన్నటువంటి కేంద్ర ప్రభుత్వం బీసీ కురుల జరిపించకపోతే బీసీలు ఓట్లు వేయరని గుర్తుంచుకోవాలని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలు అందరూ ఢిల్లీలో జరగబోయే జంతర్ మంతర్ వద్ద బీసీ కులగణన కోసం ధర్నా కోసం రావాలని పిలువునిచ్చారు. చట్టసభలలో బీజీలకు వారి తమాషా ప్రకారం కేటాయించాలని, విద్య, వైద్య, రాజకీయ పరంగా తమకు చెందవలసిన వాటా ప్రకారం చెల్లించాలని లేనిపక్షంలో తమ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుందని అబ్బ గోని అశోక్ గౌడ్ తెలిపారు. అదేవిధంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వ్యవస్థాపకులు మేకపోతుల నరేందర్ గౌడ్ గారి ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లా అధ్యక్షునిగా రాజుల దేవి శ్రీనివాసుని నూతనంగా నియమించడం జరిగింది. తర్వాత శాలువాతో రాజుల దేవి శ్రీనివాసుని అబ్బగోని అశోక్ గౌడ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేశవ శివకుమార్ , తొండల రాములు, నాగుల సదానంద్ నిర్మల్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ రాజ్ వ్యవస్థ పూర్వ వైభవాన్ని తెస్తాం

**హుజూర్‌నగర్‌లో పంచాయతీ, అంగన్‌వాడీ భవనాలను ప్రారంభించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి**

హైదరాబాద్, జనవరి 21: తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మట్టంపల్లి మండలంలోని కాల్వపల్లి, దొనబండ, లాలి తండాల్లో పంచాయతీ, అంగన్వాడీ భవనాలను ప్రారంభించిన అనంతరం జరిగిన సమావేశాల సందర్భంగా మంత్రి మాట్లాడారు. మేళ్లచెరువు మండలం వేపలమాధవరం గ్రామం; మరియు హుజూర్నగర్ నియోజకవర్గంలోని చింతలపాలెం మండలంలోని రేపల్లె, ఎర్రగుంట గ్రామాల్లో ఆదివారం చింతలపాలెం మండలం పులిచింతల ప్రాజెక్ట్ కాలనీలో రూ.80 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.మాజీ ప్రధాని రాజీవ్గాంధీ ప్రవేశపెట్టిన 73, 74వ రాజ్యాంగ సవరణలకు అనుగుణంగా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల మూడంచెల వ్యవస్థకు పూర్వ వైభవం తీసుకురావడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఉత్తమ్కుమార్రెడ్డి అన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలో పీఆర్ఐ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని, గ్రామ పంచాయతీలకు నిధులు లేకుండా చేశారని, సర్పంచ్ల అధికారాలను తొలగించారని ఆరోపించారు. సంస్కరణల ముసుగులో తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం, 2018 గ్రామ పంచాయతీల ఆదాయాన్ని ఇతర అవసరాలకు మళ్లించింది. చాలా మంది సర్పంచ్లు తమ సొంత నిధులు లేక అప్పులు చేసి అభివృాఎద్ధి పనులు చేపట్టడంతో వేల కోట్లకు పైగా బిల్లులు చెల్లించలేదు. పర్యవసానంగా వందలాది మంది సర్పంచ్లు అప్పుల బాధతో సహా పలు కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచ్లు తమ బాధలను నిరసనల ద్వారా చెప్పుకోనివ్వలేదని, దీంతో పదే పదే అవమానాలు, ఆత్మగౌరవం దెబ్బతింటుందని వాపోయారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసే దిశగా అడుగులు వేస్తోందని ప్రజలు సంపూర్ణంగా సహకరించాలన్నారు.



సీఎం రేవంత్ వ్యాఖ్యలపై

# బీజేపీ ఖండన

**దాసోజు శ్రవణ్**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: అబద్ధాల పునాదులపై సీఎం రేవంత్ రెడ్డి అధికా రంలోకి వచ్చారని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ విమర్శించారు. దావో స్లో ముఖ్యమంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖడిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసేలా రేవంత్ మాట్లా డారని విమర్శించారు. కేటీఆర్పై రేవంత్ రెడ్డి దుర్మార్గమైన మాటలు మాట్లాడారని ఆగ్రహం వ్యక్తంచేశారు. హైదరాబాద్ తెలంగాణ భవన్లో పార్టీ నేత మన్నె క్రిశాంక్తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఐటీ ఎగుమతులను రూ.57 వేల కోట్ల నుంచి రూ.2 లక్షల కోట్లకు తీసుకెళ్లామన్నారు. ఐటీ రంగంలో 10 లక్షల ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. లోక్సభలో అదానీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. అదే అదానీతో రేవంత్ ఎంవోయూలు కుదుర్చుకున్నారని విమర్శించారు.

అదానీతో ఢిల్లీలో కాంగ్రెస్ కుస్తీ.. తెలంగాణలో దోస్తీ అన్నట్లు ప్రస్తుం పరిస్థి ఉందని చెప్పారు. రేవంత్ తెలంగాణను అదానీకి తాకట్టు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. ప్రధాని మోదీని కలిసిన తర్వాతే అదానీతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మోదీ తొత్తుగా పనిచేస్తున్న అదానీతో రేవంత్ దోస్తీ ఏందని ప్రశ్నించారు. రక్షణ రంగంలో అదానీకి అనుభవం లేదని రాహుల్ గాంధీ అన్నారని, తెలంగాణలో ఆయన డిఫెన్స్ పరిశ్రమలకు రేవంత్ అనుమతులు ఇస్తున్నారని చెప్పారు. దొంగలు దొంగలు దేశాలు పంచుకున్నట్లుగా అదానీ, రేవంత్ దోస్తీ ఉందని విమర్శిం చారు. అదానీ ప్రతిపాదనలను కేసీఆర్ తిరస్కరించారని గుర్తుచేశారు. గతంలో కేటీఆర్ హయాంలో చేసుకున్న ఒప్పందాలను కూడా ఇప్పుడు చేసుకున్నట్లు చెబుతున్నారని తెలిపారు. పెట్టుబడుల ప్రకటనల్లో కూడా రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారని ఎద్దేవాచేశారు. అబద్ధానికి, అహంకారా నికి నిలువెత్తు రూపం రేవంత్ రెడ్డి అని విమర్శించారు.

This is a public announcement for information purposes only and is not a prospectus announcement and does not constitute an invitation or offer to acquire, purchase or subscribe to securities. Not for release, publication or distribution directly or indirectly, outside India. Initial public offer of equity shares on the main board of BSE Limited ("BSE") and National Stock Exchange of India Limited ("NSE" and together with BSE, the "Stock Exchanges") in compliance with Chapter II of the Securities and Exchange Board of India (Issue of Capital and Disclosure Requirements) Regulations, 2018, as amended ("SEBI ICDR Regulations").

NOVA AGRITECH LIMITED

NOVA AGRITECH LIMITED

Our Company was incorporated as a private limited company under the provisions of the Companies Act, 1956 on May 9, 2007 at Hyderabad, Andhra Pradesh as "Nova Agritech Private Limited". The name of our Company was subsequently changed to 'Nova Agritech Limited", upon conversion into a public company, pursuant to a shareholders' resolution dated September 08, 2018. and a fresh certificate of change of name was issued by the Registrar of Companies, Hyderabad ("RoC") on September 24, 2018. For further details in relation to change in name and Registered Office of our Company, please see the section titled "History and Certain Corporate Matters" on page 221 of the red herring prospectus dated January 12, 2024 ("RHP" or "Red Herring Prospectus").

Corporate Identity Number: U01119TG2007PLC053901

Registered and Corporate Office: Sy.No.251/A/1, Singannaguda Village, Mulugu Mandal, Siddipet, Medak, Telangana – 502279; Tel: +91 84 54253446

Contact Person: Neha Soni, Company Secretary and Compliance Officer; Tel: +91 84 54253446; E-mail: ipo@novaagri.in; Website: www.novaagri.in

(Please scan the QR code to view the RHP)

OUR PROMOTERS: SURAKSHA AGRI RETAILS (INDIA) PRIVATE LIMITED, YELURI FAMILY TRUST, MALATHI S AND KIRAN KUMAR ATUKURI

INITIAL PUBLIC OFFERING OF UPTO [•] EQUITY SHARES OF FACE VALUE OF ₹ 2/- EACH ("EQUITY SHARES") OF OUR COMPANY FOR CASH AT A PRICE OF ₹ [•] PER EQUITY SHARE (INCLUDING A SHARE PREMIUM OF ₹ [•] PER EQUITY SHARE) ("OFFER PRICE") AGGREGATING UPTO ₹ [•] LAKHS (THE "OFFER") COMPRISING A FRESH OFFER OF UP TO [•] EQUITY SHARES AGGREGATING UP TO ₹ 11, 200.00 LAKHS BY OUR COMPANY (THE "FRESH OFFER") AND AN OFFER FOR SALE OF UP TO 77,58,620 EQUITY SHARES AGGREGATING UP TO ₹ [•] LAKHS BY NUTALAPATI VENKATASUBBARAO ( SELLING SHAREHOLDER) (AND SUCH OFFER FOR SALE OF EQUITY SHARES BY THE SELLING SHAREHOLDER THE "OFFER FOR SALE"). THE OFFER WOULD CONSTITUTE [•] % OF THE POST-OFFER PAID-UP EQUITY SHARE CAPITAL OF OUR COMPANY. THE "OFFER FOR SALE" AND TOGETHER WITH THE FRESH OFFER, THE "OFFER".

DETAILS OF OFFER FOR SALE BY THE SELLING SHAREHOLDER

| NAME OF SELLING SHAREHOLDER | TYPE | NUMBER OF SHARES OFFERED | AVERAGE COST OF ACQUISITION (INR ₹)* |
|---|---|---|---|
| Nutalapati Venkatasubbarao | Selling Shareholder | Up to 77,58,620 Equity Shares aggregating up to ₹ [•] Lakhs | 2.32 |

*As per the certificate dated December 26, 2023 issued by Statutory Auditor.

The Offer is being made through the Book Building Process in accordance with Regulation 6(1) of the SEBI ICDR Regulations.
• QIB Portion: Not more than 50% of the Offer • Non-Institutional Portion: Not less than 15% of the Offer • Retail Portion: Not less than 35% of the Offer

PRICE BAND: ₹39/- TO ₹41/- PER EQUITY SHARE OF FACE VALUE OF ₹2/- EACH
THE FLOOR PRICE IS 19.50 TIMES THE FACE VALUE OF THE EQUITY SHARES AND THE CAP PRICE IS 20.50 TIMES THE FACE VALUE OF THE EQUITY SHARES
THE PRICE/EARNINGS RATIO BASED ON DILUTED EPS FOR FISCAL 2023 AT THE FLOOR PRICE IS 11.93 TIMES AND AT THE CAP PRICE IS 12.54 TIMES
BIDS CAN BE MADE FOR A MINIMUM OF 365 EQUITY SHARES AND IN MULTIPLES OF 365 EQUITY SHARES THEREAFTER

PUBLIC NOTICE

Pursuant to the BSE Notice no. 20231212-49 and NSE circular NSE/CD/60336 dated January 19, 2024 respectively declaring January 22, 2024 as trading holiday, the Bid/Offer Opening Date for our Company has been now revised. The revised bid/offer programme is as follows:

REVISED BID/OFFER PROGRAMME
BID/OFFER OPENS ON TUESDAY, JANUARY 23, 2024
BID/OFFER CLOSES ON THURSDAY, JANUARY 25, 2024*

*Our Company and the Selling Shareholder may, in consultation with the BRLMs, consider closing the Bid/Offer Period for QIBs one Working Day prior to the Bid/ Offer Closing Date in accordance with the SEBI ICDR Regulations. UPI mandate end time and date shall be at 5.00 pm on the Bid/ Offer Closing Date.
This Public Notice is with reference to the Red Herring Prospectus ("RHP") read with the advertisements of the Price Band dated January 16, 2024 (the "Advertisements") in relation to the Offer. This notice shall be read in conjunction with the RHP, Advertisements including any statutory advertisements.

An indicative timetable in respect of the Offer is set out below:

| Event | Indicative Date |
|---|---|
| Last date of Submission of Application Form (other than Anchor Investors) i.e. on Bid / Offer Closing Date | Thursday, January 25, 2024 |
| Finalisation of Basis of Allotment with the Designated Stock Exchange | On or about Monday, Janaury 29, 2024 |
| Initiation of Refunds for Anchor Investors/ Unblocking of Funds from ASBA Account | On or about Tuesday, January 30, 2024 |
| Credit of Equity Shares to demat account of Allottees | On or about Tuesday, January 30, 2024 |
| Commencement of Trading of the Equity Shares on the Stock Exchange | On or about Wednesday, January 31, 2024 |

BOOK RUNNING LEAD MANAGERS

KEYNOTE
Keynote Financial Services Limited
The Ruby, 9th Floor, Senapati Bapat Marg, Dadar (W), Mumbai – 400 028
Tel: +91 22 6826 6000; E-mail: mbd@keynoteindia.net
Website: https://keynoteindia.net
Investor grievance e-mail: investors@keynoteindia.net
Contact person: Radha Kirthivasan/ Sunu Thomas
SEBI Registration No: INM000003606

BajajCapital
Bajaj Capital Limited
Mezzanine Floor, Bajaj House, 97, Nehru Place, New Delhi -110019, India
Tel: +91 11 4169 3000; E-mail: info@bajajcapital.com
Website: www.bajajcapital.com
Investor grievance e-mail: info@bajajcapital.com
Contact person: P. Balraj
SEBI Registration No: INM000010544

REGISTRAR TO THE OFFER

Bigshare Services Pvt. Ltd.
Bigshare Services Private Limited
Office No S6-2, 6th Floor, Pinnacle Business Park, Next to Ahura Centre, Mahakali Caves Road, Andheri (East) Mumbai – 400093, India
Tel: +91 22 6263 8200; Facsimile: +91 22 6263 8280
Email: ipo@bigshareonline.com
Investor grievance email: investor@bigshareonline.com
Contact Person: Jibu John; Website: www.bigshareonline.com
SEBI Registration Number: INR000001385

COMPANY SECRETARY AND COMPLIANCE OFFICER

Neha Soni
NOVA AGRITECH LIMITED
Sy.No.251/A/1.Singannaguda Village, Mulugu Mandal, Siddipet Medak Telangana - 502279
Tel: +(91) 84 54253446; E-mail: ipo@novaagri.in
Website: www.novaagri.in

Investors may contact the Company Secretary and Compliance Officer, the Book Running Lead Managers or the Registrar to the Offer in case of any pre-Offer or post-Offer-related grievances including non-receipt of letters of Allotment, non-credit of Allotted Equity Shares in the respective beneficiary account, non-receipt of refund orders or non-receipt of funds by electronic mode or other means.

All capitalised terms used herein and not specifically defined shall have the same meaning as ascribed to them in the RHP.

For NOVA AGRITECH LIMITED
On behalf of the Board of Directors
Sd/-
Neha Soni
Company Secretary and Compliance Officer

Place: Siddipet, Telangana
Date: January 20, 2024

NOVA AGRITECH LIMITED is proposing, subject to receipt of requisite approvals, market conditions and other considerations, to make an initial public offer of its Equity Shares and has filed a red herring prospectus dated January 12, 2024 with the RoC. The RHP is made available on the website of the SEBI at www.sebi.gov.in as well as on the website of the BRLMs i.e., Keynote Financial Services Limited at https://keynoteindia.net and Bajaj Capital Limited at www.bajajcapital.com, the website of the NSE at www.nseindia.com and the website of the BSE at www.bseindia.com and the website of the Company at www.novaagri.in. Any potential investor should note that investment in equity shares involves a high degree of risk and for details relating to such risks, please see the section titled "Risk Factors" beginning on page 29 of the RHP. Potential investors should not rely on the DRHP for making any investment decision but can only rely on the information included in the Red Herring Prospectus.

This announcement has been prepared for publication in India and may not be released in the United States. This announcement does not constitute an offer of securities for sale in any jurisdiction, including the United States, and any securities described in this announcement may not be offered or sold in the United States absent registration under the US Securities Act of 1933, as amended, or an exemption from registration. Any public offering of securities to be made in the United States will be made by means of a prospectus that may be obtained from the Company and that will contain detailed information about the Company and management, as well as financial statements. However, no offering of securities is being made in the United States.

CONCEPT

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 22 జనవరి 2024

suryaeditpage@gmail.com

# సంస్కృతి, నాగరికత, సభ్యతలను యుగయుగాలుగా నిలిపింది వేదం

## ఋగ్యజుస్సామాథర్వ వేదాల సారం-8



వనం జ్వాలా నరసింహారావు
80081 37012


'ఆలోచన మాత్రమే ప్రాణులలో మానవుడి విలక్షణత, విశిష్టత, మహోత్తత. మానవుడు తాను గెలిచాను అని అనుకున్నది, ఓటములకు ఒప్పుకున్నది, సాధించినది, సాధించనున్నది, సాధించలేనిది, వీటన్నింటికి యోని, మూలం ఆలోచనే. ఆలోచన అర్థం, అనర్థం అవుతున్నది. న్యాయం, అన్యాయం, సత్యం, అసత్యం, క్రమం, అక్రమం అవుతున్నది. జగత్తులకు కళ్యాణకరం, వినాశ కరం అవుతున్నది. అన్నింటికీ మూలం ఆలోచనే కదా! ఆలోచనే శాస్త్రం, విజ్ఞానం, సైన్స్, దృష్టి. చివరకు ఆలోచనే ఆలోచన. వేదం ఆలోచన మాత్రం కాదు. వేదం శాస్త్రాలకు తల్లి లాంటిది. తల్లి ఎంతమంది పిల్లల నైనా ఇవ్వగలదు. కాని, ఎందరు పిల్లలయినా ఒక తల్లిని ఇవ్వలేరు! మానవుడు వాస్తవాలపై జీవించడం లేదు. సృష్టి ప్రారంభమై కోట్ల సంవత్సరాలు దాటిపోయినది. ఇంత సుదీర్ఘ కాలంలో శాస్త్రం, సైన్స్, ఏదేదో కనుగొన్నానని మానవుడు విర్రవీగుతున్నాడు. కాని నాటి నుండి నేటివరకు మనిషికి 'జీవితం' అనే పదం కూడా అర్థం కాలేదు. అర్థం చేసుకొవడానికి ఎంతో కాలం పరుగులు సాగినవి. నేడు అవి ఆగినవి'.

'యాంత్రిక నాగరికత మనకు వర్తకం, వాణిజ్యం, వ్యాపారం లాంటి వాటిని ఎన్నింటినో నేర్పినప్పటికీ జీవించడం మాత్రం నేర్పలేదు. పోనీ నేర్పడం నిలిపి వేసినది అందాం. జీవితం అనేది గొప్ప విషయం. అది విలక్షణం, విశుద్ధం, విశ్వాత్మకం. బ్రతుకును గురించి తెలిసినవాడు లేడు. మనం గాలి వల్ల బ్రతుకుతున్నామా? నీటి వల్ల బ్రతుకుతున్నామా? కుటుంబం వల్ల బ్రతుకుతున్నామా? సమాజం వల్ల బ్రతుకుతున్నామా? ఏమో? ఏమిటో? ఏదో? అన్నింటి కలయిక, కూడిక, సమాహారం వల్ల బ్రతుకుతున్నామా? అట్లయితే మనం పోయినా అవి పోవడం లేదే? ఆధునిక సైన్స్ సామాన్యుడి ఆలోచనలను అంతమొందించింది. తాను చెప్పిందే నమ్మమన్నది. సామాన్యుడిలో సైన్స్ మూఢనమ్మకాలను కలిగించింది. ఎలా అంటే, నేటి సైన్స్ సైన్సుగా లేదు. సైన్స్ వ్యాపారమైంది. వాణిజ్యానికి ప్రచార సాధనమైంది. అది సామాన్యుడిని ముంచింది. ఆస్పత్రులే జీవితం అని భ్రమింప చేసింది. మనం ఆ భ్రమలోనే బతుకుతున్నాం'.

'మనిషి గాలి, నీరు, ఆహారం మీద మాత్రమే జీవించడం లేదు. అతడు 'విశ్వాసం' మీద జీవిస్తున్నాడు. విశ్వాసానికి హేతువు ఉండదని కాదు. కాని దాన్ని వెతకడానికి ఈ ముష్టి బతుకు చాలదు. వేదం విశ్వాసం. వేదం అపౌరుషేయం. భగవంతుడు ప్రసాదించినది. ఆ విశ్వాసమే ఈ జాతి సంస్కృతిని, నాగరికతను, సభ్యతను ఇన్ని లక్షల సంవత్సరాలు నిలిపి ఉంచినవి. అంత మాత్రాన అర్థం తెలిసికొనరాదను నియమం లేదు. జ్ఞానం సూర్య తేజం లాంటిది. దానిని మూసి వుంచే శక్తి ఎంతటి వారికీ లేదు'.

'వేద మంత్రంలో సంపద కొరకు వాయువును ఆరాధించమన్నాడు. వాస్తవానికి వాయువే కదా సకల సంపదలకు కారణం. వాయువు మాత్రమే కాకపోవచ్చును. వాయువు కూడా కావచ్చును. వాయువే అని ఒక పరిశీలన. మరో మంత్రంలో అపానములాను గురించి చెప్పాడు. పిండోత్పత్తికి అవి కారణం అంటున్నాడు. అదే సత్యమా? మరో మంత్రంలో దీర్ఘ రోగాలకు, చికిత్సకు వాయువే కారణం అంటున్నాడు. యోగవైద్యంలో చాలా వరకు శ్వాసను నియంత్రించే ప్రక్రియ వల్ల రోగం నివారించబడుచుతున్నది. జల చికిత్స లాంటివి ఆధునిక వైద్యంలో వున్నాయి. ఇది వాయు చికిత్స కావచ్చు. ఇది మాత్రమే చికిత్స అంటే అది వేరే విషయం. ఇంకో మంత్రంలో బలి గురించి చెప్పబడింది. బలి మానవుడి విశ్వాసం. అరిషడ్వర్గముల బలి జ్ఞాన మార్గం. మానవుడు తొలిగా నరబలితో ప్రారంభమైనాడు. బలి త్యాగానికి సంకేతమా? నరబలి నుండి నారికేళ బలి వరకు మనం ఎంత దూరం పయనించాం!!!'.

'వేదం ఏకవచనం. వేదం పవిత్ర విద్య అని అథర్వ వేదం, శతపథ బ్రాహ్మణం, తైత్తరీయ బ్రాహ్మణం చెపుతున్నాయి. అందువల్ల వేదం పవిత్ర విద్య అవుతున్నది. ఇక పోతే, వేదాః అంటే వేదములు. ఇది బహువచనం. వేదాలు నాలుగు. అవి ఋగ్వేద, యజుర్వేద, సామవేద, బ్రహ్మవేదములు. బ్రహ్మవేదానికే అథర్వణ వేదం అని పేరు. వేదాలు: సంకల్పం, రహస్యం, బ్రాహ్మణాలు, ఉపనిషత్తులు, ఇతిహాసాలు, వ్యాఖ్యానాలు, పురాణాలు, స్వరాలు, సంస్కారాలు, నిరుక్తాలు, అనుశాసనాలు, అనుమార్జునాలు, వాక్కు, వాక్యం సహితంగా నిర్మించబడినాయి. వేదాలు ప్రజాపతి సంబంధాలు. ప్రజలను సృష్టించి పోషిస్తున్నాడు కాబట్టి ప్రజాపతి అయినాడు.



ప్రజాపతి సృష్టిస్తున్నాడు, పోషిస్తున్నాడు. ప్రజాపతి ఏ ఒక్కడూ కాదు. 39 రకాల సృష్టి, స్థితులకు కారణభూతుడు. ఇది సత్యం. దీనికి తిరుగులేదు. సమస్తం ప్రజాపతి. సమస్తం సృష్టిస్థితి కారణం. అందుకే ప్రజాపతి అపరిమితుడు అవుతున్నాడు. ప్రకృతికి, పరమాత్మకు పరిమితి లేదు. వారు అపరిమితులు. ప్రజాపతి సమస్తం. వేదం సమస్తం. అనంతం. అపరిమితం'.

'మానవుడికి తెలియపరచింది వేదం. తెలియటమే జ్ఞానం. జ్ఞానం సాపేక్షం. ఒకసారి తెలిసిందాన్ని తిరిగి చెప్పడం జ్ఞానం కాదు. అది పునరుక్తి. పునరుక్తులు జీవితంలో తప్పవు. అంతమాత్రం చేత పునరుక్తి జ్ఞానం కాబోదు. ఒకనాడు నరుడికి అన్నం అంటే ఏమిటో తెలియదు. అన్నాన్ని వేదం తెలియపరిచింది. అప్పుడు అది జ్ఞానం అవుతుంది. అన్నం తెలిసిన తరువాత చెప్పడం జ్ఞానం కాదు. అలాగే వస్త్రం, కుటుంబం, బంధుత్వం, గ్రామం, రాజ్యం. వీటిని అన్నింటినీ వేదమే తెలిపింది. తెలియక ముందు అది జ్ఞానం అవుతుంది. వేదం అవుతుంది. సత్యస్వరూపుడైన పరమాత్మ మానవుడికి ఏనాటికీ అందడు. కాబట్టి భగవంతుడి గురించిందంతా జ్ఞానం అవుతుంది. సత్య స్వరూపాన్ని దర్శించడానికి నిత్యం జరిగే అన్వేషణ జ్ఞానం అవుతుంది. పరమాత్మ అనంతం. అంతంగల నరుడు అనంత బ్రహ్మను దర్శించజాలడు. అందుకే అన్వేషణ, అన్వేషణ. అన్వేషణే జ్ఞానం! అదే వేదం!!! మానవుని లౌకిక, పారలౌకిక, ఆధ్యాత్మిక విషయాలన్నింటినీ వేదమే ప్రవచించింది'.

'పరమాత్ముడు పరిపూర్ణంగా ఎవరికీ అవగతం కాడు, దర్శనం ఇవ్వడు. నిత్యాన్వేషణ వల్ల భగవంతుడు అంశామాత్రం గోచరిస్తాడు. ఆ విధంగా అంశామాత్ర లబ్ధులు వారి వారి దశలను బట్టి సాధువులు, యతులు, తపస్వులు, మహాత్ములు, అవతారాలు అవుతున్నారు. వీరే మునులు, ఋషులు, మహర్షులు అవుతున్నారు. అజ్ఞానులు వారినే పరమాత్మగా భావిస్తున్నారు. ఆరాధిస్తున్నారు. అలాంటివారు అంశామాత్ర పరమాత్మను ఆరాధిస్తున్నారు! మహర్షులు, మహాత్ములు నిస్వార్థులు, నిష్కల్మషులు. తేజోమూర్తులు. వారు వేద మంత్రాలను దర్శించారు. మానవ జీవితాన్ని సమున్నతం చేయడానికి కృషి చేశారు. వారు అనేక సంస్థలను, ఆచారాలను, సంప్రదాయాలను ఏర్పరిచారు. వారి దివ్వెలవలె తమను తాము కాల్చుకున్నారు. లోకాలకు నిత్యకాంతులను ప్రసాదించారు. వారు సూర్య చంద్రుల లాంటివారు. పర్వతముల లాంటివారు. నదుల లాంటివారు. వృక్షముల లాంటివారు!'.

'ప్రకృతి ప్రాణులకు సర్వస్వం అందిస్తుంది. వారి నుంచి ఏదీ ఆశించదు. అది అందుకున్న దానికి వెల ఇంతలు తిరిగి ఇస్తుంది. అందుకే మనం జీవిస్తున్నాం. అయితే, మహాత్ములు, మహర్షులు, మహా పురుషులు ఉన్న సమాజంలోనే నీచులు, నికృష్టులు, స్వప్రయోజనపరులూ ఉంటారు. ఈ స్వప్రయోజనపరులు సమాజం సంతాన్ని తమకోసం వాడుకుంటారు. జనం వారినే నమ్ముతారు. ఈ నీచులు మహర్షులు, మహాత్ములు ఏర్పరచిన సంస్థలను, ఆచారాలను, సంప్రదాయాలను దిగమ్రింగుతారు. వాటి స్థానంలో ఆత్మ కోల్పోయిన గాజు బొమ్మల్లాంటి ఆచార సంప్రదాయాలను కల్పిస్తారు. తమవే నిజమైనవని నమ్మిస్తారు. జనం ప్రాణం ఉన్న రూపాలను విడుస్తారు. ఈ స్వప్రయోజనపరులు, నీచులు అనాదిగా సమాజాన్ని మోసగిస్తున్నారు'.

'వేదం ఏనాటిది? ఎన్నడు మొదలైంది? వేదం అనాగరిక మానవుని కాలం నుంచి నిర్మలంగా, నిష్కల్మషంగా ప్రవహించింది. మనిషి మనసు మలినాన్ని దూరం చేసింది. మానవుని దైవత్వపు అంచులకు కొనిపోయింది. స్వప్రయోజనపరులకు వేదం లెక్కలోనిది కాదు. వారు వేదాన్ని వేలం వేయగలరు. తాము చెప్పిందే వేదం అని నమ్మించగలరు. నమ్మించారు కూడా. దొంగ వేదాలు సృష్టించారు. అందుకే "విస్సన్న చెప్పిందే వేదం" అన్న సామెత వచ్చింది. వేదం అలాంటి గందరగోళంలో ఉన్నప్పుడు వ్యాసభగవానుడు అవతరించాడు. వేదానికి కలిగిన ఈ దుస్థితిని చూచాడు. దుఃఖించాడు. అంతటితో చాలించలేదు. వేదాన్ని పరిష్కరించడానికి ఉపక్రమించాడు. అంతటి దుస్థితి నుంచి నిజమైన వేదాన్ని వెలికి తీయడం సామాన్యం కాదు. రాళ్లలో వజ్రాన్ని వెతకడం లాంటిది!'

'వ్యాసభగవానుడు ఒక మహత్తర కార్యానికి పూనుకున్నాడు. మానవ కల్యాణం కోసం మహా యజ్ఞాన్ని ప్రారంభించాడు. అప్పుడు ఆ మహర్షికి ఎన్ని సమస్యలు ఎదురైనాయో! ఎందరు వైరులు ఎదురైనారో! ఎందరిని ఎదిరించాల్సి వచ్చిందో? ఇదంతా ఎందుకు? వ్యాస భగవానుడికి స్వార్థం లేదు. స్వప్రయోజనం లేదు. కేవలం మానవ కళ్యాణానికే వేదాలను పరిష్కరించ పూనుకున్నాడు. వ్యాసమహర్షికి ఎన్ని వందల వేల విద్వత్ శిష్యులో! ఒక మహావటం కాదు, పంచవటి. ఆ నీడన వ్యాసభగవానుడు ఆసీనుడు. అతడు చంద్రుడు. అతని శిష్యులు వేనవేల నక్షత్రాలు! ఒక్కొక్కరి ముందు తాళపత్ర రాశి! శిష్యుల వేదాధ్యయనం. తొలుతగా వారు పరిష్కరిస్తున్నారు. వారు వ్యాసుడికు అందిస్తున్నారు. వ్యాసమహర్షి నిశితంగా పరిశీలిస్తున్నారు. వేదం కానిదాన్ని ఒకవైపు విసురుతున్నారు. వేదాన్ని తనదగ్గర భద్ర పరుస్తున్నారు. వ్యాసుని పక్కన ముని శిష్యులు వేదపు ప్రతులను సిద్ధం చేస్తున్నారు! ఎంతటి నిమగ్నత! ఎంతటి ధ్యానం! ఎంతటి మౌనం! ఎంత నిశ్శబ్దం! (ఇది రచయిత దాశరథి రంగాచార్య ఉహా చిత్రం)'.

'వ్యాసమహర్షి నిర్వహించిన మహత్కార్యాన్ని తలుచుకుంటే వళ్లు జలదరిస్తుంది. అందరు ఋషులు, అందరు మునులు, అందరు కవులు, అందరు యోగులు తమ జీవితాలను దివ్వెలను చేసినారు. తాము తిమిర బాధలను అనుభవించారు. లోకాలకు వెలుగు ప్రసాదించారు! మనిషి జీవితాన్ని ఆదర్శం వైపు నడిపారు. మానవుడిలో దైవత్వాన్ని వెలికి తీశారు! వారి నిరంతర యజ్ఞం, యత్నం, ప్రయత్నం వల్లనే మనం ఇంకా మనుషులుగా ఉన్నాం. నదీనదాలు, పర్వతాలు, వృక్షాలూ, మనకు ఎంతో ఉపకారం చేస్తున్నాయి. వాటివల్లనే మనం జీవిస్తున్నాం.

'ఈ నాటి యంత్రయుగపు నరరాక్షసుల ప్రయత్నాలు నాటి వేదవ్యాసుడి వేద పరిష్కార మహాత్కార్యంలో ఎదురై ఉండవచ్చు. వేదం మానవుడికి సమస్తం నేర్పింది. మానవుడు కొన్నింటినే నేర్చాడు. వాటిని అలవాటుగా, ఆచారంగా చేసుకున్నాడు. వ్యాసభగవానుడు అందరినీ ఎదిరించాడు. కలుపు వేదాన్ని, చీడ వేదాన్ని, నకిలీ వేదాన్ని, దొంగ వేదాన్ని సాహసోపేతంగా తొలగించాడు. అందుకే అతడు వ్యాసభగవానుడు అయ్యాడు. వ్యాసుడిది అవతారం. అతడు భగవానుడు. అతడు నారాయణుడు. అతడు మనకు అక్షయ సంపద ప్రసాదించాడు. వ్యాసుడు వశిష్టుడి మునిమనుమడు. శక్తికి పౌత్రుడు. నిష్కల్మషుడు. పరాశరుడి పుత్రుడు. శ్రీశుకుడి తండ్రి. తపోధనుడు'.

'మనకు ప్రస్తుతం లభిస్తున్నవి నాలుగు వేద సంహితలు. అవి, ఋగ్వేద, కృష్ణ యజుర్వేద తైత్తిరీయ, సామవేద, అథర్వవేద సంహితలు. వ్యాసభగవానుడు కృపావాత్సల్యములు గలవాడు. తీరికలేని అజ్ఞాన సంతతి రానున్నదని గ్రహించినాడు. ఏకవేదాన్ని నాలుగుగా నిర్మించాడు. తరగని సంపదను కలిగించేది సంహిత. సంహిత వర్గ సంయోగం. వేదం లోని కొంత భాగమే శాస్త్రం. సంధించబడినది. దీన్నే మనం ఇప్పుడు సంకలనం అంటున్నాం. వేదం రామాయణం, భారత, భాగవతాదుల లాంటిది కాదు. అది ఒక కవి రచించనది కాదు. కావ్య, ఇతిహాస, పురాణాల లాగా నిరంతర కథాగమనం ఉండదు. వేదం సంహిత మంత్రాల, సూక్తాల కూర్పు మాత్రమే. వేదం అపౌరుషేయం. అంటే నరుడు చెప్పింది కాదు. ఋషులు మంత్రాలను, సూక్తులను దర్శించారు. వారు కర్తలు కారు, ద్రష్టలు. స్మర్తలు మాత్రమే. కనుగొని గుర్తుంచుకున్నవారు. ఎన్ని యుగాలుగా ఎందరు ఋషులు వేదాలను దర్శిస్తున్నారో? చెప్పడం అసాధ్యం. భారతీయులకు కాలం అనంతం, బ్రహ్మ, పరమేశ్వరుడు. ఇవేవి మానవ కొలతలకు అందవు'.

**(డాక్టర్ దాశరథి రంగాచార్య వేద సంహితల ఆధారంగా)**


## "రామాయణ పంచ తత్వం"



"రామాయణ పంచ తత్వం"
నేల పై అరణ్య మార్గమున
నడిచాడు రామయ్య!
వాయు పుత్ర హనుమతో
సీతమ్మ జాడ తెలిసింది!
జల మార్గమున
లంక చేరే శ్రీరాముడు !
అగ్ని బాణంతో రావణుని
సంహరించే రాముడు!
ఆకాశ మార్గంలో అయోధ్య చేరిరి
సీతారాములు!!
ఈ పంచ తత్వమే
రామావతారం!!

**కమలేకర్ శ్యామ్ ప్రసాద్ రావు**
**9441076632**

## బొమ్మ బతుకు



నువ్వొక మట్టిబొమ్మవి
నీకు జీవమున్నా%శా
%ఏ వర్షపు చినుకో సునామిగా
మారి నిన్ను తోలుకొని పోవచ్చు
నువ్వొక మైనపు బొమ్మవి
ఎప్పుడైనా కాలం కాటువేస్తే
కరిగిపోయే నాజూకు బొమ్మవి
నువ్వొక గాజుబొమ్మవి
బతుకు చేజారితే ముక్కలయ్యే
అందాల బొమ్మవి %శా
%నువ్వొక మాంసపు ముద్దవి
కొవ్వు ఎక్కువైనా, తక్కువైనా
పుటుక్కున పులిసిపోయే
మనిషి బొమ్మవి అయినా ఎందుకు
ఈ%శా%హంగు, ఆర్భాటాల మాయా
ప్రపంచం
ధన, మోహ, కీర్తి కాంక్షలు ?
ఆకలి వెనక ఆర్తనాదాలు
కనిపించవు, వినిపించవు
నీ ఆకలే నీకు ముఖ్యం
నువ్వొక బొమ్మవే అయినా...!

**న్యాలకంటి నారాయణ**
**9550833490**

## నగరం నడిబొడ్డున



సూర్య కిరణాలు తాకి
భూమి పచ్చగా చిగురులు
తొడుగుకుంటుంది.
చూపుడేలు దారిలో
జ్ఞానం వికసిస్తుంది.
ముళ్ళబాటలుజి
ఆ కాళ్ళ నడకకై పువ్వులు
పరుచుకుంటాయి.
పురాతన శబ్దాలు
చెవులు రిక్కించి
నూత్న సంగీతాన్ని
స్వాగతిస్తాయి.
ఉత్తర, దక్షిణ
వింధ్య పర్వతాలపై
సమతా రాగాలు పూస్తాయి.
దేశదేశాల రాజ్యాంగాలు
నీ తర్వాతే అని చెప్తున్నాయి.
ఎవరెస్టు కూడా
నీ త్యాగం ముందు మోకరిల్లి
కాశ్మీర్ పూల సుగంధపు
అత్తర్లు జల్లుతు%శీ%ది.
ప్రపంచ గ్రంథాలయాలముందు
నీ అక్షరాలు చరిత్రయ్యాయి.
తూర్పు, పడమర
ఉత్తర, దక్షిణ దిక్కులన్నీ
నీ చూపుడేలులో నడుచుకుంటున్నాయి.
ఇప్పుడు నీ రాకతో
నగరం నడిబొడ్డున
ఓ చైతన్య జ్వాలా శిఖర%శీ
%ప్రజ్వల కాంతులీనుతుంది.

**తంగిరాల. సోని. 96766 09234**

### పాలమూరు సాహితి అవార్డు - 2023

## కవితా సంపుటాల ఆహ్వానం

తెలుగు సాహిత్యంలో ఉత్తమ వచన కవిత్వాన్ని ఆవిష్కరిస్తున్న కవులకు ప్రతి సంవత్సరం పాలమూరు సాహితీ అవార్డులను ప్రదానం చేస్తున్న సంగతి సాహితీవేత్తలందరికి తెలిసిందే. గతంలో ఈ అవార్డులను ప్రముఖ కవులు డా.రాధేయ, డా. కాసుల లింగారెడ్డి, డా. పెన్నా శివరామకృష్ణ, కందుకూరి శ్రీరాములు, అంబటి నారాయణ, ఎస్.హరగోపాల్, కోట్ల వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, చిత్తలూరి సత్యనారాయణ, తగుళ్ళ గోపాల్, డాక్టర్ జెల్ది విద్యాధర్ రావు లు ఈ పురస్కారాలను అందుకున్నారు. ఈ పురస్కారం కోసం 2023 సంవత్సరంలో ముద్రితమైన వచన కవితా సంపుటాలను మాత్రమే మూడేసి ప్రతులను పంపించాల్సిందిగా కోరుతున్నారు. కావున కవులు తమ ప్రతులను డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్, ఇ.నం. 8-5-38, టీచర్స్ కాలని, మహబూబ్ నగర్ - 509001, తెలంగాణ రాష్ట్రం అనే చిరునామాకు జనవరి 31 లోపున పంపాలని ఆయన కోరారు. బహుమతి పొందిన ఉత్తమ వచన కవితా సంపుటికి రూ.5,116/- నగదు బహుమతితో పాటు జ్ఞాపికను అందజేస్తారు.

- డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ , వ్యవస్థాపకులు, పాలమూరు సాహితి అవార్డ్, మహబూబ్ నగర్ - 509001, 9032844017

## "నక్షత్రకోట" బాలల కథలు

పిల్లలకు కథలు అంటే చాలా ఇష్టం. ఒక చక్కటి నీతిని కథల రూపంలో చెబితే ఆసక్తిగా వింటారు. జంతువులు, పక్షులతో కూడిన కథలంటే ఇంకా ఆసక్తి చూపెడతారు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబంలో పెద్దలు చెప్పే కథలు నేడు లేకుండా పోయాయి. ఎందుకంటే అన్ని వ్యక్తిగత కుటుంబాలు నేడు .పిల్లలకు కథలను చెప్పేవారు లేరు, అందుకే వినాలని శ్రద్ధ కూడా లేకుండా పోయింది .ఆ లోటును బాల సాహిత్యకారులు తీరుస్తున్నారన్నడంలో ఎంతమాత్రము సందేహం లేదు .ఏదో ఒక విధంగా మంచినీతిని, సందేశాన్ని అందించడానికి కవులు రచయితలు పూనుకోవడం హర్షించదగ్గ విషయమే ." మొక్కై వంగనిది , మ్రానై వంగుతుందా!" అన్నట్లు బాల్యంలోనే పిల్లలను భావి భారత పౌరులు తీర్చిదిద్దాలంటే ఇలాంటి నీతి కథలు చదవాల్సిందే. అలాంటి కోవలోకి చెందిన కవి రచయిత బైతి దుర్గమ్ గారు రాసినటువంటివి "నక్షత్ర కోట బాలల కథలు"

"మారాజు మహాత్ముడు" అనే కథలో ప్రభువు ప్రజల మధ్యలోనే ఉంటూ , చక్కటి పాలన చేస్తూ, ప్రజలను కన్న బిడ్డల్లాగా, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటేనే గొప్ప రాజు అనే విషయ%శీ% చక్కగా వివరించారు .ఎవరి పనులు వారే చేసుకోవాలి, ఇతరులపై ఆధారపడొద్దు, ఆడంబరాల కు పోవద్దు అనే నీతి ఈ కథలో రచయిత తెలియజెప్పినాడు.



"మాస్టారు ఇచ్చిన ప్రేరణ' కథలో మద్యం సేవించవద్దు, మద్యపానం వల్ల ఎన్నో కుటుంబాలు కష్టాల పాలవుతున్నారని, రఘుపతి మాస్టారు పాత్ర ద్వారా ప్రజల్లో మార్పు తీసుకువచ్చిన విధానం బాగుంది., స్వచ్ఛంద సంపూర్ణ మద్య నిషేధం ఆ ఊరిలో, అమలులోకి తీసుకు రావడం , ఎవరి పనులు వారే చేసుకుంటున్నారు ఇది గొప్ప మార్పు . చక్కటి సందేశాత్మక కథ.

మరొక కథ" అసలైన నీటి దొంగలు". ఇందులో "కలిసి ఉంటేనే కలదు సుఖం" అనే చక్కటి నీతి ఉన్నది . ఇరు గ్రామాల మధ్యన ఉన్న గొడవలను మూడో గ్రామం ఎలా ఉపయోగించుకుందో అనుభవ పూర్వకంగా తెలుసుకోవడం, కలిసి ఉండడం ద్వారా ఇరువురికి లాభం జరుగుతుందనే గొప్ప విషయాన్ని రచయిత ఈ కథ ద్వారా తెలిపాడు.

మరో కథ "మిల్కీ లక్కీ". ఇందులో చిరుజల్లులతో మొదలైన వర్షం కుండపోతగా కురిసింది. విద్యార్థులు సమయానికి సహాయం చేయడం వలన 50 మంది రైతుల దాన్యం తడవలేదు. రైతులు విద్యార్థులకు కృతజ్ఞతలు చెప్పారు. దీని ద్వారా విద్యార్థులకు "సామాజిక సేవా అవసరం" అనే విషయాన్ని చక్కగా వివరించారు. రచయిత బైతీ దుర్గమ్ గారికి ప్రత్యేక అభినందనలు.

మరొక చిట్టి కథ "నిజాయితీ" నేటి కాలంలో నిజాయితీపరులు ఎవరూ లేరు. అందరూ స్వార్థపరులే. భూమయ్య నిజాయితీ తనను కాపాడింది ,తన భూమిని తనకు దక్కేలాగా చేసింది. అందుకే "నిజాయితీయే శ్రీరామరక్ష" అనే మంచి విషయాన్ని అందరూ తెలుసుకునే విధంగా, కథను రాసిన విధానం చాలా బాగుంది.

"కోతి రాయబారం" కథలో "మొక్కలు నాటండిబి చెట్లను పెంచండి .పర్యావరణాన్ని రక్షించండి భవిష్యత్తు తరాలకు బంగారు బాటలు వేయండి"అనే చక్కటి సందేశాత్మకమైన కథను రచయిత ఆసక్తిగా వివరించడం చాలా బాగుంది.

బాడల కోసం మరెన్నో కథలు బైతి దుర్గమ్ గారి కలం నుండి జాలు వారాలని కోరుకుంటూ, ఈ సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలియజేద్దాం

ఇలా ప్రతి ఒక్క కథలో చక్కటి నీతి ఇమిడి ఉంది. ఇందులో ఇంకా మీకు నచ్చిన గొప్ప మనిషి, కోడూరు బడి బికొలువుల గుడి ,పుణ్యకార్యము, రాములు సార్ బడి, లాంటి కథలు కూడా సందేశాన్ని తెలియజెప్పినవే . 14 కథలను "నక్షత్ర కోట బాలల కథలు"గా సంపుటిగా తీసుకురావడం అభినందనీయమే. ఈ పుస్తకం ప్రతి విద్యార్థి చేతిలో ఉండాల్సినదే .ఈ కథలు ప్రధాన పత్రికలలో ప్రచురించబడినవే. పుస్తక ముఖ చిత్రం బాలలతో అందంగా నక్షత్ర కోటకు తగ్గట్టు నక్షత్రాలతో ఆకర్షణీయంగా ఉంది పుస్తకంలోని మొత్తం పేజీల సంఖ్య 40 .పుస్తకం ధర 50 రూపాయలు

పుస్తక ప్రతులకు: బైతి తార , గ్రామం: రాముని పట్ల , మండలం: చిన్నకోడూరు, సిద్దిపేట జిల్లా..... :9959 00 7914

**పుస్తక సమీక్షకులు .. యాడవరం సహస్ర గౌడ్**
**9441762105**

## ఉన్ముక్తి

కసిరే కాలంతో నీకేం పని
కాలమే లేదనుకొని
ప్రవహిస్తే సరి కాదు
లెక్క తేలాలి
కట్టాలి ప్రతిదానికి
తెలియాలి అంతు
మధ్యలో ప్రయాణం
మంట కలుపుకుంటివి
రాత్రంతా పగలంతా
ఒకటే అరుపులతో
సాగతీతలే నీ వ్యధలకు మూలం
మనుషులలో మనుషుల ఆటలు
వాడు మనవాడేనా ఆమె మనలాగేనా
కళ్ళు కళ్ళు యుద్ధాలు చేసుకొంటాయి
పట్టించుకోకుండా పోతుంటాయి
వినమ్రత గౌరవము లేదు
మన చేతుల్లో మనవైన ఆయుధాలు
లాగడానికి తోయడానికి
వేలాడడానికి ఆక్రమించడానికి
విశ్వాసాన్ని కబళించాలని సంధిస్తే
చివరి రోజులు ఆపద స్థితి
అప్పుడు కాస్తా మొలకెత్తుతావు
విషాదంగా
విస్తారంగా చదువుంటావు కాబట్టి
క్షణికాల్లో వెలుగుతుంది జీవన్ముక్తి
అందమైన కల ఒకటి
ఎప్పుడూ మిగిలిపోయింది వెనకాతల
అది ఎప్పటికీ సమాంతరంగా రాదు
మనల్ని కావలించుకోదు
అందుకే అది అందంగా ఉంటది
గామోసు
ఇక వెంటాడే లెక్కల కాలం నీ ఎదపై
కూర్చొని
నిన్ను అటూ ఇటూ మసిలేటట్లు
మనసుకు పట్టనట్టు
విసుగు గొలిపేటట్టు
భరించలేనట్టు చేసి
నలిపి నలిపి ఊపిరిని మింగేస్తది
బహు దుర్భరంగా..

**- రవీర్ , 9603245215**

## యుగానికి ఒక్కడు

స్వాతంత్ర పోరాటంలో ఎందరో మహానుభావులు
రాజ్యాంగ రచనలో ఎందరో మహానుభావులు
అందరిలో మేటి అందరిలో మహా మేధావి
అందరిలో మహా దేశభక్తుడు
భరతమాత కన్న ముద్దుబిడ్డ
అలుపెరుగని సంఘసంస్కర్త
స్వతంత్రం వచ్చి ఎనిమిది దశాబ్దాలవుతున్న
మరువలేనిజి మరపురాని
వ్యక్తిగా ఘనకీర్తి
అయనే మన బాబా సాహెబ్ అంబేద్కర్
పుట్టింది ఒక కుగ్రామం
అనుభవించిన అంటరానితనం
మహర్ కులంలో పుట్టిడమే మహాపాపం
పాఠశాల బయట కూర్చోపెట్టిన అమానవీయం
ఆనాటి దేశ పరిస్థితిని చేసింది బహిర్గతం
కులాల కుంపటి రాజేసింది
కొందరి సంకుచిత మనస్తత్వం
ఉన్నవాడు లేనివాడు అనే తారతమ్యం
మూఢ నమ్మకాల విషవలయం
బాబా ఆలోచించాడు కర్తవ్యం
బరోడా మహారాజు అందించాడు ఆపన్న హస్తం
విదేశాలలో విద్యాభ్యాసం
భారత్ కు తిరుగు ప్రయాణం
హరిజనులకు బడుగు వర్గాలకు దిశానిర్దేశం
అంతులేని పోరాటం వల్ల సిద్ధించిన స్వతంత్రం
న్యాయశాఖ మంత్రిగా బాబా ప్రమాణస్వీకారం
రాజ్యాంగ రచనకు శ్రీకారం
వెనుకబడిన వర్గాల హక్కుల
పరిరక్షణకు బిగించాడు నడుం
వెనుకబడిన వారిని ఆదుకోవాలనే ఆరాటం
మెదడుకు పదును పెట్టిన వ్యక్తిత్వం
ఆర్థిక ప్రగతికి చుట్టాడు శ్రీకారం
అరవై దేశాల రాజ్యాంగాలను పరిశోధించిన
అనుభసారం
ఆఖరుకు తయారయింది మహా ఉద్గ్రంథం
అదే భారతరాజ్యాంగంఅదే జనవరి 26
అదే రిపబ్లిక్ దేస్వాతంత్ర్యం నుంచి పూర్తి
స్వాతంత్ర్యం స్వేచ్ఛ మన స్వంతం
ఈనాడు భారతదేశం
ప్రపంచ పటంలో గొప్పదేశం
ఈనాడు చూస్తున్న భారతదేశం ప్రగతి పథం
ఆర్థిక పురోగమనం రాజకీయ ప్రయోజనం
ఏనాడో బాబా వ్యూహం
ఈనాడు నీవు నేను నిలిచిన సంఘం
ఒకేఒక్కడుయుగానికి ఒక్కడు
భారతమాత నీవు కన్న ఈ రత్నం
ఎందరికో ఆదర్శం

**అరుణ డేనియల్, 9000606889**

## శ్రమజీవుల ముఖంలో చెమట బిందువులు..!!



కాలానికి కాపు కాస్తున్న కవితా సౌధం నిర్మించేందుకు
అక్షరాల రాళ్లు ఎత్తుకున్న మొయ్యాలనే ఆశతో
వైపరీత్యాలు అడుగడుగునా వస్తూనే వున్నాయి
వేడి దాహంతో మనసులో వెన్నెల పందిళ్లు వేస్తున్నా..

తప్పటడుగుల్లో భావపు లయబద్దలు దొరకడం లేదు
ఉగ్రంధాల సారం మనసుకు అందడం లేదు
బడుగు జీవి వేదనకు అక్షర శిల్పం కనిపించదు
కవితా సౌందర్యం నేలపైన మురిపించడం లేదు..

శ్రమ జీవి ముఖంపై చెమట బిందువుల మచ్చలే
కమ్మని వాసనల అత్తరు తనువుకు రుచించదు
చేతికి కాసిన చర్మపు కాయల సౌందర్యం తప్ప
శరీరానికి కప్పిన మట్టి మరకల రూపమే ఉంటుంది..

దగా పడ్డ చేతివృత్తుల్లో మట్టి కుండలు బద్దలయే
కార్పొరేట్ కబంధహస్తాలలో నా దేశం మిగిలిపోయే
వైకుంఠపాళి ఆటలో కర్కోటకుడు మింగితే
గ్రామాల భవితవ్యం నిచ్చెనలు ఎలా చేరుకుంటాయి..

స్వాతంత్ర్య స్ఫూర్తికి చేనేత వస్త్రంగా ధరించే
రాట్నం బతుకులు రంగులు వెలసి వాపోయే
జాతీయ జెండా ప్లాస్టిక్ అవతారం ఎత్తి నవ్వుతుంటే
ముతక గుడ్డ మెడకు ఉరి లాగా నేడు బిగిస్తుంది..

ప్రజాస్వామ్యం గోలలో సామాన్యుడి గోడు చూడరు
అధికార దాహంలో విషవాయువులు చేరిపోతే
రాజరికం పోయినా ఆ దర్పం మాత్రం నిలిచింది
మనుషులను చీలిస్తూ రాజకీయం మనుగడ
సాగిస్తోంది..

ముగింపు లేని వాక్యంలా కదులుతుంది నా ఆవేశం
జ్వాలలా మండుతుంది నిత్యము నా మనసు
కోపంలో వివేకం కోల్పోయి పిచ్చి రాతలు రాస్తున్నాను
ఇది కవిత్వము కాదో తెలియదు నా బాధలు మాత్రమే..

**కొప్పుల ప్రసాద్**
**9885066235**

# ఏఐ కవచ్‌తో సైబర్ సెక్యూరిటీని ఇస్తున్న షార్క్ ట్యాంక్ ఇండియా



సైబర్ సెక్యూరిటీ రంగంలోకి షార్క్ ట్యాంక్ ఇండియా అసాధారణమైన సైబర్ మోసం కట్టడి చేసే పకరయదకనిలు ఆరంభించారు ప్రత్యూష, పరిశ్రమలో మార్గదర్శకంగా నిలిచిన మహిళ, మైక్రోసాఫ్ట్, సిస్కో, పాలో ఆల్టో నెట్వర్క్స్, జ్స్కేలర్ మరియు అకామై వంటి టెక్ దిగ్గజాలలో వివిధ బాధ్యతలను నిర్వహించి, చివరిగా ఏఐ కవచ్‌ఏఐను స్థాపిస్తుంది. ఆమె కేవలం 1.25% ఈక్విటీ కోసం రూ. 50 లక్షలు కోరుతూ షార్క్ ట్యాంక్ ఇండియా 3 యొక్క తదుపరి దశలోకి అడుగు పెడుతూ, ప్రత్యూష ఆవిష్కరణ మరియు స్థితిస్థాపకతతో గుర్తించబడిన దూరదృష్టి మార్గాన్ని ఆవిష్కరించింది. షార్క్స్ అమన్ గుప్తా మరియు పెయూష్ బన్సాల్ దృష్టిని ఆకర్షిస్తూ, ఆమె పేటెంట్ పొందిన సొల్యూషన్ను పిచ్ చేస్తున్నప్పుడు పరిసరాలు ఉత్సాహభరితంగా మారాయి, వినీతా సింగ్ మరియు రాధికా గుప్తా ఆమె వ్యవస్థాపక స్ఫూర్తిని ప్రశంసించారు.

### చిత్తూరులో ఏజి అండ్‌పి ప్రథమ్

## సిఎన్‌జి కేంద్రం ప్రారంభం



చిత్తూరు : భారతదేశంలోని సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ రంగంలో అగ్రగామిగా ఉన్న ఏజి అండ్పి ప్రథమ్ ఈరోజు చిత్తూరులోని మొత్తం పాదముద్రను 14 స్టేషన్లకు పెంచడం ద్వారా కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ నెట్వర్క్ను విస్తరించనున్నట్లు ప్రకటించింది. చిత్తూరులోని పలమనేరులోని ఒక ప్రధాన ప్రదేశంలో డాటర్ బూస్టర్ స్టేషన్గా ప్రారంభించబడిన ఈ స్టేషన్, 3-వీలర్లు, కార్గోస్, కార్లు, మినీ కమర్షియల్ వెహికల్స్, , లైట్ కమర్షియల్ వెహికల్స్ మరియు బస్సులు. వాహన యజమానులకు సిఎన్జి నిరంతరాయ సరఫరాను నిర్ధారించడంలో ఏజి అండ్పి ప్రథమ్ నిబద్ధతను బలోపేతం చేస్తుంది. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఆవరణలో ఈ 14వ సిఎన్జి స్టేషన్ చిత్తూరు జిల్లా డిటిసి గంగా నిరంజన్ రెడ్డి పలమనేరు ఆర్టిఓ మదుసూధన్ ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్లో కంపెనీకి మొత్తం 51 స్టేషన్లు ఉన్నాయి.

## 2024లో థిన్‌కిచెన్‌దే ఆధిపత్యం



2024లోకి అడుగుపెడుతున్నప్పుడు, భారతదేశం అంతటా వంటశాలలు మరియు గృహాలు నూతనత్వం, కార్యాచరణ మరియు సౌందర్యాలను అప్రయత్నంగా మిళితం చేస్తూ, పరివర్తన దశకు చేరువలో ఉన్నాయి. ఈ ఖాళీలు వ్యక్తిగత అభిరుచులు మరియు సాంస్కృతిక ప్రభావాలను ప్రతిబింబించే శక్తివంతమైన కేంద్రాలుగా రూపాంతరం చెందుతాయి, రాబోయే సంవత్సరంలో వంటల దృశ్యాన్ని మరియు గృహ డైనమిక్లను మార్చే ధోరణుల యొక్క విపరీతమైన పెరుగుదలకు దారితీస్తుంది. థిన్కిచెన్ సిఈఓ ఆనంద్ బల్దావా, 2024లో ఆధిపత్యం చెలాయించే టాప్ 6 కిచెన్ ట్రెండ్లను కనుగొన్నారు :

## శాంసంగ్ గ్రాండ్ రిపబ్లిక్ డే సేల్




గురుగ్రామ్ : భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన శాంసంగ్ , గెలాక్సీ స్మార్ట్ఫోన్లు, ల్యాప్టాప్లు, టాబ్లెట్లు, వేరబల్ వస్తువులు, శాంసంగ్ టీవీ లు మరియు ఇతర డిజిటల్ ఉపకరణాలు వంటి అనేక రకాల శాంసంగ్ ఉత్పత్తులపై బంపర్ ఆఫర్లు మరియు క్యాష్బ్యాక్తో గ్రాండ్ రిపబ్లిక్ సేల్ను ప్రారంభించింది. ఈ ఆఫర్లు శాంసంగ్ షాప్ యాప్ మరియు శాంసంగ్ ఎక్స్క్లూజివ్ స్టోర్లలో అందుబాటులో ఉంటాయి. ఎంపిక చేసిన గెలాక్సీ స్మార్ట్ఫోన్లపై 57% వరకు , శాంసంగ్ ప్రీమియం మరియు లైఫ్ స్టైల్ టీవీల ఎంపిక చేసిన మోడల్లపై 48% వరకు తగ్గింపు ఇస్తోంది. శాంసంగ్ గెలాక్సీ టాబ్లెట్లు, ఉపకరణాలు మరియు వేరబల్స్ పై గరిష్టంగా 50% తగ్గింపుతో లభిస్తాయి. రూ. 15125 వరకు ఎక్స్ఛేంజ్ ప్రయోజనాలతో పాటుగా ఎంపిక చేయబడిన రిఫ్రిజిరేటర్ మోడల్లపై గరిష్టంగా 52% తగ్గింపు ఉంటుందని ప్రముఖ కార్డుతోగరిష్టంగా 22.5% క్యాష్బ్యాక్ (రూ 25000 వరకు) చేసుకొవచ్చు.

## వండర్ లాలో వారాంతపు విహారయాత్ర





హైదరాబాద్ : దేశంలోని అతిపెద్ద అమ్యూజ్మెంట్ పార్క్ చైన్ , వండర్ లా హాలి డేస్ లిమిటెడ్ జనవరి 26 నుండి 28 వరకు మీ సుదీర్ఘ వారాంతవు విహారయాత్రను సమున్నతం చేయడానికి సిద్ధమైంది. వినోద ఉద్యానవనాల ఉత్సాహ పూరిత శక్తితో భారతదేశం యొక్క ప్రజాస్వామ్య స్ఫూర్తిని జరుపుకుంటున్న వేళ థ్రిల్లింగ్ అడ్వెంచర్లో మునిగిపోండి. ప్రతి టిక్కెట్ నూ రూ.999 ఆఫర్ రేటుతో జనవరి 26 - 28 వరకు మీ పార్క్ ఎంట్రీ టిక్కెట్లను ప్రీ-బుక్ చేయండి. పరిమిత కాల ఈ ఆఫర్ టిక్కెట్లు జనవరి 16 నుండి విక్రయించబడుతున్నాయి. సందర్శకులు 'వండర్ ఉమెన్' వంటి అదనపు ఆఫర్లుడిస్కౌంట్లను కూడా ఆస్వాదించవచ్చు, ఇక్కడ మీరు 2 కొనండి మరియు 2 టిక్కెట్లను ఉచితంగా పొందండి ఆఫర్ పొందవచ్చు.

### ఫిట్ జేఈఈ ద్రోణాచార్య 360-డిగ్రీ డయాగ్నోస్టిక్

## స్కాలర్‌షిప్ పరీక్ష

హైదరాబాద్ : ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్లో అగ్రగామిగా ఉన్న ఫిట్ జేఈఈ , కోచింగ్ చరిత్రలో ప్రపంచంలోనే అతిపెద్ద స్కాలర్షిప్ పరీక్ష "ద్రోణాచార్య 360-డిగ్రీ డయాగ్నోస్టిక్ మరియు స్కాలర్షిప్ పరీక్ష"ను నిర్వహించనుంది.
ద్రోణాచార్య 360-డిగ్రీ డయాగ్నోస్టిక్ మరియు స్కాలర్షిప్ పరీక్ష భారతదేశం యొక్క కోచింగ్ రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది, ఇది అకడమిక్ ఎక్సలెన్స్ను ప్రోత్సహించడానికి మా నిరంతర ప్రయత్నాలను వెల్లడిస్తుంది. ఫిట్ జేఈఈ లో చేరాలని లక్ష్యంగా పెట్టుకున్న విద్యార్థులకు, ఈ పరీక్ష గణనీయమైన ప్రయోజనాలను అందిస్తుంది" అని మేనేజింగ్ పార్టనర్, హెడ్ ఫిట్ జేఈఈ ద్వారకా సెంటర్ వినోద్ అగర్వాల్ అన్నారు.

## రామ్ మందిర్ వీధులలో సిగ్నిఫై వెలుగులు



లైటెనింగ్ లో ప్రపంచ అగ్రగామి సిగ్నిఫై అను కూలీకరించిన అలంకారమైన మరియు ఫంక్షనల్ లైట్లతో రామ్ పథ్ మరియు రామ మందిరం లోని పలు ప్రాంతాలను ప్రకాశింప జేస్తున్నట్లు వెల్లడించింది. కాంతి యొక్క అసాధారణ సామర్థ్యాన్ని అన్లాక్ చేయడంపై దృష్టి సారించిన సిగ్నిఫై అయోధ్య సాంస్కృతిక వారసత్వానికి తోడ్పడటం పట్ల గర్విస్తుంది.
గ్రేటర్ ఇండియా సిగ్నిఫై, సిస్టమ్స్ అండ్ సర్వీసెస్ బిజినెస్ హెడ్ వికాస్ మల్హోత్రా ఈ అసాధారణమైన ప్రాజెక్ట్ పట్ల తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవం భారతదేశ చరిత్రలో ఒక మైలురాయి సంఘటన. మా ప్రత్యేక శ్రేణి లైట్లు ద్వారా అయోధ్య యొక్క ప్రకృతి దృశ్యానికి మరిన్ని సొబగులు అద్దడం ఒక గౌరవంగా భావిస్తున్నాము. సిగ్నిఫై వద్ద, మా సాంకేతికత, ఆవిష్కరణ మరియు అనుకూలీకరణ కోసం మేము ఎల్లప్పుడూ లైటింగ్ పరిశ్రమలో ముందంజలో ఉంటాము.
రామ మందిరం, రామ్ పథ్ లో మా లైటింగ్ డిజైన్లు వారసత్వం మరియు అత్యాధునిక సాంకేతికత యొక్క సామరస్య సమ్మేళనం గా నిలుస్తాయి. , ఇవి భగవాన్ రామ్ విజయం యొక్క స్ఫూర్తిని ఒడిసిపట్టడం తో పాటుగా దైవిక ప్రయాణాన్ని గౌరవించే ప్రాంగణాన్ని ప్రకాశవంతం చేయడం మరియు దాని ప్రత్యేక వారసత్వాన్ని వేడుక చేసుకోవడం చేస్తాయి అని అన్నారు.

### భారత జెండా ఎగురవేసేందుకు

## ఈ.ఎల్.జి.ఐ 63 ఏళ్ల కంప్రెస్ట్ ఎయిర్ ఎక్సలెన్స్



హైదరాబాద్ : రాబోయే 75 వ గణతంత్ర దినోత్సవానికి భారత జెండాను ఎగురవేయడానికి 63 సంవత్సరాల కంప్రెస్ట్ ఎయిర్ ఎక్సలెన్స్ ను ఈ.ఎల్.జి.ఐ ఉపయోగించనుందని ఈ.ఎల్.జి.ఐ ఎక్విప్మెంట్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డా.జైరామ్ వరదరాజ్ పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ క్లిష్టమైన సవాళ్లకు వినూత్న పరిష్కారాలను కనుగొనడంలో ఈఎలీఐ నిబద్ధతతో ముందుకు సాగుతుందన్నారు. తమ ఇంజనీరింగ్ ఉత్పత్తులు ప్రాథమికంగా సాంకేతికతలో పాతుకు పోయాయన్నారు. తాము వివిధ కార్యక్రమాల ద్వారా నిరంతర కస్టమర్ సంతృప్తిని లక్ష్యంగా చేసుకున్నట్లు చెప్పారు. ఈ ప్రయత్నాలు మమ్మల్ని ప్రపంచ పరిశ్రమ ప్రమాణాలకు అనుగుణంగా కాకుండా ఆవిష్కర్తలుగా నిర్వచించాయన్నారు. ప్రాజెక్ట్ తిరంగా అంత తేలికైనది కాదన్నారు. మార్గంలో అనేక అడ్డంకులు ఎదురయ్యాయన్నారు. ఏది ఏమైనప్పటికీ మన ఆవిష్కరణ, దీర్ఘకాలిక ఆలోచనా సంస్కృతికి అనుగుణంగా కంప్రెస్టయిర్ సిస్టమ్స్ తమ జ్ఞానాన్ని, అనుభవాలను దాటి దేశం గర్వపడేలా చేశామన్నారు.

## ఐయామ్ కంప్లాన్ బాయ్-గర్ల్ క్యాంపెయిన్‌లో నటి స్నేహ




న్యూఢిల్లీ : జైడస్ వెల్నెస్ లిమిటెడ్కు చెందిన ప్రముఖ ఆరోగ్య ఆహార పానీయమైన కాంప్లాన్, అత్యంత ప్రశంసలు పొందిన దక్షిణ భారత నటి స్నేహ నటించిన కొత్త ఐయామ్ కంప్లాన్ బాయ్-గర్ల్ ప్రచారాన్ని ప్రకటించింది. కొత్త కమ్యూనికేషన్లో స్నేహ ఎదుగుతున్న పిల్లల కోసం ప్రోటీన్ యొక్క విమర్శనాత్మకతను హైలైట్ చేస్తుంది మరియు ఇతర ప్రముఖ పిల్లల ఆరోగ్య ఆహార పానీయాల కంటే 63% ఎక్కువ ప్రోటీన్ను కలిగి ఉన్న కాంప్లాన్ను ఉత్తమ పరిష్కారంగా సిఫార్సు చేస్తోంది. స్నేహ దక్షిణాది ప్రాంతాల్లో బ్రాండ్ యొక్క కొత్త కథనాన్ని హెల్మ్ చేస్తుంది. కాంప్లాన్ 2 ఎక్స్ వేగవంతమైన వృద్ధిని జ్ఞాపకశక్తి మరియు ఏకాగ్రతకు మద్దతు ఇస్తుంది. బ్రాండ్ యొక్క అత్యంత గుర్తుచేసుకున్న ఐకానిక్ ట్యాగ్లైన్ ఐయామ్ కంప్లాన్ బాయ్-గర్ల్తో ప్రకటన ముగుస్తుంది కాంప్లాన్తో అనుబంధం గురించి స్నేహ మాట్లాడుతూ, కంప్లాన్ బ్రాండ్గా నా ముఖంలో చిరునవ్వు తెస్తుంది ఎందుకంటే నేను టీవీలో చూసే ఐకానిక్ నేను కంప్లాన్ బాయ్-గర్ల్ వాణిజ్య ప్రకటనను గుర్తుచేస్తుంది. ఇప్పుడు ఐయామ్ కంప్లాన్ బాయ్-గర్ల్ క్యాంపెయిన్ యొక్క కొత్త వెర్షన్తో కాంప్లాన్ మామ్‌గా అనుబంధించడం నాకు చాలా ఆనందంగా ఉంది. ఈ కొత్త ప్రచారంతో, పెరుగుతున్న పిల్లలకు సరైన పోషకాహారాన్ని అందించాలనే వారి సవాలుకు మేము ప్రతి తల్లికి పరిష్కారాన్ని అందిస్తున్నామన్నారు.

## ఏథర్ ఎనర్జీ ఫ్యామిలీ-ఓరియెంటెడ్ స్కూటర్ 'అథర్ రిజ్టా'



భారతదేశంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థల్లో ఒకటైన ఏథర్ ఎనర్జీ, రిజ్టా పేరుతో తన కొత్త ఫ్యామిలీ-ఓరియెంటెడ్ ఎలక్ట్రిక్ స్కూటర్ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. 450 సిరీస్లో కనిపించే వారి స్పోర్టీ మరియు యూత్ఫుల్ డిజైన్ ఎథోస్ నుండి విడిపోయి, రిజ్టా ప్రత్యేకంగా కుటుంబాల అవసరాలను తీర్చాలని లక్ష్యంగా పెట్టుకుంది.
ఏథర్ ఎనర్జీ సహ వ్యవస్థాపకుడు సిఈఓ తరుణ్ మెహతా చేసిన ట్వీట్లో, ఏథర్ ఎనర్జీ సౌకర్యవంతమైన, సురక్షితమైన, విశాలమైన మరియు సరసమైన ధరతో కూడిన పెద్ద, కుటుంబ-స్నేహపూర్వక స్కూటర్ను విడుదల చేయనున్నట్లు హైలైట్ చేశారు.
తరుణ్ తన తాజా ట్వీట్లో ఫ్యామిలీ స్కూటర్ పేరు రిజ్టాను ఆవిష్కరిస్తూ వీడియో టీజర్ను విడుదల చేయడంతో ఇప్పుడు ఉత్సాహం పెరిగింది. . ఈ స్కూటర్ను ఏథర్ కమ్యూనిటీ డే సెలబ్రేషన్ 2024లో ఆవిష్కరించనున్నారు. ప్రకటన ప్రకారం, వచ్చే ఆరు నెలల్లో స్కూటర్ డెలివరీలను ప్రారంభించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది.

## సోనీ బిబిసి ఎర్త్ ఎర్త్ ఛాంపియన్‌గా ఆనంద్ మల్లిగవాడ్



సోనీ బిబిసి ఎర్త్, భారతదేశానికి చెందిన లేక్మ్యాన్ కర్నాటకలోని కొప్పల్ జిల్లాకు చెందిన శ్రీ మల్లిగవాడ్ నీటి సంరక్షణ మరియు పర్యావరణ రంగాలలో ప్రముఖ వ్యక్తి . అతని విశేషమైన రచనలు అతనికి రోటరీ ఫౌండేషన్ నుండి ప్రతిష్టాత్మకమైన కమ్యూనిటీ సర్వీస్ అవార్డును సంపాదించిపెట్టాయి. తాజాగా ఆనంద్ మల్లిగవాడ్ను 'ఎర్త్ ఛాంపియన్గా బిబిసి పరిచయం చేసింది.
బెంగళూరులోని 35 సరస్సులను మరియు భారతదేశం అంతటా మొత్తం 80 సరస్సులను పునరుద్ధరించడంలో కీలక పాత్ర పోషించారు, ఇది విస్తారమైన 720 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. బెంగళూరు దాటి, నీటి సంరక్షణ కోసం ఆనంద్ మల్లిగవాడ్ యొక్క అంకితభావం సమాజాలపై శాశ్వత ప్రభావాన్ని చూపింది. 2017లో సన్సెరా ఫౌండేషన్ సహకారంతో, అనేకల్ సమీపంలోని క్యాలసనహల్లి సరస్సు పునరుద్ధరణ ప్రాజెక్టుకు నాయకత్వం వహించాడు. రెండు సంవత్సరాల తరువాత, అతను తన ఇంజనీరింగ్ వృత్తి నుండి నీటి సంరక్షణ కోసం మల్లిగవాడ్ ఫౌండేషన్ను స్థాపించాడు. తన ఫీల్డ్వర్క్తో పాటు, అతను యువ తరంతో చురుకుగా పాల్గొంటాడు,

## మణిపాల్ మీడియా నెట్వర్క్ న్యూ ఇయర్ అవార్డ్స్ 2024




మణిపాల్ : అకాడమీ ఆఫ్ జనరల్ ఎడ్యుకేషన్, మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, ఎంఈఎంజి, మణిపాల్ మీడియా నెట్వర్క్ లిమిటెడ్ మరియు డాక్టర్ టిఎంఎ పై ఫౌండేషన్, మణిపాల్ ఉడిపి దక్షిణ కన్నడ జిల్లాలకు చెందిన ప్రముఖ వ్యక్తులను సత్కరించేందుకు న్యూ ఇయర్ అవార్డ్స్ 2024 నిర్వహించాయి. సమాజం, కళ మరియు సంస్కృతికి వారి అపారమైన సహకారం. ఈ అపూర్వమైన పరిస్థితిలో సంస్కృతి, సాహిత్యంలో తమదైన రీతిలో కృషి చేసి అవగాహన కల్పించిన ఐదుగురు సాధకులకు ఈ అవార్డులను ప్రదానం చేశారు. స్వాగత ప్రసంగాన్ని డాక్టర్ హెచ్ ఎస్ బల్లాల్ - ప్రో ఛాన్సలర్ ప్రెసిడెంట్, అకాడమీ ఆఫ్ జనరల్ ఎడ్యుకేషన్, ఎంఏహెచ్ఈ మరియు ఎంఏహెచ్ఈ ఎండి లెఫ్టినెంట్ జనరల్ డా. వెంకటేష్ - వైస్ ఛాన్సలర్ అందించారు. ఈ అవార్డులు అందుకున్న వారిలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ సీనియర్ ప్రొఫెషనల్ - రిటైర్డ్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎం నరేంద్ర, సినీ ఆర్టిస్ట్ నిర్మాత డాక్టర్ జయ మాల రామచంద్ర ; మణిపాల్ కస్తూర్బా మెడికల్ కాలేజీ, ప్రొఫెసర్, మెడిసిన్ విభాగంలో యూనిట్ హెడ్ డాక్టర్ హెచ్ మంజునాథ హండే, ; కస్తూర్బా మెడికల్ కాలేజీ, మంగళూరు మాజీ డీన్ డాక్టర్ యద్క థోడి సంజీవ రాయ్, . బి.కె.దేవరావు వ్యవసాయాధికారి ఉన్నారు.

### పెట్టుబడిదారులకు సులభంగా వ్యాపారం

## బహు-భాషా కార్యక్రమాలను ప్రారంభించిన సెబీ




తమ రజతోత్సవ సంవత్సరాన్ని పురస్కరించుకుని, ఆసియాలో మొట్టమొదటి లిస్టెడ్ డిపాజిటరీ సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ , క్యాపిటల్ మార్కెట్ ల్యాండ్స్కేప్లో ఇంక్లూజివిటీ మరియు యాక్సెసిబిలిటీకి తన నిబద్ధతను వెల్లడించడానికి రెండు ప్రత్యేకమైన బహుభాషా కార్యక్రమాలను ప్రారంభించినట్లు వెల్లడించింది . ఇటీవల జరిగిన రజతోత్సవ కార్యక్రమంలో ఈ కార్యక్రమాలను సెబీ చైర్పర్సన్ శ్రీమతి మాధబి పూరి బుచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఎండి సీఈఓ నెహాల్ వోరా మాట్లాడుతూ, మేము మా అద్భుతమైన ప్రయాణం యొక్క 25 సంవత్సరాలను వేడుక చేసుకుంటున్న వేళ సెబీ చైర్పర్సన్ సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ యొక్క కీలకమైన కార్యక్రమాలను ప్రారంభించడం గౌరవం గా భావిస్తున్నాము. ఇంక్లూజివిటీ యొక్క మా ప్రధాన విలువ ద్వారా మార్గనిర్దేశం చేయబడిన ఈ కొత్త ఆవిష్కరణలు మాకు కీలక మైలురాయిగా నిలుస్తాయి . ఇన్క్లూజివ్ ట్రస్ట్ని నిర్మించడానికి మరియు పెంచడానికి అవసరమైన ప్రతి రంగంలోకి ప్రవేశించాలనేది మా ఆకాంక్ష అని అన్నారు

## 3వ త్రైమాసికంలో ఐడిబిఐ నికర లాభం రూ.4000 కోట్లు

ఐడిబిఐ బ్యాంక్ ఆర్థిక ఏడాది 24లో మూడవ త్రైమాసికం లో రూ 1,458 కోట్ల నికర లాభాన్ని గడించింది. ఇది ఏడాది నుంచి ఏడాదికి పోల్చితే 57% బలమైన వృద్ధిని నమోదు చేసింది. నిర్వహణ లాభం రూ 2,327 కోట్లుగా ఉంది. నికర వడ్డీ లాభం 4.72% కాగా, నికర వడ్డీ ఆదాయం 17% వృద్ధితో రూ3,435 కోట్లుగా ఉంది. బ్యాంకు గత ఏడాది లో మూడవ త్రైమాసికం నాటి 3.51%తో పోల్చితే ఈ ఏడాది లో మూడవ త్రైమాసికం నాటికి డిపాజిట్ ధర 83 బిపిఎస్ పెరిగి, 4.34%కు చేరుకుంది.

## ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ కొత్త యాన్యుటీ ప్లాన్

బెనిఫిట్ ఎన్హాన్సర్తో ఐసిఐసిఐ ప్రు గ్యారెంటీడ్ పెన్షన్ ప్లాన్ ఫ్లెక్సీని ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రారంభించింది, ఇది పరిశ్రమలో మొట్టమొదటి యాన్యుటీ ప్లాన్, ఇది కొనుగోలు చేసిన తేదీ నుండి ఎప్పుడైనా ప్రీమియం లో 100% వాపసును అందిస్తుందియాన్యుటీ ప్రొడక్ట్ కస్టమర్లకు జీవితానికి హామీ ఇవ్వబడిన ఆదాయాన్ని అందిస్తుంది, తద్వారా ఆర్థికంగా, స్వతంత్రంగా రిటైర్డ్ జీవితాన్ని గడిపే అవకాశం అందిస్తుంది. ఐసిఐసిఐ ప్రు గ్యారెంటీడ్ పెన్షన్ ప్లాన్లో ప్రీమియం మినహాయింపుతో జాయింట్ లైఫ్ను కస్టమర్లు ఎంచుకోవచ్చు, ఇది కస్టమర్ మరణించిన సందర్భంలో అన్ని భవిష్యత్ ప్రీమియంలను మాఫీ చేస్తుంది. ముఖ్యముగా, హామీ ఇవ్వబడిన సాధారణ జీవితకాల ఆదాయం యొక్క ఉత్పత్తి ప్రయోజనం సెకండ్ యాన్యుయిటెంట్ లేదా జాయింట్ హోల్డర్కు చెల్లించబడుతుంది. కస్టమర్ ఎంచుకున్న ఎంపికపై ఆధారపడి ఈ సెకండ్ యాన్యుయిటెంట్ జీవిత భాగస్వామి, తల్లిదండ్రులు, పిల్లలు మొదలైన వారిలో ఎవరైనా కావచ్చు.

## ఫిబ్రవరి నుంచి టాటా వాహన ధరలు పెంపు



ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటార్స్ వాహన ధరల పెంపునకు సిద్ధమైంది. ప్యాసింజర్, విద్యుత్ వాహన ధరలను పెంచనున్నట్లు ప్రకటించింది. ఎక్స్షోరూం ధరలపై 0.7శాతం వరకు పెంపు ఉంటుందని పేర్కొంది. కొత్త ధరలు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని తెలిపింది. నిర్వహణ వ్యయాలు, ముడి సరకుల ధరలు పెరిగిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు టాటా మోటార్స్ ఆ ప్రకటనలో వివరించింది. ప్రస్తుతం పంచ్ , నెక్సాన్ , హారియర్ సహా పలు రకాల కార్లను విక్రయిస్తోంది. నూతన సంవత్సరంలో వాహన ధరల్ని పెంచనున్నట్లు ఇప్పటికే అనేక సంస్థలు ప్రకటించిన విషయం తెలిసిందే.

## అందనంత ఎత్తులో పసిడి



యూఎస్లో రేట్ కట్ ఆశలు తగ్గడంతో అంతర్జాతీయ మార్కెట్లో పసిడి రేటు కొద్దికొద్దిగా పెరుగుతోంది. ప్రస్తుతం, ఔన్స్ (28.35 గ్రాములు) బంగారం ధర 2,032 డాలర్ల వద్ద ఉంది. మన దేశంలో 10 గ్రాముల ఆర్నమెంట్ బంగారం (22 కేరెట్లు) ధర 100 రూపాయలు, స్వచ్ఛమైన పసిడి (24 కేరెట్లు) ధర 100 రూపాయలు, 18 కేరెట్ల గోల్డ్ రేటు 80 రూపాయల చొప్పున పెరిగాయి. కిలో వెండి రేటు రూ 200 దిగి వచ్చింది.
హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర ఛ 57,800 వద్దకు; 24 క్యారెట్ల బంగారం ధర రూ 63,050 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర రూ 47,290 వద్దకు చేరింది. కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్లో రూ 77,000 గా ఉంది. ఏపీ, తెలంగాణవ్యాప్తంగా ఇదే ధర అమల్లో ఉంది.
విజయవాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం ధర రూ 57,800 వద్దకు; 24 క్యారెట్ల బంగారం ధర రూ 63,050 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర రూ 47,290 వద్దకు చేరింది. ఇక్కడ కిలో వెండి ధర రూ 77,000 గా ఉంది. విశాఖపట్నం మార్కెట్లో బంగారం, వెండికి విజయవాడ రేటే అమలవుతోంది.

## విస్తరణ దిశగా ఐస్ప్రౌట్




హైదరాబాద్ : ఆఫీస్ స్థలాల నిర్వహణ సంస్థ ఐస్ప్రౌట్..హైదరాబాద్లో మరో ఆఫీస్ను లీజుకు తీసుకున్నది. హైటెక్ సిటీలోని అర ఆర్బిట్ సెంటర్లో 2.50 లక్షల చదరపు అడుగుల స్థలంలో కొత్తగా కార్యాలయాన్ని తీర్చిదిద్దింది. 4 వేల మంది కూర్చోవడానికి వీలుండే విధంగా నాలుగు అంతస్తుల భవనంలో ఈ ఆఫీస్ స్థలాన్ని కార్పొరేట్ సంస్థలకు నచ్చే విధంగా డిజైన్ చేసినట్టు కంపెనీ సీఈవో సుందరి పాటిబండ్ల తెలిపారు. దీంతో దేశవ్యాప్తంగా కంపెనీకి ఉన్న సెంటర్ల సంఖ్య 17కి చేరుకున్నట్లు చెప్పారు. ప్రస్తుతం సంస్థకు హైదరాబాద్లో 10, చెన్నైలో రెండు, బెంగళూరులో రెండు, పుణెలో రెండు, విజయవాడలో సెంటర్లను నెలకొల్పింది. వ్యాపార విస్తరణలో భాగంగా ఈ ఏడాది చివరినాటికి ఢిల్లీ-ఎన్సీఆర్, ముంబై, కోల్కతా, అహ్మదాబాద్లకు విస్తరించాలనుకుంటున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే

సూర్య
విజయవాడ
సోమవారం
22 జనవరి 2024


## సీఎం రేవంత్ రెడ్డితో అక్బరుద్దీన్ ఒవైసీ
# భేటీ పై చర్చ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ బీసీ సంక్షేమ సీఎం రేవంత్ రెడ్డి, ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఒవైసీ లండన్లో భేటీ అయ్యారు. వీరి భేటీ ప్రస్తుతం ప్రాధాన్యత సంతరించుకుంది. అసెంబ్లీలో వాడివేడిగా మాట్లాడుకున్న ఇరు పార్టీల నేతలు తాజాగా సమావేశం కావడంపై చర్చలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్లోని మూసీ నది వునరుద్ధరణ కోసం థేమ్స్ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును అధ్యయనం చేసేందుకు తెలంగాణ సీఎం ఒవైసీని లండన్కు ఆహ్వానించారని వారు చెబుతున్నారు.థేమ్స్ నదిని అధ్యయనం చేయడానికి 309 మీటర్ల ఎత్తున ఆకాశహర్మ్యం లండన్ షార్డ్ను రేవంత్ రెడ్డి, అక్బరుద్దీన్ ఒవైసీ సందర్శించిన ఫోటోను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. తర్వాత, ఒవైసీ 'మూసీ నది వునరుజ్జీవనం'పై ప్రజెంటేషన్ను ముఖ్యమంత్రితో కలిసి గమనించిన వీడియో క్లిప్ను కూడా పోస్ట్ చేశారు. తెలంగాణలో ఇటీవల గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్కు మద్దతు ఇవ్వనప్పటికీ, రేవంత్ రెడ్డి నేతృాఎత్వంలోని ప్రభుత్వం అక్బరుద్దీన్ ఒవైసీని ప్రోటెం స్పీకర్గా సిఫార్సు చేసింది. కాంగ్రెస్తో పొత్తు లేదని ఎంఐఎం స్పష్టం చేసింది. లండన్లో తెలంగాణ ముఖ్యమంత్రి అక్బరుద్దీన్ ఒవైసీ మధ్య జరిగిన సమావేశంతో వారి పొత్తు అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. లోక్సభ ఎన్నికలకు సంబంధించి, తెలంగాణలోని 17 సీట్లలో 12 సీట్లు గెలుచుకోవాలని కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుంది.

ఇది కాంగ్రెస్ నేతృాఎత్వంలోని భారత కూటమి జాతీయ స్థాయిలో గణనీయంగా దోహదపడనుంది. కనీసం 12 లోక్సభ స్థానాలను లక్ష్యంగా చేసుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పార్టీ నేతలతో చర్చలు ప్రారంభించారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలోని 17 లోక్సభ స్థానాలకుగానూ మూడు స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. వచ్చే లోక్సభ ఎన్నికల్లో తెలంగాణ కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేస్తుందా లేక ఏఐఎంఐఎంతో పొత్తు పెట్టుకుంటుందా అనేది ఇంకా ప్రశ్నగానే ఉంది.

# తెలంగాణకు టూరిజం హంగులు

- ఇక రాష్ట్రానికి ఆదాయవనరుగా పర్యాటక రంగం
- కార్యాచరణ దిశగా ముఖ్యమంత్రి కసరత్తు
- లండన్ పర్యటన నేపథ్యంలో సరికొత్త ఆలోచనలకు శ్రీకారం
- అక్కడికక్కడే అధికార యంత్రాంగానికి తక్షణ కార్యచరణ ప్రారంభించాలని దిశా నిర్దేశం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సారథ్యాన్ని వహిస్తోన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెట్టుబడులపై దృాఎష్టి సారించారు. ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృాఎద్ధి చేయాలని దృాఎఢ సంకల్పాన్ని ప్రదర్శిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయన దృాఎష్టి టూరిజం రంగంపై పడింది. ప్రత్యేకించి హైదరాబాదు లాంటి మహానగరాల ను లండన్ తరహాలో పర్యాటక రంగంపై పెట్టుబడులు పెట్టి ఆదాయం పెద్ద ఎత్తున సమకూర్చుకునేందుకు అవకాశం ఉంటుందని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే ఆయన లండన్ పర్యటనను సంపూర్ణంగా సద్వినియోగం చేసుకున్నారు. హైదరాబాద్ వంటి రాష్ట్ర రాజధాని మరియు తెలంగాణ రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో టూరిజాన్ని అభివృాఎద్ధి చేసి పెద్ద ఎత్తున ఆదాయాన్ని సమకూర్చుకోవాలని రేవంత్ రెడ్డి విధానపరమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. స్వరాష్ట్రానికి వచ్చిన వెంటనే ఆ దిశగా తీవ్రస్థాయిలో కసరత్తు ప్రారంభించనున్నారు. ఆ మేరకు లండన్ లోనే అధికార యంత్రాంగానికి దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. పెట్టుబడులను ఆకర్షించే క్రమంలో ఆయన దావోస్ పర్యటనలో పర్యటించారు. స్విట్జర్లాండ్లోని దావోస్లో ప్రతి సంవత్సరం ఏర్పాటయ్యే ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరయ్యారు. అదాని గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత గౌతమ్ అదాని, టాటా సన్స్ చీఫ్ ఎన్ చంద్రశేఖరన్ సహా పలువురు దిగ్గజ పారిశ్రామికవేత్తలతో సమావేశం అయ్యారు. 15,000 కోట్ల రూపాయల విలువ చేసే పెట్టుబడులకు సంబంధించిన అవగాహన ఒప్పందాలను కుదుర్చుకున్నారు. వాస్తవానికి దావోస్ పర్యటన ముగిసిన అనంతరం రేవంత్ రెడ్డి లండన్కు చేరుకున్నారు. ఇప్పటికే ఆయన లండన్ పర్యటనను పూర్తి చేసుకున్నారు. ఈ పర్యటనలో ఆయన వెంట ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి, సీనియర్ ఐఎఎస్ అధికారిణి ఆమ్రపాలి, దాన కిశోర్, సీఎం వ్యక్తిగత కార్యదర్శి, ఇతర అధికారులు ఉన్నారు. తన పర్యటనలో భాగంగా థేమ్స్ నదిని సందర్శించారు. థేమ్స్ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ అథారిటీ అధికారులను కలుసుకున్నారు. వారితో సమావేశం అయ్యారు. అనంతరం థేమ్స్ నదీ తీరంలో కలియతిరిగారు. లండన్ బ్రిడ్జి, లండన్ ఐ, బిగ్ బెన్, టవర్ బ్రిడ్జ్ను తిలకించారు. తెలంగాణ రాష్ట్రానికి టూరిజం ద్వారా కూడా ఆదాయ మార్గాలను పెంపొందించుకోవచ్చునని లండన్ పర్యటన ద్వారా ఆయన నిర్దిష్టమైన అభిప్రాయానికి రావడం విశేషం. వాటిని నిర్మించడం వల్ల ప్రభుత్వానికి అందుతోన్న ఆదాయం, నిర్వహణ వ్యయం గురించి రేవంత్ రెడ్డి థేమ్స్ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ అథారిటీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దడంపై అందుతోన్న రోజువారీ రెవెన్యూ వివరాలను అధికారులు రేవంత్ రెడ్డి వివరించారు. హైదరాబాద్లో లండన్ ఐ ఏర్పాటు, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రతిపాదనలను వారితో చర్చించారు. లండన్ ఐ ఏర్పాటుకు గల సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయాలంటూ తెలంగాణ రాష్ట్ర అధికార యంత్రాంగానికి అక్కడికక్కడే సూచించారు. దీనివల్ల హైదరాబాద్ ఆదాయం మరింత పెరుగుతుందని రేవంత్ రెడ్డి అంచనావేశారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదును టూరిజం పరంగా బాగా అభివృద్ధి చేసి ఆదాయాన్ని రాబడుతూనే, ఇతర ప్రముఖ ప్రాంతాలపై కూడా దృాఎష్టి పెట్టాలని రేవంత్ రెడ్డి నిర్ణయించుకోవడం మరో విశేషం.



## విశ్వ గురువు ప్రధాని మోడీ

- రామ మందిరం హిందువుల గౌరవానికి ప్రతీక
- భారత సంస్కృతి ఆధ్యాత్మికతకు కేంద్రం
- 500 ఏళ్లు ఎదురుచూస్తున్న రామ మందిరం నిర్మాణం
- రామ మందిరం కోసం ఎంతోమంది త్యాగం చేశారు
- కేంద్ర మంత్రి రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతీయ సంస్కృాఎతి, ఆధ్యాత్మికత, హిందువుల ఆత్మగౌరవానికి ప్రతీక అయోధ్య రామమందిరం అని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని వివిధ పార్టీలకు చెందిన పలువురు నేతలు మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యలో బీజేపీ రాష్ట్ర కార్యలయంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్రమంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ జి.కిషన్ రెడ్డి మాట్లాడారు. నరేంద్ర మోదీ ప్రధానిగా అయిన తర్వాత 17 కోట్ల మంది సభ్యత్వంతో భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగినదన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాబోతోందనీ, తెలుగు రాష్ట్రాల్లో ఏప్రిల్ మొదటి వారంలో ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నాయి. మనందరం సంసిద్ధం కావాలన్నారు. మూడోసారి నరేంద్ర మోదీ ప్రధానమంత్రి కాబోతున్నారు. అఖండ మెజారిటీతో భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు. అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఖాతా కూడా తెరవని పరిస్థితి ఏర్పడిందని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో మన్మోహన్ సింగ్ గారి హయాంలో కేంద్రమంత్రులే 2 జీ స్ప్రెక్ట్రమ్, బొగ్గు కుంభకోణం వంటి కేసుల్లో జైలుకెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సుమారు 12 లక్షల కోట్ల మేర అవినీతి జరిగిందని స్వయంగా కాగ్ రిపోర్టు, సుప్రీంకోర్టు ద్వారా బయటకు వచ్చాయన్నారు. నరేంద్ర మోదీ నేతృాఎత్వంలో తొమ్మిదిన్నరేళ్ల పాలనలో రూపాయి కూడా అవినీతికి ఆస్కారం లేకుండా నీతివంతమైన పాలన అందిస్తున్నారు. ప్రపంచంలోనే భారత్ 5 వ అతిపెద్ద ఆర్థిక దేశంగా ఎదిగింది. యూకే లాంటి దేశాన్ని కూడా వెనక్కి నెట్టి భారత్ ముందువరుసలో నిలిచిందన్నారు. నరేంద్ర మోదీ పాలనలో పేదప్రజలకు మౌలిక వసతులు కల్పించడంతో పాటు దేశ వ్యాప్తంగా 4 కోట్ల ఇండ్లు కట్టించింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు ఇండ్లు కట్టించకుండా వేధించిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఒక కుటుంబం చేతిలో బందీ చేసుకుని రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది. కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై స్పష్టత లేదు. ప్రజలకు ఇచ్చిన హామీలు, గ్యారంటీలను ఎలా అమలు చేస్తారనే దానిపై ఒక విధానం లేదు. ఆర్థిక పరిస్థితిని ఎలా సరిదిద్దుతారనే దానిపై, ప్రాజెక్టులను ఎలా ముందుకుతీసుకెళ్తారనే విషయాలపై చెప్పలేకపోతోందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రం అప్పలపాలై ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలియ్యలేని పరిస్థితి దాపురించిందన్నారు. నరేంద్ర మోదీ నేతృాఎత్వంలో భారతదేశం శక్తిశాలి దేశంగా ఎదుగుతోంది. తెలంగాణలో భారతీయ జనతా పార్టీలో చేరికలు మరిన్ని పెరగనున్నాయి. నరేంద్ర మోదీ గారి నాయకత్వాన్ని మరింత బలపర్చాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రపంచంలో భారతదేశం విశ్వగురు స్థానంలో నిలిపేలా ప్రధాని నరేంద్ర మోదీ సుపరిపాలన అందిస్తున్నారు. 500 ఏండ్లుగా భారతీయులు ఎదురుచూస్తున్న అయోధ్యలో రామమందిర పునర్నిర్మాణం. రామమందిరం నిర్మాణం కోసం వేలాదిమంది సాధుసంతులు, హిందువులు, ప్రజలు ప్రాణత్యాగం చేసి ఉద్యమించారు. రేపు అయోధ్యలో జరిగే భవ్య రామమందిరంలో జరిగే బాలరాముడి ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని 150 దేశాల్లోని హిందువులందరూ వర్చువల్ గా వీక్షించనున్నారు. ఇది భారతీయులందరికీ గర్వకారణం అని అన్నారు.

# తెలంగాణలో నిరంకుశ పాలన పోయింది

- పదేళ్ల కెసిఆర్ పాలనలో తెలంగాణ ఆగమైంది
- అన్ని రంగాల్లో మోసపోయింది
- కుటుంబ పాలనతో అవినీతి తారాస్థాయికి చేరింది
- విద్య, వైద్యం నిర్వీర్యమైంది
- ఉద్యమ ఆకాంక్షలు అటకెక్కాయి
- 2023 గెలుపు ప్రజల గెలుపు
- టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ఏర్పాటు తర్వాత ఏ వునర్నిర్మాణం, ఏ ప్రజాస్వామిక నిర్మాణం జరుగుతుందనుకున్నామో ఆ నిర్మాణం జరగలేదనీ టీజేసి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు ఆదివారం హైదరాబాద్ లోని మొక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్ లో విభజన హామీలు-కేంద్ర ప్రభుత్వ వివక్ష అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం కూడా అందించాల్సిన సాయం అందించలేదు. వెనకబబడిన రాష్ట్రానికి రావాల్సిన నిధులుగానీ, హార్టికల్చర్ యూనివర్సిటీగానీ, వరంగల్ లో కోచ్ ఫ్యాక్టరీగానీ రాలేదు. కేంద్రం చూవుతున్న ఈ వివక్ష పోవాలన్నారు. 2023 ఎన్నికల్లో సాధించిన విజయం యావన్మంది ప్రజానీకం సాధించిన విజయం, ముందైతే నిరంకుశ పాలన పోయింది. ప్రగతి భవన్ చుట్టూ కంచెలు పోవడమంటే మన ఇంటి చుట్టూ కంచెలు పోయినట్లు భావించారు. ఈ ప్రజాస్వామిక స్ఫూర్తిని కొనసాగించాలి. ఇందులో ప్రజాసంఘాలు, పౌరసంఘాల కీలక పాత్ర పోషించాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసినప్పుడు విభజన చట్టంలో ఇచ్చిన హామీలను సాధించడంలో మొన్నటి వరకు అధికారంలో ఉన్న ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇప్పటి వరకు పబ్లిక్ రంగ సంస్థల విభజన జరగలేదు. రాష్ట్ర విభజన అంశాలను పదేళ్లపాటు సాగదీసిన చరిత్ర దేశంలో ఎక్కడా లేదు. గత ప్రభుత్వం కేంద్రంలో కొట్లాడలేకపోయింది. ఎవరు మాట్లాడినా నోళ్లు ముయించారన్నారు. విభజన హామీల అమలులో జరిగిన అన్యాయంపై ఇప్పుడు చర్చకు పెట్టకపోతే భవిష్యత్ లో మరింత అన్యాయం జరిగే ప్రమాదం ఉంది. గత ప్రభుత్వం పట్టించుకోలేదు.. దీంతో పదేళ్లలో తెలంగాణ తీవ్ర అన్యాయానికి గురైంది.

సీఎంగా ఉన్నప్పుడు కేసీఆర్ ఫైల్ చూడక వారు తెలంగాణకు రాలేకపోయారు. అడ్వకేట్లు, న్యాయమూర్తులు రోడ్డెక్కితేగానీ హైకోర్టు విభజన జరగలేదన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ. ఇవ్వాళ తెలంగాణ ఒక ప్రజాస్వామిక వాతావారణం, తెలంగాణ ఇప్పుడే వచ్చిందా అనే ఫీలింగ్ కలుగుతుందనీ, విభజన జరిగినప్పుడు కలిగిన ఆనందం ఈ పదేళ్లలో ఎందుకు నీరుగారిపోయిందని ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రొఫెసర్ డి. నర్సింహారెడ్డి మాట్లాడుతూ .. ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్వేతపత్రాల్లో నిధుల వేటి మీద ఖర్చు చేశారో మాత్రమే ఉంది. అవి ఎలా దుర్వినియోగానికి గురయ్యాయో డీటైల్డ్ గా లేదు. రాష్ట్ర ఆదాయం బాగా పెరిగింది. కానీ పెరిగిన ఆదాయం ఏమైంది. ప్రజలకు విద్యా, వైద్య అవకాశాలు పెరిగాయా ? జీవన ప్రమాణాలు పెరిగాయా అనే సూచికల ఆధారంగా అంచనా వేయాల్సి ఉంది. బడ్జెట్ ను డిజైన్ చేయడంలోనే లోపముందన్నారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రామచంద నాయక్ మాట్లాడుతూ తెలంగాణ నష్టపోయిందనే అవగాహన ఢిల్లీలో చాలా తక్కువ మంది లో ఉంది. ఢిల్లీలో రాజకీయం కంటే బ్యూరోక్రసీ ఎక్కువగా కంట్రోల్ చేస్తుందన్నారు. ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ ఎన్నికల తర్వాత తమకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు వచ్చాయని ప్రజలే కాదు నిర్బంధం అనుభవించిన మేధావులు కూడా చెవ్తున్నారు.

తెలంగాణ సాధించడంలో ప్రజల లక్ష్యం ఒకటైతే కేసీఆర్ లక్ష్యం మరొకటి ఉంది. ఇటీవల బయటికొచ్చిన స్కామ్ లు ఇదే విషయాన్ని వెల్లడిస్తున్నాయి. కార్యక్రమంలో ప్రొఫెసర్ వినయ్ బాబు, రైతు స్వరాజ్య వేదిక కన్వీనర్ కన్నెగంటి రవి, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య, టీజేఎస్ రాష్ట్ర నేతలు అంబటి శ్రీనివాస్, బైరి రమేష్, ధర్మార్జున్ బద్రొద్దిన్, పల్లె వినయ్ కుమార్, ఆశప్ప, నిజ్జన రమేష్ ముదిరాజ్, నాయకులు సలీంపాషా, అరుణ్ కుమార్, మెగా ప్రసన్నకుమార్, జస్వంత్, తుల్జా రెడ్డి, నరసింహారెడ్డి, రంగారెడ్డి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్ సర్వీసింగ్కు వెళ్లింది
# రెట్టింపు వేగంతో దూసుకొస్తుంది

- కాంగ్రెస్ ప్రభుత్వం తప్పడు కేసులు పెడుతోంది
- ఈ ఎన్నికల్లో సత్తా చాటాలి
- మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కారు కేవలం సర్వీసింగ్కు వెళ్లిందని.. మళ్లీ రెట్టింపు వేగంతో దూసుకొస్తుందని కేటీఆర్ అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ వాళ్లు తప్పుడు కేసులు పెడుతున్నారని.. కార్యకర్తలు అధైర్యపడొదన్నారు. పార్టీ కార్యకర్తలకు లీగల్ సెల్ అండగా ఉంటుందన్నారు. మోదీకి, రేవంత్ రెడ్డికి భయపడే పార్టీ బీఆర్ఎస్ కాదన్నారు. ఎట్టి పనికైనా మట్టి పనికైనా తెలంగాణ ఏకైక గొంతుక బీఆర్ఎస్ అన్నారు. పార్లమెంటులో తెలంగాణ సమస్య ల మీద పోరాడిన చరిత్ర బీఆర్ఎస్దేనన్నారు. బీఆర్ఎస్ గెలవాలి.. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఢిల్లీలో తెలంగాణ గొంతుక వినబడాలంటే బీఆర్ఎస్ గెలవాలన్నారు. కాంగ్రెస్ బీజేపీ కలిసి తెలంగాణ గొంతుక బీఆర్ఎస్ను ఖతం చేయాలని చూస్తున్నాయన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యలు చూసినా, ఒక ప్రత్రికాధిపతి పలుకు చుసినా అదే విషయం రుజువు అవుతుందన్నారు. ఇటీవల మోదీని రేవంత్, భట్టి కలిసినవుడు ఆయన బీఆర్ఎస్ను ఫినిష్ చేసేందుకు పూర్తిగా సహకరిస్తాం అన్నారట.. ఇది ఆయన చెప్పారన్నారు. బీఆర్ఎస్ బీజేపీ టీం కాదని.. బీజేపీ, కాంగ్రెస్లు ఒక్కటేనని స్పష్టంగా తెలియడం లేదా? అంటూ ప్రశ్నించారు.

అదానీ, మోదీ ఒక్కటేనని ఢిల్లీలో విమర్శించే కాంగ్రెస్.. దావోస్లో అదే అదానీతో పెట్టుబడుల ఒప్పందం కుదుర్చుకున్నారని విమర్శించారు. అదానీకి బీఆర్ఎస్ అవకాశమే ఇవ్వలేదన్నారు. మైనారిటీల్లో ఉన్న అపోహలను తొలగించాలన్నారు. మల్కాజ్గిరిలో భారీ మెజారిటీ దిశగా కష్టపడదామని పిలువునిచ్చారు. సమావేశంలో మాజీ మంత్రులు మల్లారెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, కడియం శ్రీహరి, మాజీ స్పీకర్లు పోచారం శ్రీనివాస్ రెడ్డి, మధుసూధనాచారి, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, జెడ్పీ ఛైర్మన్లు, మాజీ ఛైర్మన్లు, మున్సిపల్ ఛైర్మన్లు, మాజీ మున్సిపల్ ఛైర్మన్లు, వివిధ కార్పొరేషన్ల మాజీ ఛైర్మన్లు, నియోజకవర్గాల ఇన్చార్జీలు, జిల్లా పార్టీ అధ్యక్షులు, పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు పాల్గొన్నారు.

## కేటీఆర్కు మతి తప్పినట్లు మాట్లాడుతున్నారు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్లకుంట్ల తారక రామారావు మతిస్థిమితం తప్పినట్టు మాట్లాడుతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఎద్దేవా చేశారు. ఆదివారం నాడు సీపీఐ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో కేటీఆర్ ఏదేదో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అధికార లేకపోయినా హుందాగా ఉండాలని సూచించారు. కాంగ్రెస్, బీజేపీ ఎప్పుడూ ఒకటి కావన్నారు. బీఆర్ఎస్సే బీజేపీకి మద్దతిస్తోందని చెప్పారు. ఎప్పటికైనా బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అవుతాయని చెప్పారు. ఎంఐఎం కాంగ్రెస్తో కలిస్తే తమకు అభ్యంతరం లేదన్నారు. బీఆర్ఎస్ నిరంకుశ విధానాలు ఇంకా పోవట్లేదని చెప్పారు. తాము తప్పితే ఎవరికీ పరిపాలన చేసే హక్కులేదన్నట్టుగా బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్లో లుకలుకలు ప్రారంభమయ్యాయని చెప్పారు. గులాబీ నేతలు ప్రజలు ఇచ్చిన తీర్పును అవమాన పరుస్తున్నారని మండిపడ్డారు. తాను ప్రతిపక్ష పార్టీ నాయకుడినే అయినా బీఆర్ఎస్ పద్ధతి సరైంది కాదన్నారు. కరెంట్ బిల్లులు కట్టొద్దని కేటీఆర్ అనడం ప్రజాస్వామ్యమా...? అని కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు బీఆర్ఎస్ నేతలు పదేళ్లు అధికారంలో ఉండి డబుల్ బెడ్రూం ఇళ్లు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. కేసీఆర్ దళిత ముఖ్యమంత్రిని చేస్తానని హామీ ఇచ్చారని అది ఏమైందని నిలదీశారు.

# బీసీల ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

- పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలి
- అన్ని రాష్ట్రాలలో భారీ బహిరంగ సభలు నిర్వహిస్తాం
- ఫిబ్రవరి నెల 5-6 లో వేలాది మందితో పార్లమెంట్ ముట్టడిస్తాం
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య

తెలంగాణ బ్యూరోప్రతినిధిః వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టి చట్టసభలలో 50% రిజర్వేషన్లు పెట్టాలని జాతీయ బీసీ సంక్షేమ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, బీసీల ఉద్యమాన్ని ఉదృతం చేసి దేశ వ్యాప్తంగా ధర్నాలు, బహిరంగ సభలు - నిరసనలు చేస్తామని తెలిపారు. పిబ్రవరిలో పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాగానే వేలాదిమందితో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆదివారం కాచిగూడలోని హోటల్ అభినందన్లో సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన బీసీ సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ కర్నాటక, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, బీహార్, హర్యానా, రాజస్థాన్, మహారాష్ట్ర, తమిళనాడు, అస్సాం, ఒరిస్సా తదితర రాష్ట్రాలలో పర్యటించి బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని కమిటీ నిర్ణయించింది. బీసీలు పార్టీలకతీతంగా బలమైన బీసీ ఉద్యమాన్ని నిర్మించాలని కోరారు. ఈ నెల 25న బిసి ఉద్యోగుల సమావేశం హైదరాబాద్ లో, 28న బి.సి టీచర్ల సమావేశం మహబూబ్ నగర్ లో, 29న కడపలో బి.సి ఉద్యోగుల బహిరంగ సభ జరుగుతుంది. దేశంలో బలమైన ఉద్యమం నిర్మించి బి.సి.లకు రాజ్యాంగ బద్ధమైన హక్కుల కోసం త్వరలోనే దేశవ్యాప్త పర్యటన చేస్తామని అన్నారు. కర్నాటక, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, బీహార్, హర్యానా, రాజస్థాన్, మహారాష్ట్ర, తమిళనాడు, అస్సాం, ఒరిసా తదితర రాష్ట్రాలలో పర్యటించి బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని కమిటీ నిర్ణయించారు. బీసీలు పార్టీలకతీతంగా బలమైన బీసీ ఉద్యమాన్ని నిర్మించాలని కోరారు. త్వరలోనే దేశవ్యాప్త పర్యటన చేస్తామని అన్నారు. బి.సి.లు బిక్షం అడుగడం మానుకొని, ఉద్యమాలు చేసి హక్కులు సాదించుకోవాలని పిలువు నిచ్చారు. సమావేశంలో సుందరయ్య, నీల వెంకటేష్, పి. సుధాకర్. టి. రాజ్ కుమార్, నందగోపాల్, జి. కృష్ణ యాదవ్, మోడి రాందేవ్, అనంతయ్య, ఉదయ్ నేత, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



## పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి: ఎమ్మెల్సీ కవిత



తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పీకర్ గడ్డం ప్రసాద్ను కలిసారు. అసెంబ్లీ అవరణలో జ్యోతి బా పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇచ్చారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ బలహీన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం దక్కాలని, కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాలకు 42 శాతం అవకాశాలు ఇస్తామని చెప్పిందన్నారు. జ్యోతి బా పూలే విగ్రహాన్ని అసెంబ్లీ అవరణలో పెట్టాలని కోరుతూ.. ఈ మేరకు స్పీకర్కు వినతి పత్రం ఇచ్చామని, ప్రభుత్వం స్పందిస్తుందని భావిస్తున్నానన్నారు. పూలే లాంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలని, పూలే జయంతి ఏప్రిల్ 11 లోపు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని.. తీసుకుంటుందని ఆశిస్తున్నానన్నారు. దీనిపై అందరినీ ఏకం చేసి ప్రజల్లోకి తీసుకు వెళ్తామని కవిత స్పష్టం చేశారు. సోమవారం జరగనున్న అయోధ్య రామ్ లాల్లా విగ్రహ ప్రాణ ప్రతష్టకు తనకు ఆహ్వానం రాలేదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. అయినా రాముడు అందరి వాడని, వీలు చూసుకుని అయోధ్యను సందర్శిస్తానని ఎమ్మెల్సీ కవిత అన్నారు

# ప్రజాస్వామిక తెలంగాణ

- చిత్తశుద్ధి అనివార్యం
- అంకితభావంతో అడుగు ముందుకేద్దాం
- అమరుల కలలు నిజమయ్యేలా
- సర్కారు కార్యాచరణ ఉండాలి
- తెలంగాణ ఉద్యమ జేఏసీ నేత సిహెచ్ రమణాచారి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:అమరుల త్యాగ ఫలం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం.నాలుగున్నర కోట్ల ప్రజల కలల సాకారమే తెలంగాణ వునర్నిర్మాణం అనడంలో సందేహం లేదని తెలంగాణ ఉద్యమ జేఏసీ నేత సిహెచ్ రమణాచారి పేర్కొన్నారు. ఉద్యమం ఆకాంక్షలను చిత్తశుద్ధి తో అమలు చేయాల్సినది పాలకులని ,నిరంతరం జాగరూకతతో పర్యవేక్షణ చేయాల్సినది ప్రజాస్వామిక వాదులు అని ఆయన తెలిపారు. హైదరాబాద్ రాష్ట్రంలో ప్రజలు పడిన బాధలు, కష్టాలు ఉమ్మడి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో మిన్నంటాయని,తెలంగాణ ప్రజలు రెండవ శ్రేణి పౌరులుగా మనలేక సాగించిన ఉద్యమమే జై తెలంగాణ అని ,సీమాంధ్ర పాలకుల దౌర్జన్యలకు, దోపిడీకి గురై స్వరాష్ట్రం లో స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల కోసం తండ్లాడిన నేల తెలంగాణ, అసెంబ్లీలో తెలంగాణ అనే పదాన్ని వాడొద్దు అన్న పార్టీ ఏది? నాయకుడు ఎవరు? అని జరిగిన సంఘటనలను ఆయన నేడిక్కడ సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ ఉదహరించారు.

ఆటా- పాటా- మాటా బంద్ పెట్టింటించింది ఏ ప్రభుత్వం?, ప్రజాగాయకుడు గద్దర్ పై కాల్పులు జరిపినప్పుడు ఏ పార్టీ అధికారంలో ఉన్నది? బెల్లి లలిత ను అతి పాశవికంగా పదిహేడు ముక్కలుగా నరికి చంపినప్పుడు, తొర్రూరు అయిలయ్యను కాల్చి చంపినవుడు ఏపార్టీ ,ఎవరు అధికారంలో ఉన్నారు?, నయీమ్ ముఠాతో ప్రైవేటు సైన్యాన్ని తయారు చేసి హంతక పాలన సాగించిన పార్టీలు? పౌర ప్రజాస్వామిక వాదులు డా. రామనాథం , నర్రా ప్రభాకర్ రెడ్డి, జాఫా లక్ష్మా రెడ్డి, వురుషోత్తం, ఆజం అలీ, కె.ఎన్.పి.ఎస్, నేతలను ఇలా ఎందరినో హత్య చేయించింది ఏ ప్రభుత్వాలు ? బూటకపు ఎన్కౌంటర్ లతో తెలుగు నేలపై రక్తపు టేరులు పారించిన రాజకీయ నేతలు ఎవరు ? తెలంగాణ ఇస్తే సీమాంధ్ర ప్రజలు వీసా తీసుకోవాలి! అని చెప్పిన పాలకుడు ఎవరు ? మోసపూరిత వాగ్దానాన్ని చర్చల పేరుతో పిలిచి ప్రజా యోధులను హతమార్చినది ఎవరు ? అని ఆయన గుర్తు చేశారు. ప్రజాస్వామిక తెలంగాణ కోసం పోరాడిన నిజామాబాద్ సుదర్శన్,నల్లావసంత్, కనకాచారి, ఆకుల భూమయ్య , కుసుంబ గంగాధర్ తదితరులెందరో సీమాంధ్ర పాలకుల దుర్మార్గాలకు బలైనవారే కదా! ఇలా తెలంగాణ కు ద్రోహం చేసింది, తెలంగాణ రాకుండా అడ్డుకున్న పార్టీలు,ఉద్యమం కారుల ఊపిరి తీసిన పాలకులు ఏ పార్టీ వారు ఎవరు? అప్పటి నేతలు ఎవరు? ప్రజాస్వామిక వాదుల హత్యలపై న్యాయవిచారణ జరిపి దోషులను శిక్షించగలరా ? బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తారా? వీరే కాదు ఇలా ఎందరో తెలంగాణలో వనరుల దోపిడీకి వ్యతిరేకంగా, పౌరప్రజాస్వామిక హక్కులకోసం పోరాడుతూ అసువులు బాసినవారే. నిజమైన ఉద్యమకారులే. అన్నీ మరిచి పోదామా? అంటూ ఆయన ఉద్యమం నాటి రోజులను, అంతకుముందు రోజులను గుర్తు చేసుకున్నారు. ప్రజాస్వామ్యం గెలిచిందని సంతోషం. ప్రస్తుత పాలకులలో చంద్రబాబును ప్రేమతో కీర్తించే నాయకులు కొందరైతే, వై.ఎస్. పాలన వస్తుందని సంబర పడేవారు ఇంకొందరాని, అయోమయంలో జనావళి ఉన్నారని రమణాచారి చెప్పారు.



# రాజ్‌భవన్‌లో మూడు రాష్ట్రాల ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : మణిపూర్, మేఘాలయ, త్రిపుర రాష్ట్రాల ఆవిర్భావ దినోత్సవం రాజ్భవన్లో ఘనంగా జరిగింది. ఏక్ భారత్ శ్రేష్ఠ్ భాగంగా ఆదివారం రాజ్భవన్లో జరిగిన మణిపూర్, మేఘాలయ, త్రిపుర రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ ఈశాన్య ప్రాంతం భారతదేశంలో ముఖ్యమైన భాగమని, గొప్ప పర్యాటకం, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రసిద్ధి చెందిందని అన్నారు. మణిపూర్ అంటే రత్నాలభూమి, , మేఘాలయ అంటే 'మేఘాల నివాసం', త్రిపుర దాని గొప్ప సంస్కృతి, సంప్రదాయానికి ప్రసిద్ధి చెందింది.

ఈ మూడూ పర్వత శ్రేణులు, పచ్చని లోయలతో చుట్టుముట్టబడిన చిన్న అందమైన రాష్ట్రాలు, జీవ వైవిధ్యం అని గవర్నర్ అన్నారు. భారతదేశం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వం , చరిత్ర, దేశ అభివృద్ధి అహింస, న్యాయం, భాష ల వైవిధ్యం, సంస్కృతి, మతం, ఐక్యత 'ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్' సూత్రాలపై ఆధారపడి ఉందని ఆయన అన్నారు. కార్యక్రమం వివిధ రాష్ట్రాల మధ్య పరస్పర అవగాహనను ప్రోత్సహిస్తుంది.

ఈ సందర్భంగా మణిపూర్, మేఘాలయ త్రిపుర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు జానప ద పాటలను ఆలపించారు. వారి రాష్ట్రాల సంస్కృతి, సంప్రదా యాలను ప్రదర్శించే సాంప్రదాయ జానపద నృత్యాలను ప్రదర్శించారు.

# త్వరలో పవన్ కళ్యాణ్ క్షేత్ర స్థాయి పర్యటనలు

● రోజుకి మూడు సభల నిర్వహణకు ప్రణాళిక ● కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరిని పార్టీ గుండెల్లో పెట్టుకుంటుంది ● 2024 ఎన్నికల కార్యక్రమాల నిర్వహణ జోనల్ కమిటీల సభ్యులతో జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : 2024 సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా మనమంతా కలిసి పని చేయాలి. నెలాఖరు నుంచి పవన్ కళ్యాణ్ క్షేత్రస్థాయి పర్యటనలు మొదలవుతాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలతోపాటు, దాదాపుగా అన్ని అసెంబ్లీ స్థానాలు కవర్ చేసేలా, అయ్యేలా బహిరంగ సభలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించాం. ఈ సభలు, సమావేశాలను విజయవంతం చేసే బాధ్యత జోనల్ కమిటీలు తీసుకోవాలి. మరో రెండు నెలలు శక్తివంచన లేకుండా కష్టపడితే విజయం మనదేనని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. ఆదివారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ ఎన్నికల కార్యక్రమాల నిర్వహణ జోనల్ కమిటీలతో సమావేశమై వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఐదు జోనులుగా విభజించాం. ఉత్తరాంధ్ర, గోదావరి, సెంట్రల్ ఆంధ్రా, రాయలసీమ జోన్ 1, రాయలసీమ జోన్ 2 ఇలా ఐదు భాగాలుగా విభజించి ఎన్నికల కార్యక్రమాల కోసం 191 మందితో కమిటీలు వేశాం. అందరూ సమన్వయంతో పని చేసి పార్టీ విజయంలో కీలకపాత్ర పోషించాలి. అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వి ప్రతి రోజు మూడేసి చొప్పున సభలు ఉంటాయి. మార్చి నెలాఖరులోగా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పర్యటించేలా ప్రణాళిక రూపొందించాం. ఈ సభలను విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. అంకిత భావంతో పనిచేసి పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. గతంలో మాదిరి కాకుండా ఎన్నికల ప్రక్రియ పూర్తిగా మారిపోయింది. సభలు, సమావేశాలు నిర్వహించాలంటే నిబంధనలు అనేకం ఉంటాయి.



అనేక ప్రభుత్వ శాఖల నుంచి ముందు నుంచే అనుమతులు తీసుకోవాలి. మనం ప్రతిపక్షంలో ఉన్నాం కనుక ప్రభుత్వం మనల్ని ఇబ్బంది పెట్టాలని చూస్తుంది. వాటన్నింటిని తట్టుకోవాలి. ముఖ్యంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారి సభకు వచ్చే లక్షలాది మంది అభిమానులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలి. అదే సమయంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు సమస్యలు తెలుసుకోవడానికి క్షేత్రస్థాయికి వచ్చినప్పుడు ఆయన బాధితులతో మాట్లాడే విధంగా ఏర్పాట్లు చేయాలి. చేసే పని కాస్త కష్టమే అయినా అధినేతను మనం ఎలా చూడాలనుకుంటున్నామో దాని కోసం మరో రెండు నెలలు మనందరం ఇష్టపడి పనిచేయాలన్నారు. పార్టీ కోసం క్షేత్ర స్థాయిలో నిస్వార్థంగా పని చేసిన ప్రతి జన సైనికుడు, వీర మహిళలను పార్టీ గుర్తిస్తుంది. పార్టీ స్థాపించినప్పుడు నుంచి అంకితభావంతో పని చేసే నాయకులు చాలా మంది పార్టీలో ఉన్నారు. కొంతమంది స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఉపయోగించు కున్నారు. మరికొంత మంది కొన్ని కొన్ని రాజకీయ కారణాల వల్ల ముందుకు రాలేకపోయారు. క్షేత్రస్థాయిలో పార్టీ జెండా మోసిన ప్రతి ఒక్కరిని పార్టీ గుండెల్లో పెట్టుకుంటుంది. గత నాలుగున్నరేళ్లుగా అనేక కార్యక్రమాలు చేశాం. ప్రజలకు మరింత చేరువయ్యాం. ఈ ప్రయాణంలో లక్షలాది మంది భాగస్వాములయ్యారు. ఈ సమావేశంలో పార్టీ లీగల్ సెల్ ఛైర్మన్ ఇవన సాంబశివ ప్రతాప్, పార్టీ కార్యక్రమాల నిర్వహణ విభాగం ఛైర్మన్ కళ్యాణం శివశ్రీనివాస్, అధ్యక్షుల వారి రాజకీయ కార్యదర్శి పి. హరిప్రసాద్, డాక్టర్స్ సెల్ ఛైర్మన్ డా. బొడ్డేపల్లి రఘు, వైస్ ఛైర్మన్ డాక్టర్ పి.గౌతమ్ రాజ్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్‌తో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా భేటీ

జాతీయ ఓటరు దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని వినతి



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ అహ్మద్ తో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనా మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఆదివారం విజయవాడ రాజ్ భవన్ వేదికగా వీరి భేటీ జరిగింది. జనవరి 25వ తేదీన నిర్వహించే జాతీయ ఓటరు దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని మీనా గవర్నర్ కు విన్నవించారు. ఈ సందర్భంగా విభిన్న అంశాలు చర్చకు వచ్చాయి. 2024 సార్వత్రిక ఎన్నికలకు సమయం ఆసన్న మవుతున్న తరుణంలో, రాష్ట్ర ఎన్నికల సంఘం చేపడుతున్న అంశాలను, పలు కార్యకలాపాలను మీనా గవర్నర్ దృష్టికి తీసుకు వచ్చారు. ఓటర్ల తుది జాబితా విడుదలకు సంబంధించి ఎన్నికల సంఘం ప్రణాళికను వివరించారు. ఈ సమావేశంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘల్ ఉన్నారు.

# రాష్ట్రంలో టీడీపీ-వైసీపీ దొందూ దొందే

ఏపీలో కాంగ్రెస్‌కు పునర్ వైభవం తీసుకువస్తా



● దళితులపై పెరిగిన దాడులు
● ఏపీ కాంగ్రెస్ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన షర్మిల

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విజయవాడ ఆంధ్రరత్న భవన్ లో ఆమె ప్రసంగిస్తూ ఏపీలో కాంగ్రెస్ కు పునర్ వైభవం తీసుకువస్తానని ప్రకటించారు. తన తండ్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రెండుసార్లు ఇదే పీసీసీ పదవిని చేపట్టారని, రెండుసార్లు ఆయన ముఖ్యమంత్రిగా గెలిచారని వెల్లడించారు. ఇప్పుడదే పదవిని రాజశేఖర్ రెడ్డి బిడ్డగా తాను చేపడుతున్నానని తెలిపారు. నన్ను నమ్మి పీసీసీ చీఫ్ పదవి ఇచ్చిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే తదితరులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అంటూ షర్మిల పేర్కొన్నారు. తాను ఈ పదవి చేపట్టాలని ఏపీ కాంగ్రెస్ నేతలు, కాంగ్రెస్ అభిమానులు కోరుకున్నారని, వారికి శిరసు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. ఈ పదేళ్లు టీడీపీ, వైసీపీ ఏం చేశాయి? : గత ఐదేళ్లుగా రాష్ట్రంలో యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్సీపీ) అధికారంలో ఉంది. అంతకుముందు ఐదేళ్లు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది. ఈ పది సంవత్సరాలుగా రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందా అంటే ఏమిటి సమాధానం? అని ప్రశ్నించారు. రాష్ట్రం ఏర్పడే నాటికి రాష్ట్రానికి ఉన్న అప్పులు రూ.లక్ష కోట్లు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన ఐదేళ్ల తర్వాత ఆ అప్పులు మరింత పెరిగాయి.

ఆ తర్వాత వైసీపీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చేసిన అప్పులు రూ.3 లక్షల కోట్లకు పైనే. మొత్తంగా రాష్ట్రం అప్పులు ఆరున్నర లక్షల కోట్లు. కార్పొరేషన్లపై తీసుకున్న లోన్లతో కూడా కలిపితే ఆంధ్రప్రదేశ్ పై రూ.10 లక్షల కోట్ల అప్పుల భారం ఉంది. ఇన్ని అప్పులు చేశారు, ఇన్ని డబ్బులు తెచ్చారు. మరి రాష్ట్రంలో ఏదైనా అభివృద్ధి జరిగిందా? అని భూతద్దంలో చూసినా ఎక్కడా కనిపించదని విమర్శించారు. దళితులపై పెరిగిన దాడులు : రాష్ట్రానికి రాజధాని ఉందా, రాజధాని కట్టగలిగారా, రాష్ట్రంలో కనీసం ఒక మెట్రో అయినా ఉందా? ఈ పదేళ్లలో కనీసం 10 భారీ పరిశ్రమలు అయినా వచ్చాయా? పరిశ్రమలు వస్తే మన బిడ్డలకు ఉద్యోగాలు వచ్చేవి. మన బిడ్డలకు ఉద్యోగాలు వచ్చాయా. ఆంధ్ర రాష్ట్రంలో రోడ్లు వేయడానికి కూడా డబ్బులు లేవు. కనీసం ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అయినా ఇవ్వగలుగుతున్నారా? దానికి కూడా డబ్బులు లేవు. అభివృద్ధి జరగలేదు కానీ, దళితులపై దాడులు మాత్రం నూటికి నూరు శాతం పెరిగాయి. ఎక్కడ చూసినా ఇసుక, లిక్కర్, మైనింగ్ మాఫియా రాజ్యమేలుతోంది. ఎక్కడ చూసినా దోచుకోవడం, దాచుకోవడం..ఇంతకంటే ఏం జరిగింది? అని ఆరోపించారు. ప్రత్యేక హోదా వచ్చుంటే ఇవన్నీ జరిగేవి : ఏపీకి ప్రత్యేక హోదా పదేళ్లయినా రాలేదు. ఏపీకి ప్రత్యేక హోదా వచ్చుంటే పన్నుల్లో రాయితీలు లభించేవి. పరిశ్రమలు వచ్చేవి, పరిశ్రమలు వస్తే మన బిడ్డలకు ఉద్యోగాలు వచ్చేవి. ప్రత్యేక హోదా రాలేదు అనేకంటే మన పాలకులు తీసుకురాలేకపోయారు అనడమే కరెక్టు. ఉత్తరాఖండ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తే భారీగా పారిశ్రామికాభివృద్ధి జరిగింది. 2 వేల పరిశ్రమలు వచ్చాయి. దాంతో ఉద్యోగావకాశాలు 500 శాతం పెరిగాయి. హిమాచల్ ప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇస్తే అక్కడ 10 వేల పరిశ్రమలు వచ్చాయి. మరి మనకేదీ స్పెషల్ స్టేటస్? ఎందుకు రాలేదు మనకు స్పెషల్ స్టేటస్? ఎందుకంటే మన పాలకులకు చేతకాలేదు కాబట్టి అన్నారు. ప్రత్యేక హోదాపై ఊదరగొట్టారు : ఆ రోజు రాష్ట్రానికి ఐదేళ్ల పాటు స్పెషల్ స్టేటస్ ఇవ్వాలంటే బీజేపీ నాడు ఏమన్నది? ప్రత్యేక హోదా ఐదేళ్లు కాదు పదేళ్లు ఇవ్వాలని కోరింది బీజేపీ కాదా? తాము అధికారంలోకి వస్తే పదేళ్లు ప్రత్యేక హోదా ఇస్తామని బీజేపీ వాళ్లు ఊదరగొట్టారు. ఇక చంద్రబాబు అయితే పదిహేనేళ్లు స్పెషల్ స్టేటస్ కావాలని కొట్లాడాడు. అందుకే బీజేపీతో పొత్తు పెట్టుకుంటున్నా అన్నాడు. ఆ విధంగా టీడీపీ వాళ్లు కేంద్రంలో మంత్రులు కూడా అయ్యారు. ముఖ్యమంత్రి అయ్యాక చంద్రబాబు ఒక్కసారైనా ప్రత్యేక హోదా కోసం నిజమైన ఉద్యమం చేశారా? ఉద్యమం చేయకపోగా, ఉద్యమం చేసేవారిపై కేసులు పెట్టి జైల్లో వేయించారన్నారు. జగన్ రెడ్డి సీఎం అయ్యాక హోదా కోసం చేసింది శూన్యం : ఆ సమయంలో విపక్ష నేతగా ఉన్నది జగన్ రెడ్డి గారు.

ఆయన విపక్ష నేతగా ఉన్నంతకాలం ప్రత్యేక హోదా కోసం ప్రతి రోజూ కొట్లాడారు. నిరాహార దీక్షలు కూడా చేశారు. ప్రతిపక్షంలో ఉండగా మేం అవిశ్వాస తీర్మానం పెడతాం. టీడీపీ ఎంపీలందరూ మద్దతు ఇవ్వండని జగన్ రెడ్డి కోరారు. మూకుమ్మడి రాజీనామాలు చేస్తే ఎందుకు రాదు స్పెషల్ స్టేటస్ అని నాడు జగన్ రెడ్డి అన్నది నిజం కాదా?. మరి ఈ జగన్ రెడ్డి కూడా ముఖ్యమంత్రి అయ్యారు. సీఎం అయ్యాక ఒక్కసారైనా ప్రత్యేక హోదా కోసం నిజమైన ఉద్యమం చేశాడా? స్వలాభం కోసం వైసీపీ రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టింది. ఇవాళ మనకు ప్రత్యేక హోదా లేదు కదా. కనీసం ఒక స్పెషల్ ప్యాకేజి కూడా లేదు. ఇవాళ ఏపీకి ప్రత్యేక హోదా లేదంటే అందుకు ముమ్మాటికీ చంద్రబాబు, జగనే కారణం. ఈ పాపం వారిదే. సొంతలాభం కోసం ఇద్దరూ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టారు.

ఈ విషయంలో టీడీపీ, వైసీపీ...దొందూ దొందే అన్నారు. మూడు రాజధానులు అన్నారు..ఒక్కటీ కట్టలేదు : చంద్రబాబు అమరావతి రాజధాని అన్నాడు. సింగపూర్ చేస్తానన్నాడు. త్రీడీ గ్రాఫిక్స్ చూపించాడు. పోనీ అమరావతి రాజధాని అయిందా అంటే అదీ లేదు. ఆ తర్వాత జగన్ రెడ్డి వచ్చి మూడు రాజధానులు అన్నాడు. అలాగైనా మూడు రాజధానులు కట్టారా అంటే అదీ లేదు. ఈ రోజు రాజధాని అంటే ఏం చెప్పాలో మనకే అర్థంకాని పరిస్థితి. ఒక్క రాజధాని అయినా ఉందా అంటే ఒక్కటీ లేదు. మరి ఏం సాధించుకున్నట్టు అని ప్రశ్నించారు.

# దుబాయ్‌లో సీఎం

వాటర్ ఫ్రంట్ ప్రాజెక్టు సందర్శన



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :దుబాయ్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర అధికారుల బృందంతో కలిసి దుబాయ్ వాటర్ ఫ్రంట్ ప్రాజెక్టును సందర్శించారు. ఆదివారం మధ్యాహ్నం ఒక స్కై స్కాపర్ (ఆకాశ హర్మ్యం) పైకి వెళ్లి ఏరియల్ వ్యూ లా కనిపించే వాటర్ ఫ్రంట్ అందాలను తిలకించారు. చుట్టూ నీళ్లు.. పక్కనే ఆకాశాన్ని అంటుతున్నట్లు కనిపించే అందమైన భవంతులు, నీళ్ల చుట్టూ అందమైన రహదారులతో ఒకదానికొకటి అనుబంధంగా రూపుదిద్దుకున్న ఈ ప్రాజెక్టు దుబాయ్లో పర్యాటకులను అందరినీ ఆకట్టుకుంటుంది. ఈ ప్రాజెక్టు నిర్వహణ వ్యవహారాలు, దాంతో ముడిపడి ఉన్న సామాజిక ఆర్థిక ప్రభావాలను సీఎం అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి ఎంత సమయం పట్టింది.. ఎంత ఖర్చయింది..? ఏమేం సవాళ్లు ఎదురయ్యాయి..? నిర్వహణకు అనుసరిస్తున్న విధానాలపై చర్చించారు.హైదరాబాద్ మూసీ రివర్ ఫ్రంట్ నిర్మించేందుకు దేశ విదేశాల్లోని వివిధ ప్రాజెక్టులను రాష్ట్ర ప్రతినిధి బృందం అధ్యయనం చేస్తోంది. అందులో భాగంగానే సీఎం నేతృత్వంలో రాష్ట్ర ప్రతినిధి బృందం లండన్ లో థేమ్స్ రివర్ ఫ్రంట్ను, దుబాయ్ లో వాటర్ ఫ్రంట్ ను సందర్శించింది.

## జనసేన-టిడిపి ప్రభంజనం ఖాయం

జనసేన పార్టీ అధికార ప్రతినిధి పోతిన మహేష్

విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో జనసేన టిడిపి ప్రభంజనం ఖాయమని జనసేన పార్టీ అధికార ప్రతినిధి పోతిన మహేష్ అన్నారు. ఇంటింటికి రాబోయే మన జనసేన టిడిపి ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఆదివారం 55 వ డివిజన్ లో అధ్యక్షులు సోమి గోవింద, డివిజన్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో కంసాల పేట నుండి ఆరంభించి పలు ప్రాంతంలో పర్యటిస్తూ ప్రజలను కలుస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోతిన మహేష్ మాట్లాడుతూ 55వ డివిజన్లో కంసాలిపేటలో ఇంటింటికి రాబోయే మన జనసేన టీడీపి ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్తుంటే ప్రజలందరూ కూడా మేము ఈ ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులుకు గురవుతున్నామని, ఒక పథకానికి అర్హత పొందాలి అంటే అనేక నిబంధనలు పెడుతున్నారన్నారు. ఈ పాలన పోయి రాష్ట్రానికి మంచి రోజులు రావాలంటే జనసేన టిడిపి ప్రభుత్వం రావాలని, పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడుకి ప్రజలు మద్దతు ఇవ్వాలన్నారు. ప్రతి చేతికి పని ప్రతి చేనుకి నీరు అనేది జనసేన పార్టీ మేనిఫెస్టో లోని ప్రధాన ఎజెండా అని , యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించడం అలాగే రైతులకు అండగా ఉండి ప్రతీ చేనుకి కూడా నీరు అందే విధంగా పవన్ కళ్యాణ్ గారు మేనిఫెస్టోని రూపొందించడం జరిగిందన్నారు.

## షర్మిల సమక్షంలో కాంగ్రెస్‌లోకి మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : అధికార వైసీపీకి రాజీనామా చేసిన మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఆదివారం వైఎస్ షర్మిల సమక్షంలో విజయవాడలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి వైఎస్ షర్మిల సాదరంగా ఆయనను ఆహ్వానించారు. తనతోపాటు శెట్టి గంగాధర్, మరి కొంతమంది వైసీపీ శ్రేణులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఈ క్రమంలో త్వరలోనే రాష్ట్ర కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు ఉంటాయని కాంగ్రెస్ నేతలు ప్రకటించారు. దీంతో ఏపీ కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం కనిపిస్తోంది. ఈ కార్యక్రమానికి ముందు వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించారు. ఆ క్రమంలో ఏఐసీసీ ఇచ్చిన తీర్మానాన్ని గిడుగు రుద్రరాజు చదివి వినిపించారు. నేతలు, కార్యకర్తల హర్ష ధ్వానాల మధ్య షర్మిల బాధ్యతలు చేపట్టారు. ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులుగా నియమితులైన గిడుగు రుద్రరాజుకు షర్మిల ఆర్డర్ కాపీని అందజేయగా నేతలు, కార్యకర్తలు షర్మిలకు అభినందనలు తెలియజేశారు.

టీడీపీ, వైసీపీ పాలనలో విసుగు చెందిన అనేక మంది ప్రస్తుతం కాంగ్రెస్ వైపు రావడానికి సిద్ధంగా ఉన్నారని ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. అంతేకాదు షర్మిల నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి కొత్త ఊపు వచ్చిందని తెలిపారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఓటు బ్యాంకును ఒక శాతం నుంచి వంద శాతానికి తీసుకేళ్లేందుకు కృషి చేస్తామని రామకృష్ణారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# వచ్చే ఎన్నికల్లో యుగ తులసి పార్టీ పోటీ

● రాజకీయంగా ఎదగకుండా జగన్ అండ్ కో కుట్ర చేశారు ● రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జగన్ విఫలం ● వైసిపి నాయకులు సహజ వనరులను దోచుకుంటున్నారు ● యుగ తులసి పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి శివ కుమార్

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : వచ్చే ఎన్నికల్లో యుగ తులసి పార్టీ ఏపీలో 175 అసెంబ్లీ స్థానాలు, 25 పార్లమెంట్ స్థానాలలో పోటీ చేస్తుందని యుగ తులసి పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి శివ కుమార్ వెల్లడించారు. విజయవాడ ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటే ఫుల్ ఫామ్ కూడా తెలియని వైసిపి ఎంపీలు, ఎమ్మెల్యేలు నాయకులు ఉన్నారన్నారు. పార్టీ మొదటి ప్లినరీ లో పిల్లర్లుగా ఉన్న కొణతాల రామకృష్ణ, సబ్బం హరి తనతో బీసీ తీర్మానం చేయించారని, పార్టీ వ్యవస్థాపకునిగా నన్ను రాజకీయంగా ఎదగకుండా జగన్ అండ్ కో కుట్ర చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. టిటిడి పాలకమండలిలో సభ్యునిగా రెండో సారి స్వామి వారికి సేవ చేసే అవకాశం కల్పించ లేదన్నారు. తండ్రి మార్గంలో నడుస్తాడని జగన్మోహన్ రెడ్డి కి ఈ పార్టీని అప్పగించడం జరిగిందని, రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జగన్ విఫలమయ్యారని, ఏ వర్గానికి న్యాయం చేయలేదని ప్రతి ఒక్కరు సమస్యలతో ఉన్నారన్నారు. అంగన్వాడీలు 40 రోజులుగా ధర్నా, దీక్షలు చేస్తున్న పట్టించుకోవడం లేదని, కనీసం వారి సమస్యలు పై స్పందించ లేదన్నారు. అమరావతి రైతులకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. వైసిపి నాయకులు సహజ వనరులను దోచుకుంటున్నారని, కక్ష సాధింపు చర్యలకు దాడులకు పాల్పడుతున్నారని, అక్రమ కేసులు పెడుతున్నారన్నారు.

ఆర్థిక పరమైన లావాదేవీలు చేస్తున్నారని, ప్రజలకు చేరేది సున్నానే అన్నారు. తన వ్యక్తిగత ప్రయోజనాలు చూసుకుంటున్నారని, పార్టీ కోసం పని చేసిన ఎమ్మెల్యేలను వేరే నియోజకవర్గాలకు మారుస్తున్నారని, రేపు జరగబోయే ఎన్నికలలో ప్రజలు జగన్మోహన్ రెడ్డి నే మారుస్తారని అన్నారు. ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీలకు వైఎస్ఆర్సిపి పార్టీ అంటే యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అని కూడా తెలీదని, తెలంగాణ లో వైస్సార్ పార్టీ ని క్లోజ్ చేసి ఆంధ్రా లో రాజ్యం ఏలుతున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ అంటే అన్నపూర్ణ అని, అలాంటి రాష్ట్రాన్ని ఇప్పుడు అడుక్కు తినేలా వైసిపి నాయకులుతయారు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్షాల గొంతులను నొక్కి దాడులు, దౌర్జన్యాలు పాల్పడుటూ తనకున్న డబ్బు మదంతోనే జగన్మోహన్ రెడ్డి పరిపాలిస్తున్నారని ధ్వజమెత్తారు. దేశంలో రాజధాని లేని రాష్ట్రం ఏదైనా ఉన్నదంటే అది ఆంధ్రప్రదేశ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ కు స్పెషల్ స్టేటస్ తేస్తాని ఓట్లు వేయించుకుని బిజెపి తో చేతులు కలిపి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలను మోసం చేశారన్నారు.



కేంద్రం మంత్రి అమిత్ షా, నరేంద్ర మోడీ సిఫార్సు చేసిన వ్యక్తులను టిటిడి పాలకమండలిలో నాలుగు సార్లు కృష్ణమూర్తిని నియమించారని, టిటిడి యాక్ట్ కి ఇది విరుద్ధమన్నారు. వైసిపి, బిజెపి ఒక్కటే అని ఆంధ్రప్రదేశ్ ప్రజలు తెలుసుకోవాలని, శ్రీవాణి ట్రస్ట్ వెయ్యి కోట్లను గో-సంరక్షణకు కేటాయించామని ముఖ్యమంత్రిని, టిటిడి ఛైర్మన్, టిటిడి ఈవో ను కోరినవా పట్టించుకో లేదన్నారు. అమ్మ ఆవు ఆంధ్రప్రదేశ్ అనే నినాదంతో యుగ తులసి పార్టీ ముందుకు వెళ్లుతున్నదని, రాష్ట్రంలో ఆవులు అక్రమ రవాణా జరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ప్రజలకు, పశువులకు రక్షణ లేకుండా చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి ఒక్కరే అని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా యుగ తులసి పార్టీ తరవున పర్యటన చేస్తామని, త్వరలోనే ఒక స్వామీజీ చేరబోతున్నారని, ఆవుతోనే ఆరోగ్యం, అభివృద్ధి, ఐశ్వర్యమని అన్నారు. ఈ సమావేశంలో కె. సంగమేశ్వర చారి, చంద్రస్వామి, రాంబాబు, విక్రమ్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం అభీష్టం మేరకే జెఎన్‌జే కమిటీ రద్దు

● ఫిబ్రవరి 4న అడ్హక్ బోర్డు ఎన్నిక
● నోటీస్ జారీ చేసిన సహకార శాఖ
● ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన సభ్యులు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్: జవహర్లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌజింగ్ సొసైటీ డైరెక్టర్ పోస్టులకు ఎన్నికలు నిర్వహించేందుకు అడ్హక్ బోర్డును ఏర్పాటు చేయాలని సహకార శాఖ నిర్ణయించింది. ఈమేరకు జిల్లా సహకార అధికారి(రిజిస్ట్రార్) డి.రమాదేవి శనివారం నోటీసు జారీ చేశారు. రమాదేవితో పాటు డిప్యూటీ రిజిస్ట్రార్ వెంకట్రెడ్డి నిజాంపేట్లోని జేఎన్జే కార్యాలయానికి వెళ్లి రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఆ వెంటనే నోటీసు జారీ చేశారు. 2024 ఫిబ్రవరి 4న జేఎన్జే సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు రమాదేవి నోటీసులో పేర్కొన్నారు. ఫిబ్రవరి 4న ఉదయం 11.30 గంటలకు నిజాంపేట్లోని జేఎన్జే స్థలంలోనే సర్వసభ్య సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అడ్హక్ బోర్డును ఏర్పాటు చేస్తామని ఆమె వివరించారు. ఈ సమావేశానికి సహకార శాఖ డిప్యూటీ రిజిస్ట్రార్ సికింద్రాబాద్ను కన్వీనర్ గా వ్యవహరిస్తారు. ఈ బోర్డు జేఎన్జే మ్యాక్ హౌజింగ్ సొసైటీకి 5 డైరెక్టర్ పోస్టులకు ఎన్నికలు నిర్వహిస్తుంది. నెలరోజుల్లోగా ఎన్నిక ప్రక్రియను ఈ బోర్డు పూర్తి చేయాల్సి ఉంటుంది. జేఎన్జే స్వయం ప్రకటిత కమిటీని రద్దు చేసుకుని తన వద్దకు వస్తే పేట్బషీరాబాద్ లోని 38 ఎకరాల భూమి స్వాధీనం చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో బహిరంగంగా ప్రకటించారు. టీంజేఎన్జే ఈ మేరకు పోరాటం చేసి విజయం సాధించింది. 2023 డిసెంబర్ 21న రవీంద్రభారతిలో జరిగిన జేఎన్జే సమావేశం స్ఫూర్తి ఎన్నికలకు దోహదం చేసింది.

**సీఎంకు టీజేఎన్జే కృతజ్ఞతలు:** ఎంతోకాలంగా జేఎన్జే హౌజింగ్ సొసైటీకి నూతన కమిటీని ఏర్పాటు చేయాలని టీంజేఎన్జే చేసిన పోరాటానికి అనుగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం పట్ల ముఖ్యమంత్రి రేవంతడ్డికి టీంజేఎన్జే కృతజ్ఞతలు తెలిపింది. టీం జేఎన్జే గత కొన్నేళ్లుగా స్వయం ప్రకటిత కమిటీని రద్దు చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన 70 ఎకరాల ఇళ్ల స్థలాలను అప్పగించాలని ఆనాటి ప్రతిపక్ష పార్టీ అధినేత, ఈనాటి సీఎం రేవంతడ్డికి ఎన్నోసార్లు కలిసి విన్నవించింది. టీంజేఎన్జే పోరాట ఫలితంగా స్వయం ప్రకటిత సొసైటీ మేనేజింగ్ కమిటీని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల సభ్యులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా అడ్హక్ బోర్డును ఎన్నికల ద్వారా ఎంపిక చేసుకునేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల జేఎన్జే వ్యవస్థాపక సభ్యులు పి.వి.రమణారావు సంతోషం వ్యక్తం చేశారు. సభ్యులంతా ఫిబ్రవరి 4న జరిగే సర్వసభ్య సమావేశంలో తప్పనిసరిగా పాల్గొని బోర్డు ఎంపికకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## అల్లు స్నేహ రెడ్డి, పికాబు ప్రెసెంట్ ఫైర్ ఫ్లై కార్నివాల్



వ్యాపార రంగాల్లో ఎప్పుడూ ముందుండే అల్లు కుటుంబం నుంచి అల్లు స్నేహారెడ్డి స్థాపించిన పికాబు సంస్థ సమర్పిస్తున్న ఫైర్ ఫ్లై కార్నివల్ని ఈ రోజు ఎన్ కన్వెన్షన్ లో నిర్వహించారు. ఈ ఫ్యామిలీ కార్నివాల్ గ్రాండ్ గా చేయడం కోసం పికాబు సంస్థ టాప్ స్టిచ్ సంస్థతో జతకట్టింది. ఈ కార్నివాల్ కి ముఖ్య అతిథి గా వచ్చిన అల్లు అర్జున్ అల్లు స్నేహ రెడ్డి కి, నాగు రెడ్డి మరియు స్మిత రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడుతూ : పుష్ప షూట్ మధ్యలో నుంచి వచ్చాను. ఈ ఫైర్ ఫ్లై కార్నివాల్ ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన అల్లు స్నేహ రెడ్డి, నాగు రెడ్డి మరియు స్మిత రెడ్డి కి అభినందనలు. ఈ కార్యక్రమం ని ఇంత సపోర్ట్ చేసిన మీడియా కి ప్రత్యేక కృాఎతజ్ఞతలు అన్నారు.

## అయోధ్య రామమందిరం కోసం రూ. 2,66,41,055 అందిస్తున్న హను-మాన్ టీమ్



ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తేజ సజ్జా టైటిల్ రోల్ లో ప్రైమ్షో ఎంటర్టైన్మెంట్స్లో నిరంజన్ రెడ్డి నిర్మించిన చిత్రం హను మాన్ స్ట్రాంగ్ ట్రెండ్ను కొనసాగిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా 150 కోట్ల మార్కును క్రాస్ చేసిన ఈ సినిమా వీక్ డేస్ లో కూడా భారీ వసూళ్లను రాబట్టింది. హను-మాన్ రెండవ వారాంతంలో దేశీయ, విదేశాలలో మ్యాగ్జిమమ్ ఆక్యుపెన్సీని చూసింది. ఈ చిత్రం బ్లాక్బస్టర్ హిట్తో పాటు, ప్రజల ఆదరాభిమానాలను అందుకుంది. అయోధ్యలోని రామ మందిరానికి ప్రతి టిక్కెట్ నుండి రూ. 5 ఇవ్వడం ద్వారా అయోధ్యలోని భగవాన్ శ్రీ రాముని ప్రాణ ప్రతిష్ట వేడుకల్లో చేరింది. మేకర్స్ ప్రీ-రిలీజ్ ఈవెంట్లో పేర్కొన్నట్లుగా, వారు అయోధ్య రామమందిరానికి ఒక్కో టికెట్ నుండి ఛ5 ఇస్తున్నారు. వారు సినిమా ప్రీమియర్ షోల నుండి విక్రయించిన 2,97,162 టిక్కెట్లలో ఛ 14,85,810 చెక్కును ఇప్పటికే అందించారు. అయోధ్య రామమందిరం కోసం ఇప్పటి వరకు విక్రయించిన 53,28,211 టిక్కెట్ల నుంచి రూ. 2,66,41,055 అందిస్తున్నట్లు ప్రకటించారు.

## ఘనంగా నటరత్నాలు ట్రైలర్ లాంచ్ ఈవెంట్



ఇనయ సుల్తానా, సుద ర్శన్ రెడ్డి, రంగస్థలం మహేష్ మరియు తాగు బోతు రమేశ్ పాత్రల్లో నటించిన చిత్రం నటర త్నాలు. ఎన్నో హిట్లు ఇచ్చిన డైరెక్టర్లు కూడా ఈ సినిమాలో యాక్టర్లుగా యాక్ట్ చేయడం జరిగింది. చందనా ప్రొడక్షన్ సమర్ప ణలో ఎవరెస్ట్ ఎంటర్ టైన్మెంట్స్ నిర్మించిన నటర త్నాలు క్రైం కామెడీ థ్రిల్లింగ్ నేపథ్యంలో దర్శకుడు శివనాగు తెరకెక్కించిన చిత్రం. ఈ సినిమా కి సంబంధించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్ చాలా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో లో ముఖ్య అతిథులుగా తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ దామోదర్ ప్రసాద్ గారు, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ టి. ప్రసన్నకుమార్ గారు, దర్శకుడు కె ఎస్ రవికుమార్ చౌదరి, దర్శకుడు సముద్ర, డీ. ఎస్. రావు మరియు రామ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. నిర్మాత దామోదర్ ప్రసాద్ గారు మాట్లాడుతూ : ప్రతి ఇండస్ట్రీలో కష్టసుఖాలు ఉంటాయి, ఇది గ్లామర్ ఫీల్డ్ కాబట్టి మన కష్టాలు ఎక్కువ కనబడతాయి అవన్నీ అధిగమించి నిలబడ్డమే కళ, ఇక్కడ ఉన్న వాళ్ళే దానికి నిదర్శనం. 'నటరత్నలు' జాతి రత్నాలు లా ఉంది పేరు అంతే సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను. ట్రైలర్ చాలా బాగుంది. ప్రొడ్యూసర్స్ కి డైరెక్టర్ శివ నాగు కి ఈ సినిమా మంచి సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను అన్నారు.

## 105 మినిట్స్ గురించి ఎన్నో విషయాలు చెప్పిన దర్శకుడు రాజు దుస్సా



నా నెటివిటీ వరంగల్. సినిమాలు మీద ఉన్న ఇంట్రెస్ట్ తో ఇండస్ట్రీకి రావడం జరిగింది. మొదట బాలీవుడ్ ఇండస్ట్రీలో రైటర్ గా పనిచేశాను. నేను కథలు రాయడం మొదలుపెట్టి డైరెక్షన్ ట్రైల్స్ లో ఉండగా నాకు వచ్చిన సినిమా 105 మినిట్స్. కథలు చాలానే వస్తుంటాయి. నేను ఒక సినిమాకి డైలాగ్ వర్షన్ రాస్తున్నప్పుడు. డిఫరెంట్ క్యారెక్టర్స్ డిఫరెంట్ లొకేషన్స్ డిఫరెంట్ టైం పీరియడ్స్ అలా రాయడం జరిగింది. కానీ ఒకటే క్యారెక్టర్ ని ఒక పర్టికులర్ టైం లో ఒక లెంగ్తి షాట్ తీస్తే ఎలా ఉంటుంది అన్న ఆలోచన వచ్చింది. రియల్ టైం లో తీయాలనే ఆలోచన వచ్చింది. అలా మొదలైంది ఈ 105 మినిట్స్. కథ తయారు చేసుకున్న తర్వాత చాలామంది వినిపించాను. కానీ అదల మరుగున పడిపోయి లాక్ డౌన్ లో మళ్ళీ బయటికి వచ్చింది. బొమ్మక్ శివ గారికి నాకు మంచి రిలేషన్ ఉండటం ఆయన నేను ఒక కమర్షియల్ సినిమా తీయాలని అనుకున్నాం. కానీ అప్పుడు హీరో డేట్స్ అడ్జస్ట్ అవ్వకపోవడం వల్ల ఈ కథ ని వినిపించడం జరిగింది. కథ చెప్పాను సింగిల్ క్యారెక్టర్ అన్నాను సింగిల్ క్యారెక్టర్ తో రెండున్నర గంటలు ఎలా కూర్చోబెడతావు రాజు అని అడిగారు. కూర్చో పెడతాను మ్యూజిక్ బ్యాగ్రౌండ్ చాలా ఇంపార్టెంట్ అన్నాను. నేను ఇంతకుముందు ఏం చేశాను అని కూడా అడక్కుండా కథని నన్ను నమ్మారు. ఇది రియల్ టైం లో మీరు అక్కడ కూర్చుని లైవ్ లో మీరు చూస్తే ఎదురుగా జరుగుతుందో అలా అనిపించే కదా. ఒక్క ఫ్రేమ్ కూడా ఎక్కువ రాలేదు కరెక్ట్ గా ఎగ్జాక్ట్ 105 మినిట్స్ లో కంప్లీట్ చేసాం. హన్సిక మా ప్రాజెక్టు ఒప్పుకోవడం చాలా హ్యాపీ. ఫస్ట్ కథ అనుకున్నప్పుడు సింగిల్ షాట్ అనుకోలేదు. కానీ మా డిఓపి కద విన్నాక ఇది సింగల్ షాట్ లో చేయొచ్చు కదా అని ఐడియా ఇచ్చారు. సింగిల్ షాట్ అనేది నేను వినలేదు కానీ అలాంటిది ఒకటి ఉంది అని దాని గురించి ఒక రిఫరెన్స్ ఇచ్చాడు. ఆ రోజు నుంచి మా డిఓపి కిషోర్ నేను చాలా గ్రౌండ్ వర్క్ చేసాం. స్క్రిప్ట్ వర్క్ కంప్లీట్ చేసుకుని స్టోరీ బోర్డ్ చేసుకున్నాం. చేసుకుని స్క్రిప్ట్ వర్క్ స్టోరీ బోర్డు కలిపి హన్సిక గారికి వినిపించాం.

# మినీ బడ్జెట్... భారీ లాభాలు








**కంటెంట్ కింగ్.. మినీ బడ్జెట్ లో భారీ లాభాలు కంటెంట్ ఉన్నోడికి కటౌట్ తో పనిలేదు అనే తెలుగు సినిమా డైలాగ్ చాలా పాపులర్ అయిన సంగతి తెలిసిందే. సినిమాల విషయంలో కూడా ఇది బాగా వర్తిస్తుంది. కింగ్.. మినీ బడ్జెట్ లో భారీ లాభాలు కంటెంట్ ఉన్నోడికి కటౌట్ తో పనిలేదు అనే తెలుగు సినిమా డైలాగ్ చాలా పాపులర్ అయిన సంగతి తెలిసిందే. సినిమాల విషయంలో కూడా ఇది బాగా వర్తిస్తుంది.**

కాంబినేషన్స్ ఉంటేనే, లేదంటే హీరోలతోనే మూవీ మార్కెట్ అవుతుందని, డబ్బులు వస్తాయని నమ్ముతారు. అయితే చాలా సందర్భాలలో ఇది రాంగ్ అని కొన్ని సినిమాలు ప్రూవ్ చేస్తూ ఉంటాయి. సినిమా కథలో దమ్ముంటే స్టార్ క్యాస్టింగ్ లేకపోయిన మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అవుతుందని నమ్మకం కలిగిస్తూ ఉంటాయి. ఈ మధ్యకాలంలో అదే ధైర్యంతో నిర్మాతలు బలమైన కంటెంట్ లతో మూవీస్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. స్టార్ హీరోలతో మూవీస్ చేసిన కంటెంట్ లో దమ్ము లేకపోతే భారీ నష్టాలు వస్తున్నాయి. దొరికేలా లేదు ఆచార్య, భోళా శంకర్, రాధేశ్యామ్, ఏజెంట్, రీసెంట్ గా సైంధవ్ లాంటి సినిమాలు దీనిని ప్రూవ్ చేశాయి. అలాగే కంటెంట్ ఎప్పటికి కింగ్ అని నిఖిల్ కార్తికేయ 2 మూవీ నిరూపించింది. కేవలం 25 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిన ఈ మూవీ పాన్ ఇండియా లెవల్ లో సత్తా చాటి ఏకంగా 120 కోట్లు కలెక్షన్స్ సొంతం చేసుకుంది. తరువాత కన్నడంలో కేవలం 15 కోట్లతో రిషబ్ శెట్టి హీరోగా స్వీయ దర్శకత్వంలో చేసిన కాంతారా మూవీ రిలీజ్ అయిన అన్ని భాషలలో సూపర్ హిట్ అయ్యింది. వారు హైలెట్ అంటూ.. ఏకంగా 400 కోట్లు ప్రపంచ వ్యాప్తంగా కలెక్ట్ చేసింది. ఇప్పుడు హనుమాన్ మూవీ కూడా చిన్న సినిమాగా వచ్చి పాన్ ఇండియా లెవల్ లో బ్లాక్ బస్టర్ హిట్ సొంతం చేసుకొని ఏకంగా 150 కోట్లు కలెక్ట్ చేసింది. ఇంకా ఈ మూవీ డీసెంట్ కలెక్షన్స్ తో థియేటర్స్ లో కొనసాగుతోంది. ఈ సినిమాలన్నీ కూడా బలమైన ఎమోషన్స్, స్ట్రాంగ్ కంటెంట్ కి ప్రాధాన్యత ఇచ్చి తెరకెక్కించినవే కావడం విశేషం. యూనివర్శల్ గా ఆడియన్స్ కి కనెక్ట్ అవ్వాలంటే యాక్షన్ కంటే ఎమోషన్స్ ముఖ్యం అని ఈ చిన్న సినిమాలు నిరూపించాయి. మన కల్చర్ మూలాల్లోకి వెళ్లి కథలని సిద్ధం చేసుకొని తెరపై ఆవిష్కరిస్తే భారతీయులందరూ కూడా కనెక్ట్ అవుతారు. దానినే కార్తికేయ 2, కాంతారా, ఇప్పుడు హనుమాన్ చిత్రాలు చేసి చూపించాయి.

## సలార్2లో అఖిల్



'ఏజెంట్' చిత్రంలో చివరి సారిగా కనిపించిన అఖిల్ అక్కినేని కొంత కాలంగా సైలెంట్ గా ఉన్నాడు. తదుపరి ప్రాజెక్ట్ గురించి ఏదీ చెప్పడం లేదు. అయితే అఖిల్ తదుపరి ప్రశాంత్ నీల్ సలార్ 2లో నటిస్తున్నాడంటూ ఒక వుకార్ జోరుగా షికార్ చేస్తోంది. సలార్ సక్సెస్ వేడుకలో అఖిల్ ప్రత్యక్షం కావడంతో వుట్టుకొచ్చిన వుకార్ ఇది. సలార్ పార్ట్ 2- శౌర్యంగ పర్వం కోసం నీల్ ఇప్పటికే ఏర్పాట్లు చేస్తున్నాడు. ఇందులో అఖిల్ ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తాడని కథనాలొచ్చాయి. దీంతో శౌర్యంగ పర్వంలో అఖిల్ ప్రమేయం గురించి తెలుసు కోవాలని నెటిజనుల్లో ఆసక్తి మొదలైంది. ప్రభాస్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో అఖిల్ అక్కినేని నెగిటివ్ రోల్ పోషించే అవకాశం ఉందని కూడా కథనాలొచ్చాయి. - అనాధ బాలల మధ్యలో సితార సందడి! అయితే ఈ వార్తలు నిజమా? అంటూ ప్రశాంత్ నీల్ సతీమణి లిఖితా రెడ్డిని నెటిజనులు ప్రశ్నించగా, ఆమె ఇది కేవలం రూమర్ మాత్రమేనని కొట్టి పారేసారు. అఖిల్ మాత్రమే కాదు.. నీల్ కూడా సలార్ 2లో కనిపించరు అని గుంబనగా వ్యాఖ్యానించారు. దీంతో అఖిల్ పై వచ్చిన రూమర్లు అన్నీ ట్రాష్ అని తేలిపోయింది. అఖిల్ అక్కినేని ప్రస్తుతం దర్శకుడు అనిల్ కుమార్తో తన తదుపరి చిత్రం కోసం పని చేస్తున్నాడు. ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించిన 'సలార్ పార్ట్ 1- సీజ్ ఫైర్' డిసెంబర్ 22 న థియేటర్లలో విడుదలైంది . ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ. 700 కోట్లకు పైగా వసూలు చేసింది. మాస్ యాక్షన్ చిత్రంలో ప్రభాస్, పృాఎథ్వీరాజ్, శృాఎతి హాసన్ ప్రధాన పాత్రలు పోషించారు.

## సీక్వెల్ పై అంచనాలు పెంచిన పుష్ప2 బ్యూటీ

తెలుగు దర్శకుడు సందీప్ వంగ హిందీలో రూపొందించిన యానిమల్ సినిమా బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద దాదాపుగా రూ. 900 కోట్ల వసూళ్లు నమోదు చేసిన విషయం తెల్సిందే. భారీ విజయాన్ని సొంతం చేసుకున్న యానిమల్ కి సీక్వెల్ ఉంటుంది అంటూ ఇప్పటికే దర్శకుడు సందీప్ క్లారిటీ ఇచ్చాడు. సందీప్ తన తదుపరి సినిమాను ప్రభాస్ తో చేయబోతున్నాడు. స్పిరిట్ అనే టైటిల్ తో రూపొందబోతున్న ఆ సినిమా యొక్క షూటింగ్ ఈ ఏడాది చివర్లో ప్రారంభించి 2026 కి సినిమాను విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. ఇక బన్నీ తో కూడా సందీప్ వంగ సినిమా చేయబోతున్న విషయం తెల్సిందే. యానిమల్ సినిమా యొక్క సీక్వెల్ కి ఇప్పటికే 'యానిమల్ పార్క్' అనే టైటిల్ ని ఖరారు చేశాడు. యానిమల్ సీక్వెల్ పై ర్ష్మిక మందన్న తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఆమె మాట్లాడుతూ సీక్వెల్ లో తన పాత్ర కంటిన్యూ అవుతుందని క్లారిటీ ఇచ్చింది. యానిమల్ పార్క్ లో సందీప్ మరింత వైల్డ్గా పాత్రలను కథను చూపించబోతు న్నాడు అంది. అంతే కాకుండా యానిమల్ ని మించిన విజయాన్ని సీక్వెల్ సొంతం చేసుకునే విధంగా దర్శకుడు సందీప్ వంగ సినిమాను రూపొందించబోతున్నట్లుగా ఆమె పేర్కొంది. యానిమల్ పార్క్ కి సంబంధించిన కొన్ని సన్నివేశాలను నాకు చెప్పాడు. అందులో తన పాత్ర కూడా వైల్డ్గా కనిపించ బోతుందని చెప్పుకొచ్చింది. మొదటి పార్ట్లో ర్ష్మికను చాలా సింపుల్ అండ్ క్లాసీ లుక్లో చూశాం. కానీ పార్ట్ 2 లో మాత్రం వైల్డ్గా ఆమెను చూడబోతున్నా మని తెలుస్తోంది. ర్ష్మిక మందన్న ప్రస్తుతం పుష్ప 2 సినిమా తో పాటు రెండు లేడీ ఓరియంటెడ్ సినిమాల్లో నటిస్తోంది.



## అయోధ్య రాముడికి మిషన్ సి 1000 సినిమా పాట అంకితం



అయోధ్య రామ మందిరంలో బాల రాముడి విగ్రహ ప్రాణం ప్రతిష్ఠ జరుగుతున్న నేపథ్యంలో శ్రీరామచంద్ర భగవానుడికి అంకితం ఇస్తూ ఎస్ వి క్రియేషన్స్ పతాకంపై నిర్మించిన 'మిషన్ సి 1000' సినిమా యూనిట్ శ్రీరాముడి పాటను విడుదల చేశారు. బిజేపి గోల్కొండ జిల్లా ప్రధాన కార్యదర్శి టి. ఉమమహేంద్ర ఆవిష్కరించారు. సంగీత దర్శకుడు శ్రీధర్ ఆత్రేయ ఈ సంగీతం అందించారు. రాముడి పాటను విజయ్ ప్రకాష్ ఆలపించారు. తేజేశ్వర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరువుకుంటోంది. అన్ని పనులు పూర్తి చేసి మార్చి లో సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని దర్శకుడు తేజేశ్వర్ చెప్పారు. ఈ సినిమాలో తేజేశ్వర్, ప్రజ్ఞ నయన్ హీరో హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాలోని ఇతర కీలక పాత్రల్లో జేపీ, సుధ, కబీర్ సింగ్, సంజయ్ పాండే, అనీష్ కురువిల్లా నటించారు. స్పెషల్ క్యారెక్టర్ లో కాళిచరణ్ మహారాజ్ నటించారు. ఈ సినిమాకు సినిమాటోగ్రఫీ సుధాకర్ , సంగీతం శ్రీధర్ ఆత్రేయ, పాట జేవిపి, కొరియోగ్రఫీ గణేష్ స్వామి, స్టంట్స్ జాషువా, కథ, కథనం, డైరెక్టర్ తేజేశ్వర్.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044